సూర్య
18వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 1 జూలై 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 250
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం శుద్ధ షష్ఠి మ.12.17 వరకు, పుబ్బ ఉ.11.25 వరకు వర్జ్యం రా.7.06 నుంచి 8.49 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.11 నుంచి 9.03 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.42 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు


5 లో

- ఫైనాన్షియల్, ఆటో షేర్లలో అమ్మకాల ఒత్తిడి
- 452 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 120 పాయింట్ల నష్టంతో ముగిసిన నిఫ్టీ

## ప్రగతి పథంలో దూసుకెళ్తున్న భారత ఆర్థిక వ్యవస్థ

- బలమైన దేశీయ డిమాండ్, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల తగ్గింపు
- స్థితిస్థాపక బాహ్య రంగం, స్థిరమైన ఉపాధి అవకాశాలు
- తాజాగా విడుదలైన మే నెల ఎకానమీ రివ్యూ

*2026 ఆర్థిక సంవత్సరంలో దేశ ప్రగతి సానుకూల పథంలో కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరానికి మే నెల ఎకనామిక్ సమీక్ష నివేదిక కేంద్ర మంత్రిత్వ శాఖ శుక్రవారం (జూన్ 27) విడుదల చేసింది. ప్రపంచ వ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ భారత్ మాత్రం పురోగతి మార్గంలో దూసుకుపోతుంది.*


6 లో

## భారత్ - యూఎస్ మధ్య వాణిజ్య ఒప్పందం

- 8న ఇరుదేశాల నడుమ జరిగే ఛాన్స్!
- జూలై 9తో ముగుస్తున్న ట్రంప్ సుంకాల వాయిదా గడువు


6 లో

*అమెరికా-భారతదేశం మధ్య భారీ వాణిజ్య ఒప్పందం జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రకటన జూలై 8న వెలువడే అవకాశం ఉంది. త్వరలోనే భారత్-అమెరికా మధ్య కీలక ఒప్పందం జరగబోతున్నట్లు ఇప్పటికే ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు జరిగినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రకటన జూలై 8న వెలువడే ఛాన్సుంది.*

## భారతీయులకు ట్రంప్ భారీ ఊరట


6 లో

- రెమిటెన్స్ పన్ను 1 శాతానికే
- అమెరికాలో రెమిటెన్స్ పన్నుపై ప్రవాస భారతీయులకు ఊరట
- తొలుత ప్రతిపాదించిన 5 శాతం పన్నును 1 శాతానికి తగ్గింపు
- సెనెట్‌లో స్వల్ప మెజారిటీతో కీలక బిల్లుకు ఆమోదం

## పాశమైలారంలో భారీ పేలుడు

- రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలుడు
- ఈ ఘటనలో 12 మంది మృతి..మరి కొంత మంది పరిస్థితి విషమం
- పాశమైలారం ఘటన సీఎం రేవంత్ ఆదేశం
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి



*సంగారెడ్డి జిల్లా పాశమైలారం రసాయన పరిశ్రమ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. రియాక్టర్ పేలడంతో ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మరోవైపు పలువురు కార్మికులు ఇంకా పరిశ్రమలోనే చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు కార్మికుల కుటుంబాలు యత్నించాయి. తమవారి ఆచూకీ చెప్పాలంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.*


3 లో

## సంగారెడ్డి ప్రమాదంపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు సంతాపం
- పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటన


3 లో

## బీజేపీ ఫ్యూడల్ పార్టీ

- ఆ పార్టీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరగలేదు
- పార్టీ అధ్యక్షుడిగా బీసీలు అర్హులు కారా..?
- బీసీ ముఖ్యమంత్రి నినాదం ఎక్కడికి పోయింది
- గతంలో ఎన్నికల ముందు పార్టీ అధ్యక్షుడు బీసీ నేతను తొలగించి..రెడ్డికే బాధ్యతలను అప్పగించిన బీజేపీ
- బీసీల నినాదాన్ని ఎత్తుకున్న ఘనత రాహుల్ గాంధీదే
- దేశ వ్యాప్తంగా బీసీల హక్కుల సాధనకై కృషి చేస్తున్న నేత
- ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


2 లో

బీజేపీ పార్టీ బీసీ ల వ్యతిరేకి అని మరోసారి నిరూపించుకుంది అని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. బీజేపీలో ముగ్గురు బీసీ ఎంపీలు, బీసీ సీనియర్ నేతలు ఉన్నా.. బీజేపీ అధ్యక్షుడు కావడానికి అన్ని అర్హతలు ఉన్నా బీసీలకు ఇవ్వలేదు అని విమర్శించారు. సోమవారం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడు ని కూడా బీసీ లకు ఇవ్వలేదు. బీజేపీ ఫ్యూడల్ పార్టీ.. బీజేపీ లో బీసీ లకు ఎప్పుడూ న్యాయం జరగలేదు. బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వేయనివకుండా అడ్డుకొని నిరంకుశత్వంగా వ్యవహరించారు. ఆయన మద్దతుదారులను భయభ్రాంతులకు గురి చేశారు. బీజేపీ లో బీసీ లకు అన్యాయం జరుగుతుందని మీ పార్టీ నాయకులే వాపోతున్నారు.

## ప్రభుత్వం బాధ్యతా రహితంగా ఉంది


2 లో

- రూ.కోటి పరిహారం అందించాల్సిందే
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

పాశమైలారం పరిశ్రమ పేలుడు ఘటనపై తీవ్రంగా స్పందించారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. నేడు జరిగిన పాశమైలారం పారిశ్రామిక వాడలో ఘోర ప్రమాదంలో గాయపడినవారిని పరామర్శించేందుకు హరీష్ రావుతో పాటు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రావు కలిసి పటాన్ చెరులోని ధ్రువ ఆసుపత్రిని సందర్శించారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖకు అదనపు నిధులు

- కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవికి విజ్ఞప్తి చేసిన మంత్రి సీతక్క
- శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి, రాష్ట్ర మంత్రి సీతక్క భేటీ
- రాష్ట్రంలో వినూత్న పథకాలు అమలు చేస్తున్నారంటూ ప్రశంసించిన కేంద్ర మంత్రి

*శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవితో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క భేటీ అయ్యారు. మహారాష్ట్ర నుంచి ఢిల్లీకి తిరుగు ప్రయాణమైన కేంద్ర మంత్రి కాసేపు శంషాబాద్ ఉన్న క్రమంలో కేంద్ర మంత్రిని మహిళా సంక్షేమ శాఖ కార్యదర్శి అంతా రామచందన్ తో కలిసి సీతక్క పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క రాష్ట్రంలో అమలవుతున్న పథకాల వివరాలతో కూడిన వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందజేశారు.*


2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఈ ధర్నా ప్రభుత్వానికి హెచ్చరిక

- సమస్యలు పరిష్కారం చేయకపోతే
- త్వరలో బస్తీలలో పాదయాత్ర చేస్తా
- మూర్ఖపు, గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపించడం కోసం, ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటిస్తున్నా
- మీ అధికారం పోలీసులు ఏం చేస్తారో చూస్తాం
- ఎంపీ ఈటల రాజేందర్

ప్రజాసమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ లో బీజేపీ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. స్థానికులు తమ సమస్యలను ఎంపీ ఈటలకు వివరించారు. ఇక్కడ ఉన్నవాళ్ళం ఎక్కువ మందిమి ఇళ్ళల్లో పనిచేసి బ్రతికే వాళ్ళం. ఇల్లు లేవు.


2 లో

## కదం తొక్కిన వీఆర్‌ఏల వారసులు

- ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి
- జిఓ. నెంబర్ 81-85 అమలు చేయాలి
- మద్దతు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య
- ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా కదిలి వచ్చిన వేలాది మంది ఆబిడ్స్ లో ని రెవిన్యూ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఉదయం 10గంటలకే తెలంగాణా లోని అన్ని జిల్లా నుండి వేలాదిగా రాష్ట్ర రాజధానికి కదం తొక్కారు. దీంతో ఆ ప్రాంతం అంత కిక్కిరిసి..ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో మారుమోగింది. ఈ సందర్భంగా కార్యాలయం ముందు దర్నా జరిపారు.


3 లో

## బీజేపీకి రాజా సింగ్ రాజీనామా

*ప్రజాస్వామ్యం లేని పార్టీలో తాను ఉండలేనని భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసేశారు టి.రాజాసింగ్ లోధ్! హైదరాబాద్ లో గోషామహల్ ఎమ్మెల్యే ఆయన! గతంలో ఎన్నికల సీట్ల కేటాయింపులో ఆయన మాటలు నచ్చక పార్టీ సస్పెండ్ చేసింది! తిరిగి చేర్చుకుంది.*


2 లో

## కేంద్రమంత్రి అమిత్ షాపై టీపీసీసీ చీఫ్ ఫైర్

కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.



# బీసీలను మోసం చేసిన బీజేపీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు ఇస్తామని ఊరడించి, ఊరించి,చివరికి బీజేపీ బీసీలను మోసం చేసిందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీల జపం చేస్తుంటే బిజెపి మాత్రం అగ్రకులాల జపం చేస్తుందని తేటతెల్లమైందన్నారు. 60 శాతం ఉన్న బీసీలను కాదని, ఒక శాతం ఉన్న వారికి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి రాష్ట్ర పగ్గాలు అప్పగిస్తే బిజెపి వచ్చే ఎన్నికలు ఘోర పరాజయం చెవి చూడక తప్పదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీని సీఎం చేస్తానన్న బిజెపి, చివరికి ఫ్లోర్ లీడర్ గా కూడా అగ్రకులాలకు కట్టబెట్టిందన్నారు. పార్టీ అధ్యక్ష పదవి బీసీకి ఇవ్వని పార్టీ, రేవు బీసీని సీఎం చేస్తానంటే బిజెపిని బీసీలు ఎప్పటికీ నమ్మరన్నారు. 42% బీసీ బిల్లు కు ఆమోదం తెలపకుండా, బీసీలకు రాష్ట్ర పగ్గాలు ఇవ్వకుండా బిజెపి పచ్చి బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుంది. బిజెపి ఇప్పుడు తెలంగాణలో బ్రాహ్మణ, బనియ, జనతా పార్టీగా మారిందనీ, బిజెపిలో అగ్రకుల హిందువులకు ఒక న్యాయం, బీసీ హిందువులకు ఇంకొక న్యాయమా అని ప్రశ్నించారు. బీసీ హిందువులపై బిజెపి పార్టీలో వివక్షత చూపిస్తుందన్నారు. బిజెపిలో ఎంతోమంది బీసీలు పార్టీ అధ్యక్ష పదవికి అర్హులునప్పటికీ, వారికి బీసీ కులమే అనర్హతగా మారింది. మారిందన్నారు.బీసీలను మోసం చేసిన బిజెపిని బీసీ ద్రోహుల పార్టీగా భావిస్తున్నాం అని అన్నారు. బిజెపిలో ఉన్న బీసీ నేతలు ఏమాత్రం ఆత్మగౌరవం ఉన్న వెంటనే బిజెపికి రాజీనామా చేయాలన్నారు. బీసీల బలమేంటో త్వరలోనే బిజెపికి రుచి చూపించి తగిన బుద్ధి చెబుతాం అని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు.

# బీజేపీ ఫ్యూడల్ పార్టీ

- ఆ పార్టీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరగలేదు
- పార్టీ అధ్యక్షుడిగా బీసీలు అర్హులు కారా..?
- బీసీ ముఖ్యమంత్రి నినాదం ఎక్కడికి పోయింది
- గతంలో ఎన్నికల ముందు పార్టీ అధ్యక్షుడు బీసీ నేతను తొలగించి..రెడ్డికే బాధ్యతలను అప్పగించిన బీజేపీ
- బీసీల నినాదాన్ని ఎత్తుకున్న ఘనత రాహుల్ గాంధీదే
- దేశ వ్యాప్తంగా బీసీల హక్కుల సాధనకై కృషి చేస్తున్న నేత
- ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ తోనే న్యాయం
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః బీజేపీ పార్టీ బీసీ ల వ్యతిరేకి అని మరోసారి నిరూపించుకుంది అని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. బీజేపీలో ముగ్గురు బీసీ ఎంపీలు, బీసీ సీనియర్ నేతలు ఉన్నా.. బీజేపీ అధ్యక్షుడు కావడానికి అన్ని అర్హతలు ఉన్నా బీసీలకు ఇవ్వలేదు అని విమర్శించారు. సోమవారం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడు ని కూడా బీసీ లకు ఇవ్వలేదు. బీజేపీ ఫ్యూడల్ పార్టీ.. బీజేపీ లో బీసీ లకు ఎప్పుడూ న్యాయం జరగలేదు. బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వేయనివకుండా అడ్డుకొని నిరంకుశత్వంగా వ్యవహరించారు. ఆయన మద్దతుదారులను భయభ్రాంతులకు గురి చేశారు. బీజేపీ లో బీసీ లకు అన్యాయం జరుగుతుందని మీ పార్టీ నాయకులే వాపోతున్నారు.. దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెవ్తుంది. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం..

బీసీ ల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ. ముఖ్యమంత్రి రెడ్డి ఉంటే... పీసీసీ అధ్యక్షుడిని బీసీ నీ చేసుకున్నాం. మేము ఒకవైపు కుల గణన చేసుకొని బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ శాసన సభలో చట్టం చేసుకొని సామాజిక న్యాయం కోసం ముందుకు పోతుంటే..బీజేపీ మరోసారి బీసీ ల గొంతు కోసిందని మంత్రి పొన్నం ఆ పార్టీపై ధ్వజమెత్తారు.

ఆర్టీసీ డిజిటల్ పేమెంట్స్ అమలును పరిశీలించిన మంత్రి పొన్నం

అధునాతన టెక్నాలజీ ద్వారా ఆర్టీసీ అమలు చేస్తున్న డిజిటల్ పేమెంట్స్ అమలును పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్. డిజిటల్ పేమెంట్స్ ఐటీం గురించి ఆర్టీసీ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐ టీం ద్వారా ఆర్టీసీ లో డిజిటల్ పేమెంట్స్,ప్రయాణికుల వివరాలు ,హెడ్ ఆఫీస్ కనెక్టివిటీ తదితర సాంకేతికత గురించి ఆరా తీశారు..

కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ,ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. తెలంగాణ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రతి పౌరుడు ఉపయోగించుకునే ఆర్టిసి సంస్థలో అధునాతన సంస్కరణలు తీసుకురావడం జరుగుతుంది. పెరుగుతున్న సాంకేతిక ఉపయోగించుకొని డిజిటల్ పేమెంట్స్ ద్వారా బస్సులో ప్రయాణం చేసే వారు టికెట్ లావాదేవిలు జరుపుకునే విధంగా కొత్త కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఇప్పటికే హైదరాబాద్ లో గత 3 నెలలుగా 16 -20 శాతం డిజిటల్ పేమెంట్స్ పూర్తి చేయడం జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా ఆరు వేల బస్సుల్లో డిజిటల్ పేమెంట్ పూర్తయింది. దాని డేటా హెడ్ ఆఫీస్ లో వెంటవెంటనే అప్డేట్ వస్తుంది. ఆ బస్సులో ఎంత మంది ఉన్నారు..ఎంత మంది మహా లక్ష్మి ప్రయాణికులు అని తెలుస్తుంది. ఆదాయం ఎంత వస్తుంది అని హెడ్ ఆఫీస్ లో వెంటవెంటనే చూసుకోవచ్చు. సాంకేతికత ఉపయోగించుకొని ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటుంది. ఢిల్లీ మాదిరి ఇక్కడ కాలుష్యం ఉండకుండా తెలంగాణ లో ఈవీ పాలసీ తీసుకొచ్చాం. దేశంలో ఎక్కడ లేని విధంగా ఈవి వాహనాలు అమ్మకం జరుగుతుంది. చాలా కాలం తర్వాత ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఈవి, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో లకు పర్మిషన్లు ఇచ్చాం

ఆర్టీసీ సేవలు కొత్త కాలనీ లకు విస్తరిస్తున్నాం.

హైదరాబాద్ లో కొత్త కాలనీ లకు ఓఆర్ఆర్ లోపల బస్సు రూట్లో ఏర్పాటు చేసి ప్రయాణికుల సౌకర్యాలు పెంచేలా చేస్తున్నాం. బస్సుల రూట్లో పెంచి కొత్త కాలనీ లకు ఏర్పాటు చేసి బస్సు సర్వీసులు పెంపొందిస్తాం. చెక్కు పోస్టుల పై కేంద్రం ప్రతిపాదనలో ఉంది..నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

వాహన సారథి లో గత 10 సంవత్సరాలుగా తెలంగాణ లో లేదు. మా ప్రభుత్వం రాగానే ఎన్ఐసీ ద్వారా వాహన సారథి లోకి వచ్చాం. ఈవి పాలసీ తీసుకొచ్చాం ,రిజిస్టేషన్ ప్రాసెస్ మార్చాం తీసుకొస్తున్నాం. ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టు లు సాంకేతికంగా చేసేలా మార్పులు చేస్తున్నాం. సాంకేతికమైన నిపుణుల సలహా తీసుకొని అన్ని అమలు చేస్తున్నాం అని మంత్రి పొన్నం వివరించారు.

# కేంద్రమంత్రి అమిత్ షాపై టీపీసీసీ చీఫ్ ఫైర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్సును ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్ట్ల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్ట్ల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది అంటూ ఫైర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ఫైర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారం కాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి పరిశీలించారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖకు.. అదనపు నిధులు మంజూరు చేయండి

- కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవినీ విజ్ఞప్తి చేసిన మంత్రి సీతక్క
- శంషాబాద్ ఎయిర్పోర్టులో కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి, రాష్ట్ర మంత్రి సీతక్క భేటీ
- రాష్ట్రంలో వినూత్న పథకాలు అమలు చేస్తున్నారంటూ ప్రశంసించిన కేంద్ర మంత్రి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవితో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క భేటీ అయ్యారు. మహారాష్ట్ర నుంచి ఢిల్లీకి తిరుగు ప్రయాణమైన కేంద్ర మంత్రి కాసేపు శంషాబాద్ ఉన్న క్రమంలో కేంద్ర మంత్రిని మహిళా సంక్షేమ శాఖ కార్యదర్శి అంతా రామచంద్రన్ తో కలిసి సీతక్క పలు అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క రాష్ట్రంలో అమలవుతున్న పథకాల వివరాలతో కూడిన వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందజేశారు. ఆరోగ్యలక్ష్మి, పోషణ్ 2.0, సంక్షేమ అంగన్వాడీ వంటి పథకాల ద్వారా తెలంగాణలో మహిళా, శిశు సంక్షేమానికి ప్రభుత్వం అధిక నిధులు వెచ్చిస్తోందని ఆమె తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా అంగన్వాడీ ఉద్యోగులకు పదవీ విరమణ ప్రయోజనాలు కల్పిస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల జీతాల్లో కేంద్ర వాటాను పెంచాలని కోరారు. అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ. 10,950, రూ.6450 చెల్లిస్తుండగా కేంద్రం తన వాటాగా నామమాత్రంగా కేవలం రూ. 2700, రూ.1350 మాత్రమే చెల్లిస్తుంది. ఈ మొత్తాన్ని పెంచాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రి కి సీతక్క వివరించారు. దీంతోపాటు రాష్ట్రంలో 11 వేలకుపైగా అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, వాటికి సొంత భవనాల నిర్మాణానికి కేంద్ర నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భిణీలకు బాలింతలకు ప్రతిరోజు 200 ఎమ్మెల్ విజయ మిల్క్ ను అందిస్తున్నామని, త్వరలో చిన్నారులకు సైతం ఈ పథకాన్ని న్ని వర్తింప చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, కేంద్ర ప్రభుత్వం తన వంతు సహకారం అందించాలని మంత్రి సీతక్క కోరారు. మంత్రి సీతక్క వినతులను కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న పథకాలు అభినందనీయం అని ప్రశంసించారు. దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాల మహిళా శిశు సంక్షేమ మంత్రులు, అధికారులతో కలిసి తెలంగాణలో జాతీయ సదస్సు నిర్వహించి ఇక్కడి బెస్ట్ ప్రాక్టీస్ ను ఇతర రాష్ట్రాలకు పరిచయం చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అధిక నిధుల మంజూరు పై నిర్ణయం తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.

# రామచందర్ రావుకు అభినందనల వెల్లువ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావుకు అభినందనల విలువ మొదలైంది. తెరపైకి హఠాత్తుగా రామచందర్ రావు పేరు రావడంతో ఆయన అధిష్టానం సూచన మేరకు నామినేషన్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ షాజహాన్ రామచందర్ రావు ను అభినందించారు. ఈ సందర్భంగా షేక్ షాజహాన్ మాట్లాడుతూ రామచందర్ రావు నేతృఎత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి మరింత బలోపేతం అవుతుందన్నారు. ఎమ్మెల్సీగా రామచందర్ రావు నేతృఎత్వంలో గత ప్రభుత్వంలో ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజా సమస్యలపై గళం వినిపించారని గుర్తు చేశారు. నిరంతర ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న ఇలాంటి మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి కట్టబెట్టడం అభినందనీయం అన్నారు.

# ఈ ధర్నా ప్రభుత్వానికి హెచ్చరిక

- సమస్యలు పరిష్కారం చేయకపోతే..
- త్వరలో బస్తీలలో పాదయాత్ర చేస్తా
- మూర్ఖపు, గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపించడం కోసం
- ఈ ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటిస్తున్నా
- మీ అధికారం పోలీసులు ఏం చేస్తారో చూస్తాం
- ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రజాసమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ లో బీజేపీ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. స్థానికులు తమ సమస్యలను ఎంపీ ఈటలకు వివరించారు. ఇక్కడ ఉన్నవాళ్ళం ఎక్కువ మందిమి ఇళ్ళల్లో పనిచేసి బ్రతికే వాళ్ళం. ఇల్లు లేవు. కట్టుకున్న ఇల్లు కూడా కూలగొడుతున్నారు మొరపెట్టుకున్నారు. దవాఖాన లేదు, కాన్పులకు కష్టం అవుతుంది.

సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, తాగునీటి నల్లా కనెక్షన్ ఇవ్వాలని కోరారు. లక్ష్మీపూర్ కాలనీకి దారి లేకుండా కబ్జా చేశారు. అంబులెన్స్ కూడా పోయే దారిలేదని, ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో పార్క్ ను నాయకులు కబ్జా చేస్తున్నారు కాపాడాలని, వీరభద్ర కాలనీలో డ్రైనేజీ లేక కాలనీ మొత్తం నిండిపోతుందని, పాపయనగర్ కాలనీ అంతా చెరువు నీళ్లతో మునుగుతుంది. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ శాశ్వత పరిష్కారం ఇవ్వాలని కోరుతున్నామని విన్నవించారు. బంజారకాలనీలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. 40 ఏళ్ళ క్రితం పొట్టచేత పట్టుకుని వచ్చిన వారికి ఆశ్రయం కల్పించిన గడ్డ ఇది. ఉద్యమ బిడ్డగా, కరోనా సమయంలో పనిచేసిన మంత్రిగా నన్ను చూసి గొప్ప మెజారిటీతో గెలిపించారు. సొంత జాగాలో ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఇవ్వనిదే కట్టుకోనివ్వడం లేదు. గద్దల్లా పడుతున్నారు అని వాపోయారు. మేమంతా ఇళ్లలో పని చేసుకొని బ్రతికేవాళ్లం. మమ్మల్ని పట్టించుకొనే వారు లేరు మీరన్న పట్టించుకోండి అంటే మేమే మీ దగ్గరికి వచ్చాం అని అన్నారు.

ఇక్కడే ఉంటున్న మెదక్ జిల్లాకు చెందిన చిన్న పిల్లాన్ని కుక్కలు పీక్కతిన్నప్పుడు నేను వచ్చా. ఆరోజు వారి సమస్యలు విని చలించిపోయాఅని స్పష్టం చేశారు.

ఈ ధర్నా ప్రభుత్వానికి హెచ్చరిక. ఇది ఈ ప్రాంతం వారికోసం మాత్రమే కాదు ప్రజలందరి కోసం చేస్తున్న పోరాటం ఇది. మూర్ఖపు గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపించాలి అనే ఈ ధర్నా. ఇక్కడ ఉన్న వాళ్ళంతా పేదలు.దేశం నలుమూలల నుండి వచ్చిన కార్మికులు. డంప్ యార్డ్ పక్కన ఉంటున్నారు.. కెమికల్ నీళ్లతో చచ్చిపోతామని, వాసన చూసినా జబ్బులు వస్తాయని తెలిసినా ఉంటున్నారు అంటే వీరు దిక్కులేని వారని అర్థం కావడం లేదా ? రోజా అనే ఆమె చెప్పింది 30 ఏళ్ల క్రితం వచ్చినం, 24 ఏళ్ల క్రితం భూమి కొనుక్కొని, ఇప్పుడు రేకులు వేసుకుందాం అని వేస్తే కూలగొట్టారు. ఇదేం న్యాయం అని ఆమె అడుగుతుంది. 30 గజాల్లో ఇల్లు కట్టుకొనే వారు ఉన్నోళ్లా? లేనోళ్లా ? అర్థం కావడం లేదా మూర్ఖుల్లారా అని అడుగుతున్నా అని అన్నారు. బంజారాహిల్స్ లో మీ నాయకులు కోట్ల విలువైన భూములు కబ్జా పెట్టుకుంటే జీవో నెంబర్ 58, 59 కింద రెగ్యులరైజ్ ఎలా చేస్తారు.. ఈ పేదవాళ్ల ఇల్లు ఎలా కూలగొడతారురా అని నేను అడుగుతున్న. బస్తీల మీద పడి ఇల్లు కూలగొడుతున్నారు. వారికి అండగా పక్షి లెక్క తిరుగుతున్న. హైడ్రాను ఆహా ఓహో అన్న వాళ్లకు మూడు నెలలు అయ్యాక అర్థం, జవహర్ నగర్ లో ఇల్లు ఎందుకు కొల్లగొడుతున్నారు సమాధానం చెప్పాలి. టైగర్ నరేంద్ర, దత్తాత్రేయ, బద్దం బాల్ రెడ్డిలాంటి వాళ్ళు వీళ్లకు ఈ జాగాలు ఇప్పించారు. కాంగ్రెస్ పేదల పక్షం ఇందిరమ్మ రాజ్యం అని చెప్తారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇళ్లను కూలగొట్టడమా ? మీ చూపు పెద్దోళ్ళ మీదనా ? పేదోళ్ల మీదనా ? ప్రజలారా.. మీరు చెప్పిన సమస్యలన్నిటి మీద దృాఎష్టి పెట్టి అన్నిటినీ పరిష్కరించే ప్రయత్నం చేస్తాం. ఈ కార్యక్రమంలో.. మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, సుభాష్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, బుద్ధి శ్రీను, శ్రీనివాస రెడ్డి, మల్లారెడ్డి, రంగారెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, శిల్పారెడ్డి, కార్పొరేటర్లు మహేశ్వర్ రెడ్డి, పవన్, శేషగిరి, సునీత, సురేందర్ యాదవ్, మల్లిఖార్జున్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

# బీజేపీ పార్టీకి రాజీనామా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజాస్వామ్యం లేని పార్టీలో తాను ఉండలేనని భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసేశారు టి.రాజాసింగ్ లోధ్! హైదరాబాద్ లో గోషామహల్ ఎమ్మెల్యే ఆయన! గతంలో ఎన్నికల సీట్ల కేటాయింపులోనూ ఆయన మాటలు నచ్చక పార్టీ సస్పెండ్ చేసింది! తిరిగి చేర్చుకుంది! ఆయన అదే పార్టీలో వున్నారో లేరో కానీ, మొత్తానికి ఇవాళ పార్టీ ఇచ్చిన నోటిఫికేషన్ మేరకు తెలంగాణ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి కార్యకర్తలతో వచ్చారు! పార్టీ నేతలు అడ్డుకున్నారు! ఇదేం ప్రజాస్వామ్యం అంటూ ఆయన రాజీనామా లేఖ రాసి ప్రస్తుత అధ్యక్షులు కిషన్ రెడ్డికి పంపించారు! కార్యకర్తలు కదా అధ్యక్షులను ఎన్నుకునేది, అధిష్టానం ఎంపిక చేయడం ఏమిటి అంటూ ఆయన నిరసన తెలిపారు.

# ప్రభుత్వం బాధ్యతా రహితంగా ఉంది

- రూ.కోటి పరిహారం అందించాల్సిందే
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పాశమైలారం పరిశ్రమ పేలుడు ఘటనపై తీవ్రంగా స్పందించారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. నేడు జరిగిన పాశమైలారం పారిశ్రామిక వాడలో ఘోర ప్రమాదంలో గాయపడినవారిని పరామర్శించేందుకు హరీష్ రావుతో పాటు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రావు కలిసి పటాన్ చెరులోని ధ్రువ ఆసుపత్రిని సందర్శించారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదం జరిగి ఐదు గంటలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 150 మంది వరకు కార్మికులు ఉన్నారని, అయితే ఇప్పటివరకు 60 మంది ఆచూకీ లభించకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. అస్పత్రిలో 11 మంది గాయపడినవారు చికిత్స పొందుతుండగా.. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందన్నారు. వెంటనే మెరుగైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని.. దీనికోసం జిల్లాకు చెందిన ఎస్పీ, కలెక్టర్ లను ఫోన్ ద్వారా సంప్రదించి.. పరిస్థితి విషమంగా ఉన్న వారిని హైదరాబాద్కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అంతేకాకుండా, ఈ ఘటనలో మరణించిన కార్మిక కుటుంబాలకు తక్షణమే రూ. కోటి ఎక్స్గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలు తమ బంధువుల ఆచూకీ లేక ఆందోళనకు గురవుతున్నాయని తెలిపారు. పరిశ్రమల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతోనే ఈ ప్రమాదం జరిగిందని హరీష్ రావు ధ్వజమెత్తారు.

# యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాష్ట్రం అగ్నిగుండమే

- జూలై రెండవ వారంలో ఢిల్లీజంతర్ మంతర్ దగ్గర మహాధర్నా
- ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదవ వ్యతిరేక వైఖరిని ఎండగడతాం
- బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి.రాజారాం యాదవ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాష్ట్రము అగ్నిగుండం అవుతుందని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ దగ్గర అఖిలభారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి అయినబోయిన రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన యాదవుల సత్యాగ్ర దీక్ష ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల పాలన, కుటుంబ పాలన, రెడ్డి పాలన చేస్తున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వేదికగా ఎండగడతామని హెచ్చరించారాయన జూలై రెండవ వారంలో ఢిల్లీ జంతర్మంతర్ దగ్గర యాదవుల మహా ధర్నా ఉంటుందని రాజారామ్ యాదవ్ ప్రకటించారు. కామరెడ్డి బిసి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు ముఖ్యంగా యాదవులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో యాదవులకు మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, కార్పొరేషన్ చైర్మన్లుగా అనేక అవకాశాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాదవులతోపాటు గతంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన మున్నూరు కావు సామాజిక వర్గంతోపాటు ఎంబీసీలకు కూడా మంత్రివర్గంలో చోటు కల్పించాలని రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి లబ్ధిదారుల ఖాతాల్లో రెండు లక్షల రూపాయలు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయంగా తమకు రావలసిన వాటా ఇవ్వకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యాదవులు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీని ప్రజా కోర్టులో దోషిగా నిలబెడతామని యాదవ హక్కుల పోరాట జాతీయ అధ్యక్షుడు మేకల రాముల యాదవ్ హెచ్చరించారు. సంఘాలు ఎన్ని ఐక్యమై కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరో మాట మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదవులను మోసం చేశారని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని అన్నారు. రాష్ట్రంలో దాదావు 40 లక్షల పైగా ఉన్న యాదవ కురుమలకు రాజకీయంగా న్యాయమాట న్యాయమైన వాటా ఇవ్వకపోవడం సరైంది కాదని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీందర్ యాదవ్ అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా సమీక్ష చేసుకొని చేసిన తప్పును సరిదిద్దుకోవాలని సూచించారు రాబోయే రోజుల్లో కచ్చితంగా ఐక్య ఉద్యమాలతో యాదవులకు రాయవలసిన రాజకీయ వాటాను సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. రాష్ట్రంలోనే బీసీల్లో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోవడం శోచనీయమని అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి ఐలబోయిన రమేష్ యాదవ్ అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళు తెరిచి జనాభా దామాషా ప్రకారం యాదవులకు మంత్రి పదవితోపాటు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై పోరాటం చేయాలంటే యాదవ సంఘాలన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి లోడంగి గోవర్ధన్ యాదవ్ అన్నారు నల్గొండ జిల్లాలో రాజకీయ ఉద్దండులమని చెప్పుకునే వారిని మట్టి కరిపించిన చరిత్ర నల్గొండ జిల్లాకు ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్ని సంఘాలు ఐక్యమత్యంగా పోరాటం చేస్తే పదవులు వాటి అంతటికీ అవే వస్తాయని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 53% ఓట్లేసి అండగా నిలబడిన యాదవులకు కాంగ్రెస్ పార్టీ మొండి చేయి చూపిందని తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృాఎష్ణ అన్నారు. మంత్రి పదవి నామినేట్ పోస్టులు పక్కనపెడితే కనీసం పార్టీ పదవులకు కూడా యాదవులు అర్హులు కారా ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వునరాలోచన చేసి యాదవులకు మంత్రి పదవితో పాటు నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవుల్లోనూ సముచిత ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ సుందర్ రాజు యాదవ్, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, అటవీ శాఖ మాజీ కార్పొరేషన్ చైర్మన్ అరిగెల నాగేశ్వరరావు, గొర్ల పెంపకం దార్ల సహకార సంఘం మాజీ చైర్మన్ సోమనబోయిన సుధాకర్ యాదవ్, గ్రంథాలయ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ హైదరాబాద్ అధ్యక్షుడు మైకోల్ మహేందర్ యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్, బుడిగ శ్రీనివాస్ యాదవ్, ఐలేష్ యాదవ్, చిలకల శ్రీనివాస్ యాదవ్, వెంకట నరసయ్య యాదవ్, శ్రీకృాఎష్ణ భారతీయ యాదవ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాటం నరసింహ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు పాండు యాదవ్, నందకుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండల యాదవ్, కామరెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ యాదవ్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వెంకట నరసయ్య యాదవ్, సింహాద్రి యాదవ్, జనగాం జిల్లా అధ్యక్షుడు సిద్ధిరాజు యాదవ్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, గొర్ల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచబోయిన శ్రీహరి యాదవ్, యాదవ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ మేక లలిత యాదవ్, అవిశెట్టి లక్ష్మి యాదవ్, యాదవ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు బడుగుల నాగార్జున యాదవ్, ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు మధు యాదవ్, శ్రీకాంత్ యాదవ్, సైదులు యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, శ్రీకృాఎష్ణ యాదవ్ సంగం భువనగిరి జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్, వివిధ పార్టీల సంఘాల నాయకులు హాజరయ్యారు.



# పేదలకు గృహవసతి కల్పించడంలో దేశానికే తెలంగాణ తలమానికం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నిరుపేదలకు గృహ వసతి కల్పించడంలో భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం తలమానికంగా నిలిచేలా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వంకూడా 5లక్షల రూపాయిలతో ఇండ్లను నిర్మించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇండ్లతో సంబంధం లేకుండా రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. పేదవాడికి మరింత చేయూత ఇవ్వాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఒక్కో ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపై సోమవారం నాడు మంత్రిగారు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదవారికోసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా రాష్ట్రంలో గుడిసెలు అనేవి లేకుండా చేయాలన్నదే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్వరాష్ట్రంలో సొంత ఇంటి కోసం నిరుపేదలు కన్న కలలు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల కలగానే మిగిలిపోయాయన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పేదలు కన్న కలలను సాకారం చేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున 22,500 కోట్ల రూపాయిలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఇప్పటి వరకు 3 లక్షల ఇండ్లను మంజూరు చేశామని ఇందులో 1 లక్షా 23 వేల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లుల కోసం లబ్దిదారులు ఎదురు చూడాల్సిన పరిస్థితి లేకుండా ప్రతి సోమవారం నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకే నిధులను జమచేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో కొన్ని జిల్లాల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ కొలిక్కివచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలని ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని వీలైనంత త్వరలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్తో పాటు వరంగల్, మహబూబ్నగర్, నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# పాశమైలారంలో భారీ పేలుడు

## సంగారెడ్డి ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు సంతాపం
- పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటన



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలోని సంగారెడ్డిలోని ఒక కర్మాగారంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. మరణించిన ప్రతి ఒక్కరి బంధువులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియాను ఆయన ప్రకటించారు.
తెలంగాణలోని సంగారెడ్డిలో కర్మాగారంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినందుకు వేదన చెందాను. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. అని ఎక్స్ లో పోస్టు చేసారు. రూ. ఎక్స్ గ్రేషియా. పిఎంఎన్ఆర్ఎఫ్ నుండి 2 లక్షలు మరణించిన ప్రతి కుటుంబానికి అందజేయబడుతుంది. గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా అందిస్తాం అని ఎక్స్ వేదికగా ప్రధాని స్పందించారు.





- రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలుడు
- ఈ ఘటనలో 12 మంది మృతి..మరి కొంత మంది పరిస్థితి విషమం
- పాశమైలారం ఘటనపై సీఎం రేవంత్ ఆరా క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః సంగారెడ్డి జిల్లా పాశమైలారం రసాయన పరిశ్రమ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. రియాక్టర్ పేలడంతో ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మరోవైపు పలువురు కార్మికులు ఇంకా పరిశ్రమలోనే చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు కార్మికుల కుటుంబాలు యత్నించాయి. తమవారి ఆచూకీ చెప్పాలంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలోకి వారిని వెళ్లనివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో కుటుంబసభ్యులు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఘటనాస్థలిలో కార్మికుల కుటుంబాల రోదనలు మిన్నంటుతున్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రుల్లో 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. సోమవారం పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో పలువురికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిలో సంఘటన స్థలిలోనే ఐదుగురు మృతి చెందగా.. మరో 8 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనం బీటలు వారింది.

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి : సీఎం రేవంత్‌రెడ్డి**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో పేలుడు ఘటనపై సీఎం రేవంతడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. కాగా..సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించింది. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతి చెందారు. ఘటనాస్థలంలో ఐదుగురు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి.

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి**

పాశమైలారం ఘటనపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడిన ఘటన వివరాలను తెలుసుకున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. బాధితులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు

**మంత్రి పొన్నం దిగ్భ్రాంతి**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన అగ్ని ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
పేలుడు ద్వారా జరిగిన అగ్ని ప్రమాదం పై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాద ఘటనలో గాయపడిన క్షేత్రగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి



పాశమైలారం దుర్ఘటనలో గాయపడి ధృవ, ప్రణామ్ హాస్పిటళ్లలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పరామర్శించారు. బాధిత పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లు మంత్రికి వివరించారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఇందుకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుందని డాక్టర్లకు మంత్రి సూచించారు. ట్రీట్మెంట్లో ఎటువంటి కాంప్రమైజ్ ఉండొద్దని ఆదేశించారు. బాధితుల ఆరోగ్యం కుదుటపడే వరకూ హాస్పిటల్స్‌నే ఉండి వారికి అవసరమైన వైద్య సహాయక సేవలు అందించాలని జిల్లా డీఎంహెచ్వోను, ఇతర మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్లను మంత్రి ఆదేశించారు. చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులను హాస్పిటల్ వద్ద మంత్రి పరామర్శించి, వారిని ఓదార్చారు. జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని వారికి మంత్రి భరోసానిచ్చారు. చికిత్సకు అయ్యే ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని, ఎవరూ ఆందోళన చెందొద్దన్నారు. ఈ దుర్ఘటనలో గాయపడిన, మృతి చెందిన వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# మొక్కుబడిగా కార్యక్రమాలు వద్దు

- క్రీడలకు సాంకేతికత జోడించండి
- ప్రతి నెల సమీక్షా సమావేశం
- స్పోర్ట్స్ అథారిటీ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: క్రీడల అభివృద్ధికి సమాచార వ్యవస్థను పటిష్టంగా వినియోగించుకోవాలని క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఎల్బీ స్టేడియంలో ఆయన స్పోర్ట్స్ అథారిటీ అధికారులకు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల అభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాల్సిన అవసరం ఉందని, ప్రతి క్రీడాకారుడి క్రీడా పోటీల సమాచారము సంక్షిప్తం చేసి డేటా బ్యాంకు ద్వారా నిక్షిప్తం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు రూపొందించిన నూతన క్రీడా విధానం అమలు పరచడంలో ప్రతి అధికారి శ్రద్ధ వహించాలన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి మారుమూల ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభకు గుర్తింపు దక్కేలా స్పోర్ట్స్ అథారిటీ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మొక్కుబడిగా కార్యకలాపాలు నిర్వహించకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇక నుండి ప్రతినెలా ఒకే అన్న వస్తా నిరంతరంగా క్రీడా శాఖ పైన సమీక్ష సమావేశాలు నిర్వహిస్తుంటామని, జిల్లాలలో కూడా క్రీడలు యువజన అభివృద్ధిపై సమీక్ష సమావేశాలు ఉంటాయని మంత్రి అధికారులకు తెలిపారు. క్రీడాభివృద్ధికి దోహదపడే అంశాలను అధికారులు ఎప్పటికప్పుడు సిద్ధం చేయాలని ఆయన సూచించారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన ప్రోత్సాహంతో చారిత్రాత్మక బడ్జెట్ తో పాటు ఒక్క ఏడాది కాలంలోనే అనేక కార్యక్రమాలు నిర్వహించామని, క్రీడా శాఖ మంత్రి గారి ప్రోత్సాహంతో రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అండ్ మేనే జింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవితో పాటుడిప్యూటీ డైరెక్టర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కదం తొక్కిన వీఆర్ఏ వారసులు



- ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి
- జిఓ. నెంబర్ 81-85 అమలు చేయాలి
- వేలాదిమందితో ల్యాండ్ రెవిన్యూ కమీషనర్ కార్యాలయం ముట్టడి
- మద్దతు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య
- ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా కదిలి వచ్చిన వేలాది మంది ఆబిడ్స్‌లో ని రెవిన్యూ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఉదయం 10గంటలకే తెలంగాణా లోని అన్ని జిల్లా నుండి వేలాదిగా రాష్ట్ర రాజధానికి కదం తొక్కారు. దీంతో ఆ ప్రాంతం అంత కిక్కిరిసి.. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో మారుమోగింది. ఈ సందర్భంగా కార్యాలయం ముందు దర్నాజరిపారు. ఈకార్యక్రమంలో సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సీఐటీయూ బాస్కర్ రాములు, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, అంజనేయులు, జిల్లపల్లి అంజి, రాజేందర్, అనంతయ్య ,పగిల సతీష్ తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్య సభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ. 3797 మంది వీఆర్ఏ వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. గతం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానం మేరకు జిఓ. నెంబర్ 81-85 ప్రకారం వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో విఆర్ఎలకు పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది. ఆ హామీలను అమలు చేయాలని విఆర్ఎలు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె పోరాటం ఫలితంగా గత ప్రభుత్వం రెవెన్యూ అధికారుల సమక్షంలో విఆర్ఎ జెఏసితో చర్చలు జరిపి జీఓ నెం. 81, 85 లను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది విఆర్ఎలు డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్స్, ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్స్‌గా. పదవ తరగతి లోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్, రెవెన్యూ శాఖతో పాటు, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యా, వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 16,758 మంది విఆర్ఎ లను ప్రభుత్వం సర్దుబాటు చేసింది. మిగతా 3,797 మంది విఆర్ఎ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 15 నెలలుగా ప్రభుత్వం కాలయాపన చేసింది. జీఓ నెం.81, 85 ప్రకారం విఆర్ఎ వారసులకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో 15 నెలలుగా వేయి కళ్ళతో ఎదురు చేస్తున్నారు. జీఓలు ఇచ్చిన తర్వాత ఉద్యోగం రాకపోతుందా అని కొందరు, తండ్రి ఉద్యోగం కోసం అన్నదమ్ములకు ఉన్న అర ఎకరం, ఎకరం భూమిని రాసి ఇచ్చారు. అప్పులు చేసి తమ సోదరులకు లక్షల రూపాయలు వాటా క్రింద ఇచ్చారు. వాటాలు సర్దుబాటు పంపకలు చేస్తున్నారు. ఉద్యోగం రాక చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా, మానసికంగా విఆర్ఎ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. ఇప్పటివరకు కొందరు మానసిక ఒత్తిడి తట్టుకోలేక 28 మంది విఆర్ఎ ల వారసులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 456మందికి పైగా విఆర్ఎ లు మరణించారు. ఇంకా అనేకమంది విఆర్ఎ లుఅనారోగ్యాలకు గురవుతున్నాము. పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులను, రెవెన్యూ అధికారులను కలిసి దండం పెట్టి వీరి సమస్యలు విన్నవించినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన కనిపించలేదు. గత 15 నెలలుగా గతంలో 20,555 మంది చేసే రెవిన్యూ పనులను ప్రస్తుతం 3,797 మంది విఆర్ఎలు చేస్తున్నారు. వయస్సు పైబడి అనారోగ్యంపాలైనా, తండ్రుల స్థానంలో వారి వారసులు కొందరు విఆర్ఎ లుగా విధులు నిర్వహిస్తున్నారు. 61 సం.ల విఆరి వారసులకు ఉద్యోగం ఇవ్వడం పలితంగా చదువుకున్న యువత, అనుభవం అర్హతలున్న వారు రెవెన్యూ వ్యవస్థలోకి వస్తారు. ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుంది.
వారసత్వ విఆర్ఎల సేవలు రెవెన్యూ వ్యవస్థకు తోడవుతాయి. పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి. కావున నూతన ప్రజా ప్రభుత్వం వీరి 3,797 మంది 61 సంలు వయస్సు పైబడిన విఆర్ఎల వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇచ్చి వీరి దళిత, బలహీన వర్గాలకు చెందిన అట్టదుగు వర్గాల విఆర్ఎల కుటుంబాలను ఆదుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నానని కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్త చేశారు.

### తెలంగాణ భవన్‌లో లాల్ దర్వాజా బోనాలు

# ఘనంగా ప్రారంభం

**తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఫోటో ఎగ్జిబిషన్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: లాల్ దర్వాజా బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫోటో ప్రదర్శనను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సోమవారం ప్రారంభించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ కమిటీ సభ్యులు తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహంకాళి అమ్మవారికి బోనం ఎత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో, పూర్ణకుంభాలతో, మంగళ వాయిద్యాల నడుమ గవర్నర్కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డా. శశాంక్ గోయల్ కూడా గవర్నర్కు సత్కారాన్ని అందజేశారు. గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ భవన్ వేదికగా గత పదకొండు సంవత్సరాలుగా నిరాటంకంగా లాల్ దర్వాజా బోనాలు నిర్వహిస్తున్న సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ కమిటీ యొక్క కృషి ప్రశంసనీయం.తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను దేశ రాజధానిలో ప్రతిఫలింపజేస్తూ, సమాజానికి శక్తినిచ్చే ఈ విధమైన ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని అభిప్రాయపడ్డారు.
అలాగే, ఢిల్లీలో నివాసముంటున్న తెలంగాణ ప్రజలతోపాటు ఇతర రాష్ట్రాల భక్తులకు కూడా ఈ ఉత్సవం ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తోందని పేర్కొన్నారు. ఫోటో ఎగ్జిబిషన్లో ఢిల్లీలో గతంలో జరిగిన లాల్ దర్వాజా బోనాల సమయంలో తీసిన అరుదైన చిత్రాలు, అమ్మవారి ఊరేగింపులు, పోతురాజులు, కళాపరిచయాలు సహా పలు చారిత్రక దృశ్యాలు ప్రదర్శించబడ్డాయి. జూలై 1, 2025: ఇండియా గేట్ నుండి తెలంగాణ భవన్ వరకు మహంకాళి అమ్మవారి గద్దెల ఊరేగింపు,ఘట స్థాపన. జూలై 2, 2025: పోతురాజు స్వాగతం, తెలంగాణ ప్రజల కళలను ప్రతిబింబించే సాంస్కృతిక నృత్యాలు, అమ్మవారికి బంగారు బోనం సమర్పణ మరియు సంప్రదాయ కార్యక్రమాలు. ఈ సందర్భంగా సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఈ ఉత్సవాలను ఢిల్లీలో ఘనంగా నిర్వహించే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,న్యూఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి ఏ.పి. జితేందర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా భక్తుల ఆకాంక్షలను గౌరవిస్తూ ఢిల్లీలో తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను ప్రదర్శించే ఈ మహోత్సవాలకు సంపూర్ణ మద్దతునిచ్చినందుకు తెలంగాణ భవన్ రెసిడెంట్ కమీషనర్ డా. శశాంక్ గోయల్,ఇతర అధికారులు, సిబ్బందికి వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన్ అదికారులు,ఇతర సిబ్బంది, పలువురు తెలుగు సంఘాల ప్రతినిధులు, కళాకారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అడిషనల్ కలెక్టర్‌గా

# పదోన్నతి పొందిన తన పూర్వ పీఎస్

**చంద్ర మోహన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ నుండి అదనపు కలెక్టర్ గా పదోన్నతి పొందిన తన పూర్వ ప్రైవేట్ సెక్రెటరీ శ్రీ కె.చంద్రమోహన్ కు రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం నాడు మంత్రుల నివాస సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన్ను మంత్రి అభినందించారు. రెవెన్యూ శాఖ లో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న చంద్రమోహన్ ఉమ్మడి రాష్ట్రంలో శ్రీధర్ బాబు గారు ప్రభుత్వ విప్ గా, మంత్రి గా ఉన్నప్పుడు 10ఏళ్ల పాటు ఆయన వద్ద పీఎస్ గా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో శ్రీధర్ బాబు గారు విద్యాశాఖ,సివిల్ సప్లై,శాసన సభ వ్యవహారాలు లాంటి పలు కీలక శాఖల బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర శాసన సభ వ్యవహారాల మంత్రిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన నాటి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మంథని వాసి అయిన చంద్రమోహన్ మంత్రి శ్రీధర్ బాబుతో ఉన్న తన అనుబంధాన్ని భావోద్వేగంతో చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లాంటి కీలక సమయంలో మంత్రి వద్ద ప్రైవేట్ సెక్రెటరీ హోదాలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీలు ఎస్కే జోషి, సోమేష్ కుమార్ వద్ద ఓఎస్డీ గా,కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేశారు. ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ బ్రాంచి డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు గా ఉన్నారు. ప్రస్తుతం ఆయనతో పాటు మరో 32 మందికి ఈ పదోన్నతి లభించింది.

### హెచ్ఐవి బాధితులకు

# చేయూతగా రాష్ట్ర ప్రభుత్వం

**కొత్తగా 14,084 మందికి పెన్షన్ మంజూరు : మంత్రి సీతక్క**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హెచ్ఐవి బాధితులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి మానవీయంగా స్పందించింది. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సోమవారం నాడు 14,084 మంది కొత్త హెచ్ఐవి బాధితులకు చేయూత పెన్షన్లు మంజూరు చేస్తూ ఫైల్పై సంతకం చేశారు. ఈ పెన్షన్లు జూలై నెల నుంచి లబ్ధిదారులు అందుకోనున్నారు. హెచ్ఐవి బాధితులు పూర్తి స్థాయిలో పని చేయలేని స్థితిలో ఉండటంతో పాటు, వారిపై నెలనెలా అధిక వైద్య ఖర్చులు కూడా పడుతున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పేదరికంతో బాధపడుతున్న హెచ్ఐవి బాధితుల జీవిత నాణ్యతను మెరుగుపరిచేందుకు చేయూత పథకం కింద ఈ సాయం అందించనున్నారు. ఇప్పటికే 34,421 మందికి నెలకు రూ.2016 చొప్పున పెన్షన్ అందుతోంది. ఇందుకోసం రాష్ట్రం నెలవారీగా రూ.6.93 కోట్లు ఖర్చు చేస్తోంది. 2022 ఆగస్టు తరువాత హెచ్ఐవి కేటగిరీలో కొత్తగా పెన్షన్లు మంజూరవ్వలేదు. అయితే తాజాగా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టిజిఎస్ఎఎస్) ఆధ్వర్యంలో కొత్తగా నమోదు అయిన 14,084 మందికి అర్హతలు నిర్ధారించిన అనంతరం సెర్ప్ ద్వారా పెన్షన్లు మంజూరు అయ్యాయి.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
1 జూలై 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# కృత్రిమ మేధతో కొత్త దిశలో భారత ఐటి పరిశ్రమలు!

భారతదేశంలోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థలు అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్ వంటి సంస్థలు ప్రస్తుతం కృత్రిమ మేధస్సు సాంకేతికతను వేగంగా అనుసరిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ రంగంలో కృత్రిమ మేధస్సు ప్రభావం భారీగా పెరుగుతోంది. ఈ మార్పు ద్వారా భారతదేశపు ప్రముఖ సమాచారం సాంకేతిక సంస్థల పనితీరు, సేవల నాణ్యత, ఖర్చు సమర్థత, ఉద్యోగ అవకాశాలు, వినూత్న పరిష్కారాలు, అంతర్జాతీయ మార్కెట్లో పోటీ సామర్థ్యం పెరుగుతున్నాయి.

ప్రపంచ ఆర్థిక రంగం వేగంగా డిజిటలైజేషన్ వైపు దూసుకెళ్తున్న క్రమంలో, డేటా విశ్లేషణ, మేధస్సు అభ్యాసం, లోతైన అభ్యాసం, సహజ భాష ప్రక్రియ వంటి సాంకేతికతలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ పరిణామాల్లో ప్రధానంగా కృత్రిమ మేధస్సు పాత్ర అధికంగా ఉంది. ముఖ్యంగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ సంస్థలు తమ వ్యాపార మోడళ్లలో కృత్రిమ మేధస్సును ఒక కీలక భాగంగా మార్చుకుంటున్నాయి.

ఈ సంస్థలు తమ సేవలను మెరుగుపర్చడం, ఖర్చులను తగ్గించడం, వేగవంతమైన పరిష్కారాలు అందించడం, ఖాతాదారులకు విలువను పెంపొందించడం కోసం కృత్రిమ మేధస్సును విస్తృతంగా వినియోగిస్తున్నాయి. ఉదాహరణకు, ఆటోమేటెడ్ ఖాతాదారు సహాయం కోసం సంభాషణ యంత్రాలు, వర్చువల్ సహాయకులు ఉపయోగిస్తున్నారు. వీటి ద్వారా తక్షణమే ఖాతాదారుల అవసరాలకు స్పందించడం సాధ్యమవుతుంది. అదే విధంగా, రోబోటిక్ ప్రక్రియ ఆటోమేషన్ సాంకేతికత ద్వారా మానవీయ దోషాలను తగ్గిస్తూ, వ్యాపార ప్రక్రియలను వేగవంతం చేస్తున్నారు.

ఈ కృత్రిమ మేధస్సు సాంకేతికత వలన పెద్ద పరిమాణంలో డేటాను విశ్లేషించి వ్యాపార నిర్ణయాలను మెరుగుపరచడం సాధ్యమవుతోంది. ప్రత్యేకించి, డేటా విజ్ఞానం, భారీ డేటా విశ్లేషణ వంటివి కృత్రిమ మేధస్సుతో కలిపి ఉపయోగించడం ద్వారా ఖాతాదారులకు వ్యూహాత్మక పరిష్కారాలను అందిస్తున్నారు. దీంతో సంస్థల ఆదాయాలు పెరగడమే కాక, ఖాతాదారు సంబంధాలు మరింత బలపడుతున్నాయి.

కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం పెరగడం వల్ల కొత్త రకాల ఉద్యోగాలు కూడా వస్తున్నాయి. కృత్రిమ మేధస్సు అభివృద్ధికర్తలు, డేటా శాస్త్రవేత్తలు, మేధస్సు అభ్యాసం ఇంజినీర్లు, కృత్రిమ మేధస్సు రూపకర్తలు వంటి నిపుణుల కోసం భారీగా అవకాశాలు ఏర్పడుతున్నాయి. భారత యువత ఈ కొత్త రంగాలలో ప్రావీణ్యం సాధించి, దేశాన్ని ప్రపంచ సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంది.

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థ "ఇగ్నియో" అనే మేధో ఆటోమేషన్ వేదికను అభివృద్ధి చేసింది. ఇది స్వయంచాలకంగా వ్యాపార ప్రక్రియలను నిర్వహించడంలో సహాయపడుతుంది. అదే విధంగా, ఇన్ఫోసిస్ "నియా" అనే కృత్రిమ మేధస్సు వేదికను ప్రారంభించింది. దీని ద్వారా ఖాతాదారుల వ్యాపార కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించబడుతున్నాయి.

భవిష్యత్‌లో కృత్రిమ మేధస్సు వల్ల సమగ్ర ఆటోమేషన్ సాధ్యం అవుతుంది. ఖాతాదారు సేవల విస్తరణ, సైబర్ భద్రతా పరిష్కారాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆర్థిక రంగాల్లో కృత్రిమ మేధస్సు వినియోగం పెరగనుంది. భారతదేశం ఒక గ్లోబల్ కృత్రిమ మేధస్సు కేంద్రంగా మారే అవకాశాలు వెలుగులో ఉన్నాయి. ఈ పరిణామాల ద్వారా భారతదేశ సమాచారం సాంకేతిక రంగం ప్రపంచంలో తనదైన ప్రత్యేకతను ఏర్పరచుకుంటోంది. కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యూహాల ద్వారా సంస్థలు తమ పోటీ సామర్థ్యాన్ని పెంచుకుంటూ, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి.

అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో సాఫ్ట్‌వేర్ కంపెనీలు కృత్రిమ మేధస్సు సాంకేతికతను ప్రాథమికంగా స్వీకరించి, దాని ద్వారా వ్యాపార సామర్థ్యాలను గణనీయంగా పెంచుకున్నాయి. అమెరికాలోని గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆమజాన్ వంటి సంస్థలు కృత్రిమ మేధస్సును తమ ఉత్పత్తులు, సేవలలో సమర్థవంతంగా ఉపయోగిస్తున్నారు. ఉదాహరణకు, గూగుల్ తన సెర్చ్ ఇంజిన్‌లో కృత్రిమ మేధస్సును వినియోగించి, వినియోగదారుల ప్రశ్నలకు మరింత ఖచ్చితమైన, వ్యక్తిగతీకరించిన సమాధానాలను అందిస్తోంది. అలాగే, ఆమజాన్ తమ వాణిజ్య ప్లాట్‌ఫార్మ్‌లో కృత్రిమ మేధస్సు ఆధారిత సిఫార్సుల వ్యవస్థను అమలు చేస్తోంది, దీనివల్ల కొనుగోలుదారులు తమ ఇష్టాలకు అనుగుణంగా సరుకులను సులభంగా కనుగొంటారు.

చైనా దేశంలో, బైడూ, అలీబాబా వంటి దిగ్గజ సంస్థలు కూడా కృత్రిమ మేధస్సు ఆధారిత టెక్నాలజీలలో మించిన అభివృద్ధి సాధించి, వాణిజ్య, ఆరోగ్య, భద్రత రంగాల్లో వినూత్న పరిష్కారాలు అందిస్తున్నాయి. జర్మనీలోని కంపెనీలు మాన్యుఫ్యాక్చరింగ్ మరియు ఆటోమేషన్ రంగాల్లో కృత్రిమ మేధస్సును విస్తృతంగా ఉపయోగించి, ఉత్పాదకతను పెంచుకొన్నారు. జపాన్ కంపెనీలు రోబోటిక్స్, మానవ సహాయక యంత్రాల రూపకల్పనలో కృత్రిమ మేధస్సును సమర్థవంతంగా వినియోగిస్తున్నాయి.

ఈ దేశాల సంస్థలు కృత్రిమ మేధస్సును ఉపయోగించడం వలన ప్రధానంగా మూడు రంగాల్లో లాభాలు పొందుతున్నాయి. మొదటిది, వ్యాపార ప్రక్రియల వేగవంతం మరియు ఖర్చుల తగ్గింపు. రెండవది, వినియోగదారులకు మరింత వ్యక్తిగతీకరించిన, తగిన సేవలను అందించడం. మూడవది, మార్కెట్ లో తగిన పోటీ సామర్థ్యం పెంచుకోవడం. ఈ అనుభవాలు ఇతర దేశాలకు మోడల్‌గా నిలుస్తూ, భారత్‌లోని సంస్థలు కూడా తమ కృత్రిమ మేధస్సు ప్రాజెక్టులను మరింత ప్రగతిశీలంగా మార్చుకోవడానికి ప్రేరణగా మారుతున్నాయి.

భారతదేశంలో కృత్రిమ మేధస్సు సాంకేతికత వినియోగం వేగంగా పెరుగుతుండడం దేశ ఐటీ రంగానికి పెద్ద దిక్సూచి గా మారింది. టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ సంస్థలు మాత్రమే కాకుండా అనేక స్వతంత్ర స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు కూడా ఈ రంగంలో అభివృద్ధి సాధిస్తున్నారు. కృత్రిమ మేధస్సు ద్వారా సేవల నాణ్యత పెరుగుతుండడం, వ్యాపార ప్రక్రియలు ఆటోమేటైజ్ అవుతుండటం, కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించబడటం వంటి మార్పులు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి.

ప్రపంచంలోని ఇతర దేశాలతో సమగ్ర పోటీ కోసం భారత సంస్థలు తమ సాంకేతికతలను మరింత అభివృద్ధి చేసుకోవాల్సి ఉంది. అంతర్జాతీయ సహకారాలు, పరిశోధనల పెంపు, నైపుణ్య శిక్షణల ద్వారా భారత దేశం కృత్రిమ మేధస్సు రంగంలో గ్లోబల్ హబ్ గా ఎదగవచ్చు. ఇది దేశ అభివృద్ధికి, యువతకు, సమాజానికి అందించే ప్రగతిని మరింత వేగవంతం చేస్తుంది.

కాబట్టి, కృత్రిమ మేధస్సు భారత సాఫ్ట్‌వేర్ రంగానికి మాత్రమే కాకుండా సమగ్ర దేశాభివృద్ధికి కీలక మూలస్తంభంగా మారనున్నది. అందుకే ఈ రంగంలో పెట్టుబడులు పెంచడం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వడం అనివార్యం. ఈ మార్గంలో మనం ముందుకు వెళ్లితే, భారత్ అంతర్జాతీయ సాంకేతిక రంగంలో అగ్రస్థానాన్ని ఆక్రమించుకుని ప్రపంచమంతా అభినందించే దేశంగా ఎదగనున్నది.

# వివాహేతర సంబంధాలు ఎంతవరకూ సమర్ధనీయం?



- తాత్కాలిక ఆకర్షణ... శాశ్వత నాశనం?
- ఆకర్షణ, గ్లామర్, తర్వాత శూన్యత!
- ప్రేమే బంధం బలమైతే... అసత్యం బంధాన్ని చీలుస్తుంది.
- స్వేచ్ఛను స్వార్థంగా మార్చుకుంటున్నదే సమస్య!
- ఒకరి తప్పుడు నిర్ణయం...ముగింపే మరొకరి జీవితం!

తేజస్వి
హైదరాబాద్

తాజాగా ప్రముఖ జర్నలిస్ట్, కవయిత్రి స్వేచ్ఛ బలవన్మరణం అనేక ప్రశ్నలను సమాజం ముందు ఉంచింది. ముందు రెండు పెళ్ళిళ్ళు విడాకులకు దారి తీయడం, తర్వాత పూర్ణ చందర్ అనే వ్యక్తితో సహజీవనం,అతనితో మనస్పర్థలు వంటివి ఈ ఆత్మహత్యకు కారణంగా కనిపిస్తున్నాయి. అయితే ఈ వివాహేతర సంబంధాలు ఎంతవరకూ సమంజసం? ఈ మధ్య ఈ రకం హత్యలు,ఆత్మహత్యలు రెండు ఎక్కువయ్యాయి. ఈ తరుణంలో దీని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది.

ప్రపంచంలో అందమైన సంబంధం దంపతుల మధ్య ఉండే ప్రేమ, విశ్వాసం. అదే బంధం బలహీనమయ్యే సమయంలో జీవితాలే నాశనమయ్యే ప్రమాదం ఉన్నది. గతంలో కుటుంబ బంధాలు, సాంప్రదాయ విలువలు, వ్యక్తిగత బాధ్యతల వల్ల వివాహ బంధం కాపాడబడేది. కానీ నేటి వేగవంతమైన, డిజిటల్ ప్రపంచంలో, వ్యక్తిగత అసంతృప్తి, భావోద్వేగ లోపం, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలు కారణంగా వివాహేతర సంబంధాలు (ఎక్స్‌ట్రా మారిటల్ అఫైర్స్) అనేది ప్రమాదకరంగా పెరిగిపోతున్నాయి.

ఈ సంబంధాలు ప్రారంభంలో ఆకర్షణగా, తాత్కాలిక భావోద్వేగ తృప్తిగా అనిపించవచ్చు. కానీ దీని ఫలితాలు ఎంతో ఘోరంగా ఉంటాయి. కుటుంబం శాశ్వతంగా విడిపోవడం, పిల్లల జీవితాలపై చెడు ప్రభావం, హత్యలు, ఆత్మహత్యలు వంటి ఘటనలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా, నేటి యువత ఈ బంధాలను గేమ్‌లా తీసుకోవడం వల్ల, తమ జీవితాలు, ఇతరుల జీవితాలు నాశనం చేసుకుంటున్నారు.

ప్రపంచం ఎంత అభివృద్ధి చెందుతున్నా, సంబంధాల విషయంలో ఉన్న సున్నితత మాత్రం ఎప్పటికీ మారదు. ప్రేమ, గౌరవం, విశ్వాసం లేని బంధం ఎప్పటికీ నిలబడదు. కానీ నేటి కాలంలో, ఆ విశ్వాసం అడుగడుగునా పరీక్షకు గురవుతోంది. ముఖ్యంగా, దాంపత్య బంధాల్లో పెరిగిన అసంతృప్తి, భావోద్వేగ దూరం, వ్యక్తిగత స్వేచ్ఛ దుర్వినియోగం వంటి అంశాలు జీవితాన్ని విడదీయడానికి కారణమవుతున్నాయి. దీనిలో ప్రధానంగా వివాహేతర సంబంధాల పెరుగుదల చాలా ప్రమాదకరంగా మారింది.

నేటి ఆధునిక జీవన శైలిలో ప్రతి ఒక్కరు స్వతంత్రంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఇది మంచిదే. కానీ అదే స్వేచ్ఛను సరిగా ఉపయోగించకపోతే, అది వ్యక్తిగతం నుంచి కుటుంబం మీద దెబ్బతీస్తుంది. ఉద్యోగాల్లో ఉన్న ఒత్తిడులు, నగర జీవితం, ఫోన్‌ల ప్రపంచం అన్నీ కలిపి మనుషుల మధ్య అనుబంధాన్ని తగ్గించేశాయి. భార్యాభర్తల మధ్య ఉన్న చిన్న చిన్న సమస్యలు, సంతృప్తి లోపాలు వెంటనే విడిపోకపోతే, అవి కొంత కాలానికి మరొకరితో కొత్త బంధం ఏర్పడే పరిస్థితి తీసుకువస్తున్నాయి. ఇదే వివాహేతర సంబంధాలకు మూల కారణం.

ఇదే సమయంలో, మీడియా ప్రభావం కూడా ఈ సమస్యను మరింతగా పెంచుతోంది. సినిమాలు, వెబ్ సిరీస్‌లు, సోషల్ మీడియా కంటెంట్‌లో కనిపించే 'ఎక్స్‌ట్రామారిటల్ అఫైర్స్' కథనాలను గ్లామర్‌గా చూపిస్తూ, అవి తప్పు కాదన్న భ్రమను నాటిపోస్తున్నారు. నిజ జీవితంలో మాత్రం దీనివల్ల కుటుంబాలు విడిపోవడం, పిల్లలు నిరాశ్రయులవడం, కొందరు తీవ్రంగా బాధపడటం జరుగుతోంది. ఈ తప్పుడు ప్రచారం వల్ల యువత అసలైన ప్రేమ, నిబద్ధత అన్నది ఏమిటో మర్చిపోతున్నారు. అదే సమయంలో, అనేక మంది తమ జీవిత భాగస్వామిపై గౌరవం, నమ్మకం కోల్పోతున్నారు.

అందులోను సోషల్ మీడియా వినియోగం పెరిగినప్పటి నుంచి పరిచయాలు సులభంగా ఏర్పడుతున్నాయి. మొదట చిన్న మాటలతో ప్రారంభమయ్యే పరిచయాలు, ఆ తరువాత భావోద్వేగంగా మారి, చివరికి శారీరక సంబంధాల వరకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా, తమ జీవిత భాగస్వామితో సమస్యలు ఎదుర్కొంటున్న వారు ఇతరుల వద్ద ఆకర్షణకు లోనవుతున్నారు. ఇదే తరహా బంధాలు చివరికి పెద్ద కుట్రలా, ప్రమాదంగా మారుతున్నాయి.

ఎంతోమంది తమకు తెలిసినా తెలియకపోయినా ఇతరులతో సంబంధాల్లోకి వెళ్లిపోతున్నారు. మొదట ఇది సరదాగా అనిపించినా, నిజమైన ప్రేమను, సంబంధాల్లో ఉన్న బాధ్యతను మరిచిపోవడమే దీని దుర్గతి. ఒకసారి వివాహేతర సంబంధం బయటపడిన తరువాత కుటుంబంలో తలెత్తే నష్టాన్ని ఎవ్వరూ ఊహించలేరు. దంపతుల మధ్య ఉన్న నమ్మకం పూర్తిగా పడిపోయే అవకాశం ఉంటుంది. చిన్నపిల్లలు ఈ పరిణామాన్ని చూస్తూ మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతారు. వారి చదువు, అభివృద్ధి, భవిష్యత్తు అన్నీ దెబ్బతింటాయి. ఒకరికొకరు క్షమించుకునే పరిస్థితి లేకపోతే, విడాకులు తప్పవు.

విడాకుల తర్వాత సంభవించే ఆర్థిక సమస్యలు, పిల్లల సంరక్షణపై వచ్చే తలనొప్పులు, ఆస్తి తగాదాలు కుటుంబాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేస్తాయి. అంతేకాకుండా, వివాహేతర సంబంధాల వల్ల ఎన్నో హత్యలు, ఆత్మహత్యలు కూడా జరుగుతున్నాయి.

కొంతమంది జీవిత భాగస్వామిని మోసం చేశారనే కోపంలో ప్రత్యక్షంగా హత్యలకు పాల్పడుతున్నారు. అలానే కొంతమంది బాధితులు మానసికంగా పూర్తిగా కుంగిపోవడం వల్ల ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఇది కేవలం పట్టణాల్లోనే కాదు, గ్రామాల్లో కూడా పెరిగిపోతున్న సమస్యగా మారింది.

ఇటీవల డేటింగ్ యాప్స్, సోషల్ మీడియా వాడకంతో ఈ ప్రమాదం మరింత వేగంగా పెరిగింది. చాలా మంది తమ అసలు గుర్తింపును దాచిపెట్టి, ఇతరులతో పరిచయాలు పెంచుకుంటున్నారు. ఆ పరిచయాలు చివరికి శారీరక సంబంధాలకు దారితీస్తున్నాయి. ఈ బంధాలు బయటపడినప్పుడు కుటుంబాల్లో పెద్ద సమస్యలు తలెత్తుతున్నాయి. అనేక కుటుంబాలు విడిపోతున్నాయి. పిల్లలు తల్లిదండ్రుల మధ్య జరిగే గొడవలు, విచ్ఛిన్నాన్ని చూసి మానసికంగా తీవ్ర ఒత్తిడిలోకి వెళ్లిపోతున్నారు. కొంతమంది చిన్న వయస్సులోనే మానసిక సమస్యలకు గురవుతున్నారు.

ఒకరి తప్పు వల్ల మరొకరి జీవితమే కాదు, నింద లేకుండా పిల్లల జీవితాలు కూడా నాశనం అవుతున్నాయి. పిల్లలకు తల్లిదండ్రులు ఇద్దరూ అవసరం. కానీ దంపతుల మధ్య ఉన్న అనుసంధానం దెబ్బతినినప్పుడు పిల్లలపై చెడు ప్రభావం పడుతుంది. వారు చదువులో వెనుకబడతారు, స్నేహితులతో సంబంధాలు దెబ్బతింటాయి, భవిష్యత్తుపై ఆశలు తగ్గిపోతాయి.

వివాహేతర సంబంధాలు ఉన్న వ్యక్తులు స్వార్థపూరితంగా తమ తాత్కాలిక తృప్తిని కోసం, కుటుంబాన్ని, జీవిత భాగస్వామిని మర్చిపోతున్నారు. చివరికి వారి స్వార్థం వారిని అనుకున్న దారిలో ముందుకు నడిపించదు. మొదట ఆకర్షణగా అనిపించిన ఆ బంధం చివరికి బాధను, నిందను మాత్రమే తెస్తుంది.

కొంతమంది పని ప్రదేశాల్లో ఉన్న వారితో సంబంధాలు పెంచుకుంటారు. కానీ ఆ బంధాలు బయటపడినప్పుడు ఉద్యోగం కోల్పోవడం, ప్రతిష్ఠ కోల్పోవడం, కుటుంబం నశించడం జరుగుతుంది. ఇదే తరహాలో చాలా మంది డిజిటల్ ప్రపంచంలో అనుకోకుండా బంధాల్లోకి జారిపోతున్నారు. మొదట స్నేహంగా ప్రారంభమై చివరికి అవి శారీరక సంబంధాల్లోకి మారడం జరుగుతోంది. అప్పుడు వారు తన జీవిత భాగస్వామిపై ఉన్న బాధ్యతను, గౌరవాన్ని పూర్తిగా మరిచిపోతారు. చివరకు ఆ బంధాలు బయటపడినప్పుడు కుటుంబం విచ్ఛిన్నం అవుతుంది. మిగిలేది బాధ, పశ్చాత్తాపం మాత్రమే.

ప్రతి ఒక్కరి జీవితంలో ప్రేమ, గౌరవం, నమ్మకం ఎంతో విలువైనవి. అవి లేకపోతే సంబంధం శాశ్వతంగా నిలబడదు. తాత్కాలిక ఆకర్షణ, స్వార్థం కోసం జీవితం నాశనం చేసుకోవడం తెలివితక్కువ పని. అందుకే ప్రతి ఒక్కరు తమ బాధ్యతను గుర్తించుకోవాలి.

భార్యాభర్తల మధ్య ఉన్న చిన్న చిన్న సమస్యలను మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి. అనుమానాలు ఉన్నప్పుడు స్పష్టత కోసం మాట్లాడాలి. సంబంధాన్ని కాపాడుకోవడంలోనే జీవితానికి గౌరవం, పిల్లల భవిష్యత్ ఉంది.

ప్రేమను, గౌరవాన్ని, నిబద్ధతను కాపాడుకున్నవారే నిజమైన విజేతలు. అనైతిక సంబంధాలకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోవడం కన్నా, కుటుంబాన్ని, బంధాలను కాపాడుకోవడమే గొప్ప పని. ఒకరి తప్పుడు నిర్ణయం వల్ల మరొకరి జీవితాన్ని నాశనం చేయడం ఎంత ప్రమాదకరమో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి.

మనిషి జీవితంలో ప్రతి దశలోనూ ఒత్తిడులు, సమస్యలు ఎదురవుతుంటాయి. అయితే, కొన్ని దశల్లో ఆ సమస్యలు తీవ్రతరంగా కనిపించడమే కాదు, ఆ వ్యక్తిని జీవితంపై నమ్మకం కోల్పోయే స్థితికి కూడా నెట్టేస్తుంది. ముఖ్యంగా, దాంపత్య జీవితం లోపాలు, వివాహేతర సంబంధాలు, అనుమానాలు, కుటుంబ గొడవలు, మానసిక అసంతృప్తి వంటి అంశాలు ఒక వ్యక్తిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తాయి.

అలాంటి సమయంలో కచ్చితంగా సైకాలజికల్ కౌన్సిలింగ్ అవసరం. ఇది ఒక మంచి మార్గదర్శిగా నిలిచి, తీవ్ర నిర్ణయాలను, ఆత్మహత్యలు వంటి దారుణమైన చర్యలను నివారించగలదు.

చాలా మందికి జీవితంలో ఎదురయ్యే సమస్యల సమయంలో మాట్లాడుకునే వ్యక్తి లేకపోవడం, మనసులో ఉన్న భావాలను బయటపెట్టే అవకాశం లేకపోవడం వల్ల మానసిక స్థితి మరింత క్షీణిస్తుంది. దీనివల్ల మనిషిలో కోపం, బాధ, నిరాశ, నిస్పృహలు పెరిగిపోతాయి. చివరికి అది డిప్రెషన్‌కు, ఆత్మహత్య ఆలోచనలకు దారితీస్తుంది. అందుకే, ఈ పరిస్థితి తలెత్తక ముందే కౌన్సిలింగ్ ద్వారా వ్యక్తికి నూతన దారిని చూపించాలి.

కౌన్సిలింగ్ అనేది కేవలం సమస్యలపై మాట్లాడటమే కాదు, అవి తలెత్తడానికి ఉన్న లోతైన కారణాలను గుర్తించడం, వ్యక్తికి ఆత్మవిశ్వాసాన్ని కల్పించడం, సంబంధాల్లో మార్పు తీసుకురావడం, భావోద్వేగాల నిర్వహణను నేర్పించడం వంటి విభిన్న కోణాల్లో సహాయపడుతుంది. ముఖ్యంగా భార్యాభర్తల మధ్య ఉన్న సమస్యలను ఇద్దరినీ ఒకే చోట కూర్చోబెట్టి మాట్లాడించడంలో కౌన్సిలర్ కీలక పాత్ర పోషిస్తారు. చాలా సందర్భాల్లో, చిన్న చిన్న అపోహలే పెద్ద గొడవలకు దారి తీస్తుంటాయి. వాటిని సమయానికి చర్చించి సరిదిద్దితే జీవితాన్ని రక్షించవచ్చు.

వివాహేతర సంబంధాల వంటి సమస్యలు బయటపడ్డాక, కుటుంబ సభ్యుల మధ్య విశ్వాసం పూర్తిగా దెబ్బతింటుంది. అప్పుడు చాలామంది తక్షణ నిర్ణయాలు తీసుకుని హింసాత్మకంగా స్పందిస్తారు. కొంతమంది ఆత్మహత్యలకు ప్రయత్నిస్తారు. కానీ అటువంటి సందర్భాల్లో కౌన్సిలింగ్ ద్వారా, ఒక వాస్తవిక దృష్టికోణం వారికి అందించవచ్చు. జీవితాన్ని కొత్తగా ప్రారంభించడానికి మానసికంగా సిద్ధం చేయవచ్చు.

మన దేశంలో చాలామంది ఇప్పటికీ కౌన్సిలింగ్ తీసుకోవడం అంటే అపహాస్యంగా భావిస్తున్నారు. కానీ ఇది అత్యంత అవసరమైన పరిష్కార మార్గం. వ్యక్తిగత సమస్యలు, కుటుంబ సమస్యలు, సంబంధాలలో తలెత్తే చిక్కులు అన్నింటినీ కౌన్సిలింగ్ ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చు. మానసిక వైద్య నిపుణుల సలహా ద్వారా వ్యక్తిలో ఉన్న భావోద్వేగ అశాంతిని తగ్గించవచ్చు. కొన్ని సందర్భాల్లో కౌన్సిలింగ్ ద్వారా ప్రేమను, నమ్మకాన్ని తిరిగి జీవితంలోకి తీసుకురాగలిగారు.

ఒక వ్యక్తి తాను ఒంటరిగా ఉన్నానని భావించినప్పుడు, తన సమస్యలకు పరిష్కారం లేదని అనుకున్నప్పుడు, అతడు తీవ్ర నిర్ణయాలు తీసుకునే అవకాశం ఎక్కువ. అలాంటి సమయంలో, మంచి సలహాదారు, సైకాలజిస్ట్, కౌన్సిలర్ అతని జీవితాన్ని కాపాడే పాత్రలో నిలవగలరు. వారి మాటలు, మార్గనిర్దేశం, సానుకూల ఉద్దేశ్యం జీవితంపై కొత్త ఆశను నింపగలదు.

ప్రస్తుతం ఉన్న సమాజంలో శారీరక ఆరోగ్యానికి ఎంత ప్రాముఖ్యత ఉందో, మానసిక ఆరోగ్యానికీ అంతకంటే ఎక్కువ ప్రాముఖ్యత ఉంది. అందుకే ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. కౌన్సిలింగ్‌ను సిగ్గు లేదా అపహాస్యంగా చూడకుండా, జీవితానికి నూతన దారి చూపించే సాధనంగా చూడాలి.

ఒక చిన్న అనవసరమైన నిర్ణయం జీవితాంతం బాధను మిగిలిస్తుంది. మరొకరి నిర్లక్ష్యం వల్ల జీవితం మొత్తం నాశనమవుతుంది. అలాంటి దారుణ పరిస్థితులు రాకుండా చూడాలంటే, ముందుగానే సకాలంలో కౌన్సిలింగ్ తీసుకోవడం అత్యంత అవసరం.

వ్యక్తిగత సమస్యలు, సంబంధాలలో తలెత్తే అపార్థాలు, అనుమానాలు అన్నింటినీ ఓపికగా మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి. జీవితంలో ఉండే భావోద్వేగ సున్నితతను అర్థం చేసుకోవాలి.

ప్రేమ, గౌరవం, విశ్వాసం అన్నీ నశించిపోయినట్టు అనిపించినా, కౌన్సిలింగ్ ద్వారా తిరిగి ఆ బంధానికి జీవం పోయించవచ్చు. జీవితాన్ని మరోసారి గౌరవంగా, సంతోషంగా నడిపించవచ్చు. ఆత్మహత్యలు, హత్యలు, విడాకులు వంటి తీవ్ర పరిణామాలు రావకుండా, ప్రతి ఒక్కరు తమ సమస్యలకు సరైన సలహా తీసుకోవాలి. ఇదే నిజమైన పరిష్కారం, ఇదే జీవితాన్ని కాపాడే మార్గం.

మనం ప్రేమను, బంధాలను కాపాడుకోవాలంటే, మొదట మనసు బలంగా ఉండాలి. మానసిక బలహీనత జీవితాన్ని నాశనం చేస్తుంది. అలాంటి సమయంలో కౌన్సిలింగ్ అవసరం. అది ఒక మార్గదర్శిగా, మిత్రుడిగా, జీవితం బాగుపడే సాధనంగా ఉంటుంది. కాబట్టి సమస్యలను మనసులో పెట్టుకోకుండా, ధైర్యంగా మాట్లాడుకోవాలి, పరిష్కారం వెతుక్కోవాలి. అదే జీవితం విలువ, అదే మనిషిగా ఉండే గొప్పతనం.

# విదేశీ వర్శిటీలతో మన విద్యకు ముప్పు ?

డా. ముచ్చుకోట. సురేష్ బాబు,
9989988912

- భారతీయ ఉన్నత విద్యలో పరివర్తనాత్మక మార్పు లు
- ఆగస్టులో ఆరంభం కానున్న సౌతాంప్టన్ వర్శిటీ గురుగ్రామ్ క్యాంపస్
- మన విద్యార్థులకు గణనీయమైన ప్రయోజనాల హామీ లెన్నో
- పపంచ బోధనా పద్ధతులతో పరిశోధన అవకాశాలు మెరుగు
- భారతీయ విద్యార్థులకు ఇది గేమ్-ఛేంజర్ కావటం ఖాయం

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఐదు విశ్వవిద్యాలయాలు జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలు 2023 ప్రకారం భారతదేశంలో క్యాంపస్‌లను స్థాపించడానికి సిద్ధమవుతున్నందున, భారతీయ ఉన్నత విద్యలో పరివర్తనాత్మక మార్పు జరుగుతోంది. ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్, విక్టోరియా యూనివర్సిటీ, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, ఇస్టిటుటో యూరోపియో డి డిజైన్ (ఇటలీ) 2026- 2027 మధ్య కార్యకలాపాలను ప్రారంభించనున్నారు, యూజీసీ ఆమోదం పొందిన మొదటి విదేశీ విశ్వవిద్యాలయంగా 2025 ఆగస్టులో గురుగ్రామ్ క్యాంపస్‌ను ప్రారంభించనున్న సౌతాంప్టన్ విశ్వవిద్యాలయం. ఈ విదేశీ క్యాంపస్‌లు భారతదేశ విద్యా రంగాన్ని మెరుగుపరుస్తాయా లేదా దాని ఉన్నత విద్యా వ్యవస్థకు ముప్పు కలిగిస్తాయా అని మేధావుల్లో చర్చకు దారితీసింది. భారతీయ విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాల రాక గణనీయమైన ప్రయోజనాలను హామీ ఇస్తుంది. అగ్రశ్రేణి సంస్థలు అధిక-నాణ్యత గల పాఠ్యాంశాలు, ప్రపంచ బోధనా పద్ధతులు, పరిశోధన అవకాశాలను అందించగలవు, భారతదేశంలో ప్రపంచ స్థాయి ఉన్నత విద్యాసంస్థల కొరతను పరిష్కరిస్తాయి, ప్రస్తుతం ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత సంస్థలు మాత్రమే ప్రపంచవ్యాప్తంగా పోటీ పడుతున్నాయి. విద్యార్థులు విదేశాలలో చదువుకోవడం కంటే తక్కువ ఖర్చుతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన డిగ్రీలను పొందగలుగుతారు, ఆర్థిక భారాన్ని తగ్గిస్తారు, 2022లో 650,000 మంది భారతీయ విద్యార్థులు విదేశాలలో చదువుతున్నందున ₹1.3 లక్షల కోట్ల వార్షిక ప్రవాహాన్ని నివారిస్తారు. ఈ క్యాంపస్‌లు 2022లో దాదాపు 1 మిలియన్ భారతీయ విద్యార్థులు విదేశాల్లో చదువుతున్నందున మేధో వలస కూడా అరికట్టగలవు. 2024 నాటికి %వి%80 బిలియన్లకు చేరుకుంటాయని అంచనా వేయబడిన ఆర్థిక వనరులను నిలుపుకోగలవు. ఐఐటి ఢిల్లీ క్వీన్స్‌ల్యాండ్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం వంటి సహకార కార్యక్రమాలు ఆవిష్కరణను ప్రోత్సహిస్తాయని భావిస్తున్నారు, గుజరాత్‌లోని జీఐఎఫ్టి సిటీ వంటి కేంద్రాలు పన్ను మినహాయింపులు అందిస్తూ డీకిన్ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు ఆకర్షిస్తున్నాయి. అంతేకాకుండా, విదేశీ విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ అధ్యాపకులు, పరిశ్రమ-సమలేఖన కార్యక్రమాలను అందించడం ద్వారా, ప్రపంచ మార్కెట్లకు విద్యార్థులను సిద్ధం చేయడం ద్వారా ఉపాధిని పెంచుతాయి.



"ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ప్రపంచ స్థాయి విద్యను కోరుకునే భారతీయ విద్యార్థులకు ఇది గేమ్-ఛేంజర్. అయితే, విద్య పరిరక్షణ నేతలు, విమర్శకులు సంభావ్య ప్రమాదాల గురించి హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు ₹10,000%-₹%50,000తో పోలిస్తే సంవత్సరానికి ₹10 లక్షల నుంచి ₹50 లక్షల వరకు అంచనా వేయబడిన అధిక ట్యూషన్ ఫీజులు సంపన్న విద్యార్థులకు ప్రాప్యతను పరిమితం చేస్తాయి, ప్రాథమిక ఉన్నత విద్యను పొందేందుకు చాలా మంది కష్టపడుతున్న దేశంలో అసమానతలను తీవ్రతరం చేస్తాయి. స్కాలర్‌షిప్‌లు లేదా నిశ్చయాత్మక చర్యలు లేకుండా, వరుసగా 25.9%, 21.2% నమోదు రేట్లు కలిగిన షెడ్యూల్డ్ కులాలు, తెగలు వంటి అట్టడుగు వర్గాలు ఉన్నత విద్యకు దూరం అవుతారు. వాణిజ్యీకరణ గురించి కూడా ఆందోళనలు ఉన్నాయి. వీసా పరిమితుల కారణంగా యూకే ఆస్ట్రేలియా వంటి దేశాలలో తగ్గుతున్న నమోదులను ఎదుర్కొంటున్న అనేక విదేశీ విశ్వవిద్యాలయాలు, వ్యాపారం, స్టెమ్ వంటి అధిక డిమాండ్ ఉన్న రంగాలపై దృష్టి సారించి, విద్యా నైపుణ్యం కంటే లాభానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రమాదం ఏమిటంటే విద్య ప్రజా ప్రయోజనం కాకుండా ఒక వస్తువుగా మారుతుంది. ప్రభుత్వ సంస్థలు కూడా ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి, విదేశీ క్యాంపస్‌లలో మెరుగైన జీతం ద్వారా అగ్రశ్రేణి అధ్యాపకులు ఆకర్షించబడవచ్చు, కొరతను పెంచుతాయి. విదేశీ విశ్వవిద్యాలయాల బ్రాండ్ విలువ తో పోటీ పడటానికి భారతీయ ఉన్నత సంస్థలు ఇబ్బంది పడవచ్చు, సమాన విద్యావకాశాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారు. విక్టోరియా విశ్వవిద్యాలయం వంటి అనేక కొత్త విశ్వవిద్యాలయాలు ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానంలో లేవు, ప్రతిష్టాత్మకమైన ఐఐటీ వంటి భారతీయ సంస్థలను అధిగమించగల సామర్థ్యంపై సందేహాలను లేవనెత్తుతున్నాయి. భారతదేశంలో విదేశీ క్యాంపస్‌లకు ప్రాధాన్యత విదేశాలలో, ముఖ్యంగా ఇతర దేశాల కంటే భారతదేశం నుండి ఎక్కువ మంది అంతర్జాతీయ విద్యార్థులను కలిగి ఉన్న అమెరికాలో పెరుగుతున్న అనిశ్చితులతో సమానంగా ఉంది. ట్రంప్ పరిపాలన ఇటీవల విధాన మార్పులు, విద్యార్థుల వీసా నియామకాలపై విరామం అలాగే సోషల్ మీడియా పరిశీలన పెరగడం తో సహా, విద్యార్థులు గందరగోళంలో ఉన్నాయి. ఇప్పటి పరిస్థితి భారతీయ విద్యార్థులకు భయానకంగా ఒత్తిడితో కూడుకున్నది, వీసా ఆలస్యం స్కాలర్‌షిప్‌లు లేకపోవడం, గందరగోళ విద్యా ప్రణాళికలను అనిశ్చితిని హైలైట్ చేస్తుంది. విదేశాలలో ఈ సవాళ్లు భారతదేశంలోని విదేశీ క్యాంపస్‌లు దేశీయంగా ప్రతిభను అలాగే వనరులను నిలుపుకునే సామర్థ్యాన్ని నొక్కి చెబుతున్నాయి. అయితే, భారతదేశంలో 40 మిలియన్ల ఉన్నత విద్య విద్యార్థులు కొంత భాగాన్ని మాత్రమే అందించే వాటి పరిమితి స్థాయి వాటి ప్రభావాన్ని పరిమితం చేయవచ్చు. భారతదేశంలో విదేశీ విశ్వవిద్యాలయాల విజయం వ్యూహాత్మక నియంత్రణపై ఆధారపడి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. నష్టాలను తగ్గించడానికి, ప్రభుత్వం అవసరాల ఆధారిత స్కాలర్‌షిప్‌లను అమలు చేయాలి, పెరిగిన నిధులతో ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయాలి, ఉన్నత స్థాయి విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యా అంతరాలను పరిష్కరించడం కూడా చాలా కీలకం. విదేశీ విశ్వవిద్యాలయాల ప్రవేశం అంతర్గతంగా ముప్పు కాదు కానీ జాగ్రత్తగా పర్యవేక్షణ అవసరం. "సరైన విధానాలతో, ఇది భారతీయ ఉన్నత విద్యను ప్రపంచ కేంద్రంగా మార్చగలదు."

భారతదేశం ఈ విద్యాపరమైన కూడలిలో ఉన్నందున, రాబోయే సంవత్సరాలు భవిష్యత్తును నిర్ణయిస్తాయి

# బిజినెస్

## 550 కోట్ల ఐపీవోకి ఏరోప్లేన్ దాఖలు

బాస్మతి బియ్యం మరియు ఎఫ్ఎంసీజీ రంగాల్లో ప్రఖ్యాతి పొందిన అమీర్‌చంద్ జగదీష్ కుమార్ (ఎక్స్‌పోర్ట్స్) లిమిటెడ్, "ఏరోప్లేన్" బ్రాండ్ పేరుతో ప్రసిద్ధి పొందిన ఈ సంస్థ, రూ. 550 కోట్ల విలువ గల ఐపీవో కోసం సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను సమర్పించింది. ఈ ఇష్యూలో మొత్తం తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నారు. ఇందులో రూ. 500 కోట్లు నిర్వహణ మూలధన అవసరాలకు వినియోగించనుండగా, మిగతా మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగిస్తారు.
ఈ సంస్థకు బాస్మతి బియ్యం రంగంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉండగా, %జూా=జు% నివేదిక ప్రకారం ఆదాయపరంగా దేశంలో మూడో స్థానంలో నిలిచింది. కంపెనీ 'ఏరోప్లేన్' బ్రాండ్‌తో పాటు, 40కి పైగా సబ్‌బ్రాండ్ల ద్వారా ఆటా, మైదా, ఉప్పు వంటి ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులను విక్రయిస్తోంది. దేశవ్యాప్తంగా 70 ట్రేడ్‌మార్క్‌లు, అంతర్జాతీయంగా 30 ట్రేడ్‌మార్క్‌లు కలిగి ఉన్న కంపెనీ, ప్రస్తుతం భారతదేశం, యూరప్, ఆసియా, ఆఫ్రికా మార్కెట్లలో కార్యకలాపాలు విస్తరిస్తోంది. %వీఖ% గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్, కేఫిన్ టెక్నాలజీస్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నారు. ఈ ఐపీవో ద్వారా అమీర్‌చంద్ జగదీష్ కుమార్ (ఎక్స్‌పోర్ట్స్) లిమిటెడ్ తమ వ్యాపార విస్తరణకు బలమైన ఆర్థిక ఆధారాన్ని ఏర్పరచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. బాస్మతి బియ్యం రంగంలో ప్రాసెసింగ్ నుంచి ఎగుమతి వరకు సమగ్ర సేవలను అందిస్తూ, కంపెనీ ఇప్పటికే దేశీయ మార్కెట్‌తో పాటు యూరప్, ఆసియా, ఆఫ్రికా దేశాల్లో తన ఉనికిని ప్రదర్శించింది.




తాజాగా ఎఫ్ఎంసీజీ విభాగంలో ప్రవేశంతో వినియోగదారుల అవసరాలను తీర్చడంలో వైవిధ్యం చూపుతోంది. 'ఏరోప్లేన్' బ్రాండ్ నాణ్యతపై ఉన్న నమ్మకంతో, ఈ ఐపీవో కంపెనీకి పెట్టుబడిదారుల మద్దతును సమీకరించే అవకాశం కల్పించనుంది.

### ఎన్ఆర్ఐల కోసం యుపీఐ సేవలు ప్రారంభించిన ఐడీఎఫ్‌సీ ఫస్ట్

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తన ఎన్ఆర్ఐ కస్టమర్ల కోసం యుపీఐ సేవలను ప్రారంభించింది, తద్వారా వారు 12 దేశాల్లో తమ అంతర్జాతీయ మొబైల్ నంబర్లను ఉపయోగించి భారతదేశంలో రియల్ టైమ్ లో రూపాయలలో లావాదేవీలు చేయవచ్చు. సిమ్ అవసరం లేకుండా, క్యూఆర్ కోడ్‌లు, యుపీఐ ఐడీలు లేదా మొబైల్ నంబర్ల ద్వారా చెల్లింపులు చేయడం వీలవుతోంది. సున్నా లావాదేవీ రుసుములు, అధిక భద్రతా ప్రమాణాలు ఈ సేవ యొక్క ప్రధాన లాభాలు. ఈ సేవల ద్వారా విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు కూడా దేశీయ కస్టమర్లలాగే సులభంగా, సురక్షితంగా చెల్లింపులు చేయగలుగుతారు.

### ఆంధ్రాలో 5, దేశవ్యాప్తంగా 18 శాఖలు

బంధన్ బ్యాంక్ ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం, కాకినాడ, తూర్పు గోదావరి, కోనసీమ జిల్లాల్లో కొత్తగా అయిదు శాఖలను ప్రారంభించింది. దీనితో రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకింగ్ ఔట్‌లెట్ల సంఖ్య 174కి చేరింది. అంతేకాకుండా, జార్ఖండ్‌లో 7, ఒడిశా మరియు బీహార్‌లో చెరి 3 శాఖలు ప్రారంభించి మొత్తం 18 కొత్త శాఖలతో నాలుగు రాష్ట్రాల్లో విస్తరణ చేపట్టింది. ఈ విస్తరణతో సెమీ-అర్బన్ ప్రాంతాల్లో నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఉంది.
బ్యాంక్ ఎండీ %డ% సీఈవో పార్థ ప్రతిమ్ సేన్‌గుప్తా మాట్లాడుతూ, మారుతున్న కస్టమర్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విస్తరణ జరుపుతున్నామని, వినూత్నమైన బ్యాంకింగ్ సొల్యూషన్లను అందించేందుకు బ్యాంక్ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రస్తుతం బంధన్ బ్యాంక్ దేశవ్యాప్తంగా 6,300 ఔట్‌లెట్లతో 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తోంది.

### అబాట్-ఎంఎస్‌డీ భాగస్వామ్యం డయాబెటిస్ చికిత్సలో

భారతదేశంలో డయాబెటిస్ నియంత్రణను మెరుగుపరచడంలో భాగంగా, అబాట్ మరియు ఎంఎస్‌డీ ఫార్మాస్యూటికల్స్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ ఒప్పందం ప్రకారం, అబాట్ భారతదేశంలో ఎంఎస్‌డీకి చెందిన సిటాగ్లిప్టిన్, సిటాగ్లిప్టిన్/మెట్‌ఫార్మిన్ మరియు సిటాగ్లిప్టిన్ ఎక్స్‌టెండెడ్ రిలీజ్ వంటి ఓరల్ యాంటీ-డయాబెటిక్ మందులను పంపిణీ చేస్తుంది. జానువియా, జానుమెట్, జానుమెట్ %శ=% బ్రాండ్లుగా అందుబాటులో ఉన్న ఈ మందులు, డయాబెటిస్ నియంత్రణలో విశేష స్థానం సంపాదించాయి. దేశవ్యాప్తంగా 101 మిలియన్ల మందికి పైగా డయాబెటిస్ రోగులుండటం నేపథ్యంలో, ఈ భాగస్వామ్యం ద్వారా రోగులకు మరింత విస్తృతమైన ప్రాప్యత లభించనుంది. అబాట్ డయాబెటిస్ చికిత్సలో పరీక్షలు, గ్లూకోజ్ మానిటరింగ్, పోషకాహారం, ఔషధాలు వంటి విభిన్న పరిష్కారాలను అందిస్తుండగా, ఎంఎస్‌డీ 17 ఏళ్లుగా భారతదేశంలో డయాబెటిక్ మందుల ప్రాభవాన్ని నిలబెట్టుకుంటోంది.

### హైదరాబాద్, బెంగళూరులో శ్రీలంక ఎంఐసిఇ రోడ్‌షోలు



చెన్నైలోని డిప్యూటీ హైకమిషన్ మద్దతుతో శ్రీలంక కన్వెన్షన్ బ్యూరో జూలై 1న హైదరాబాద్‌లో మరియు జూలై 3, 2025న బెంగళూరులో రెండు ఎంఐసిఇ (సమావేశాలు, ప్రోత్సాహకాలు, సమావేశాలు, ప్రదర్శనలు) రోడ్‌షోలను నిర్వహిస్తుంది. భారత ప్రయాణికులకు శ్రీలంకను ప్రధాన ఎంఐసిఇ గమ్యస్థానంగా ప్రోత్సహించే లక్ష్యంతో, ఈ కార్యక్రమాలలో 20 మంది సభ్యుల శ్రీలంక టూర్ ఆపరేటర్లు మరియు హోటళ్ల ప్రతినిధి బృందం, సాంస్కృతిక ప్రదర్శనలు మరియు బి2బినెట్‌వర్కింగ్ అవకాశాలు ఉంటాయి. పర్యాటకుల రాకలో భారతదేశం 20% వాటా కలిగి ఉండటంతో, ఈ చొరవ పర్యాటక సంబంధాలను బలోపేతం చేస్తుంది మరియు సెప్టెంబర్ 2025లో జరగనున్న శ్రీలంక ఎంఐసిఇఎక్స్‌పోకు ఊపునిస్తుంది.

### వడ్డీ రేటు తగ్గుతుండగా మనీ మార్కెట్ ఫండ్లకు డిమాండ్



వడ్డీ రేట్లు తగ్గుతున్న నేపథ్యంలో, తక్కువకాలం, అధిక నాణ్యత గల పెట్టుబడులకు ప్రాధాన్యత ఇస్తున్న పెట్టుబడిదారులకు మనీ మార్కెట్ ఫండ్లు ఆకర్షణీయంగా మారుతున్నాయని టాటా అసెట్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. రెపో రేటు కంటే ఎక్కువ వడ్డీ పొందే వీలుతో పాటు ద్రవ్యత, భద్రతను కూడా అందిస్తాయి. ట్రెజరీ బిల్లులు, వాణిజ్య పత్రాలు, డిపాజిట్ సర్టిఫికెట్లు వంటి సాధనాల్లో ఈ ఫండ్లు పెట్టుబడులు పెడతాయి. ఏప్రిల్%-%మే 2025లో రూ. 42,730 కోట్ల నగదు ప్రవాహం రాగా, హైదరాబాద్ ఒంటరిగానుంచే టాటా ఫండ్‌కు రూ. 671.2 కోట్ల లోపలికి ప్రవాహంనమోదైంది. ఇది టాటా మనీ మార్కెట్ ఫండ్ ఆస్తులను రూ. 30,000 కోట్ల మైలురాయికి చేర్చింది.

### వాట్సాప్ అప్‌డేట్స్ ట్యాబ్‌కు కొత్త ఫీచర్లు




వాట్సాప్ తాజా అప్‌డేట్‌లో భాగంగా, అప్‌డేట్స్ ట్యాబ్‌ను మరింత సమర్థవంతంగా మార్చేలా కొత్త ఫీచర్లను పరిచయం చేసింది. ఇందులో చానెల్ సబ్‌స్క్రిప్షన్‌లు, ప్రమోట్ చేయబడిన ఛానెల్‌లు, స్టేటస్ ప్రకటనలు లాంటి అవకాశాలు ఉన్నాయి. ఇవి వాడకరులకు కొత్త వ్యాపారాలు, ఛానెల్‌లు కనుగొనడంలో తోడ్పడతాయి. ఈ ప్రకటనలు పూర్తిగా గోప్యతకు ప్రాధాన్యత ఇస్తూ రూపొందించబడ్డాయి. వ్యక్తిగత చాట్‌లకు ఎలాంటి అంతరాయం కలగకుండా, వ్యాపారాలు అభివృద్ధి చెందేలా ఈ ఫీచర్లు సహకరిస్తాయి.
ఈ ఫీచర్లతో వాట్సాప్‌లో నిర్వాహకులు, సంస్థలు, వ్యాపారాలు తమ కంటెంట్‌ను మరింత మందికి చేరవేయగలుగుతారు. అప్‌డేట్స్ ట్యాబ్‌లో ప్రత్యేకంగా నిలిపిన వీటితో, వినియోగదారులు తమకు అవసరమైన సమాచారం, ఆఫర్లు, సేవలను సులభంగా చేరుకోవచ్చు. అంతేగాక, చానెల్‌లకు నెలవారీ సబ్‌స్క్రిప్షన్ ద్వారా ఆదాయం పొందే అవకాశాన్ని కూడా నిర్వాహకులు పొందనున్నారు. వినియోగదారుల గోప్యతకు ఏ మాత్రం భంగం కలగకుండా, వ్యాపారాలను అభివృద్ధి చేసే దీన్ని ఒక సమతుల్య వ్యూహంగా వాట్సాప్ రూపొందించింది.

### పీఎన్‌బీ మెట్‌లైఫ్ రికార్డు బోనస్ ప్రకటన

ఈ రికార్డు స్థాయి బోనస్ ప్రకటణతో, పీఎన్‌బీ మెట్‌లైఫ్ భారత జీవిత బీమా రంగంలో తన దృఢతను మరియు నాణ్యతపై కట్టుబాటును మరోసారి నిరూపించింది. ఈ నిర్ణయం, పాలసీదారులకు స్థిరమైన మరియు నమ్మదగిన రాబడి కల్పించడంలో సంస్థ తీసుకున్న నిష్ఠకు చిహ్నంగా నిలుస్తుంది. వృద్ధి, రిస్క్ మేనేజ్‌మెంట్, మరియు వినియోగదారుల కేంద్రిత వ్యూహాల పరంగా, పీఎన్‌బీ మెట్‌లైఫ్ చూపుతున్న సామర్థ్యం భవిష్యత్తులో మరింత పాలసీదారులను ఆకర్షించే అవకాశాన్ని కలిగిస్తుంది. ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేస్తోంది.

## మళ్లీ 25,500 దిగువకు నిఫ్టీ వరుస లాభాలకు బ్రేక్..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ మదుపర్ల కొనుగోళ్ల మద్దతు కొనసాగుతున్నప్పటికీ.. ఫైనాన్షియల్, ఆటోమొబైల్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, రిలయన్స్ షేర్లు సూచీలను కిందకు లాగాయి. దీంతో నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఓ దశలో 500 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 25,550 దిగువకు చేరింది.
సెన్సెక్స్ ఉదయం 84,027.33 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,058.90) ఫ్లాట్‌గా ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 83,482.13-84,099.53 మధ్య చలించిన సూచీ.. చివరికి 452.44 పాయింట్ల నష్టంతో 83,606.46 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 120.75 పాయింట్ల నష్టంతో 25,517.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.74గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, మారుతీ సుజుకీ, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ట్రెంట్, ఎస్‌బీఐ, బీఈఎల్, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 67.58 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3299 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## భారతదేశంలో 5 కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలను ప్రారంభించిన అమెజాన్



2025 ప్రైమ్ డేకు ముందు, అమెజాన్ ఇండియా ఢిల్లీ ఎన్‌సిఆర్, రాజ్‌పురా, ఇండోర్, కొచ్చి మరియు భువనేశ్వర్‌లలో తన కార్యకలాపాల నెట్‌వర్క్‌కు ఐదు కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలను (ఎఫ్‌సిలు) జోడించింది. ఇది ఇండోర్, కొచ్చి, రాజ్‌పురా మరియు భువనేశ్వర్‌లలో కంపెనీ యొక్క మొదటి ఎఫ్‌సిఉనికిని సూచిస్తుంది. లాజిస్టిక్స్ భాగస్వాములచే నిర్వహించబడుతున్న ఈ కేంద్రాలు 1.8 మిలియన్ క్యూబిక్ అడుగుల నిల్వను జోడిస్తాయి - ఇవి 10 క్రికెట్ మైదానాలకు సమానం - మరియు డెలివరీలను వేగవంతం చేయడం మరియు వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ విస్తరణ అమెజాన్ తన పాన్-ఇండియా లాజిస్టిక్స్ మరియు ఆపరేషన్స్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఇటీవల ప్రకటించిన ₹2,000 కోట్ల పెట్టుబడిలో భాగం.
అదనంగా, ప్రైమ్ డే 2025 జూలై 12%-%14 వరకు భారతదేశంలో మూడు రోజుల ఈవెంట్‌గా మొదటిసారిగా నడుస్తుందని అమెజాన్ ధృవీకరించింది, ప్రైమ్ సభ్యులకు ప్రత్యేకమైన డీల్స్, పొదుపులు, కొత్త లాంచ్‌లు మరియు వినోదాన్ని అందిస్తోంది. వేగవంతమైన డెలివరీలు, ఐసిఐసిఐ మరియు ఎస్ బిఐకార్డులతో గణనీయమైన తగ్గింపులు మరియు 400 కి పైగా అగ్ర భారతీయ మరియు ప్రపంచ బ్రాండ్ల నుండి లాంచ్‌లను ముందస్తుగా యాక్సెస్ చేయడం ద్వారా వినియోగదారులు ప్రయోజనం పొందవచ్చు. 2024 లో మాత్రమే, అమెజాన్ అదే రోజు లేదా మరుసటి రోజు సేవతో 41 కోట్లకు పైగా వస్తువులను డెలివరీ చేసింది, ప్రైమ్ వినియోగదారులకు డెలివరీలపై ₹3,300 కంటే ఎక్కువ ఆదా చేసింది - ఇది వార్షిక ప్రైమ్ సభ్యత్వ ఖర్చు కంటే రెండింతలు ఎక్కువ.

## జునిపర్ గ్రీన్ రూ. 3,000 కోట్ల ఐపీవో



పునరుత్పాదక విద్యుత్ రంగంలో విశేష ప్రావీణ్యం కలిగిన జునిపర్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ తమ రూ. 3,000 కోట్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌కు సంబంధించి సెబీకి డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసింది. ఈ ఐపీవో పూర్తిగా తాజా షేర్ల జారీ రూపంలో ఉండగా, పొందే నిధుల్లో ప్రధానంగా రూ. 2,250 కోట్లను రుణాల చెల్లింపునకు వినియోగించనున్నారు. మిగిలిన నిధులు కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించనున్నారు. కంపెనీకి ఇప్పటికే అనుబంధ సంస్థలుగా పలు యూనిట్లు ఉన్నాయి.
2024 చివరికి కంపెనీ దేశంలో టాప్ 10 స్వతంత్ర పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిదారుల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. 2020లో ప్రారంభించిన తొలి ప్రాజెక్టుతో మొదలై, 2025 మే 31 నాటికి 7,898 మెగావాట్ల సామర్థ్యాన్ని సాధించింది. సౌర, పవన, %ఖీణ=జు% వంటి ఆధునిక పరిజ్ఞానాలతో విద్యుత్ ఉత్పత్తిలో ముందుంది. కంపెనీ షేర్లు బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో లిస్టయ్యేందుకు సిద్ధంగా ఉండగా, ఐసీఐసీఐ, హెచ్ఎస్‌బీసీ, జేఎం ఫైనాన్షియల్, కోటక్ మేనేజింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## సామ్‌సంగ్ ఫోల్డబుల్స్ ముందస్తు నమోదు ప్రారంభం




సామ్‌సంగ్ కంపెనీ తమ భావితరపు ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను జూలై 9న న్యూయార్క్‌లో విడుదల చేయనున్నట్టు ప్రకటించింది. ఈ డివైస్‌లు గెలాక్సీ ఏఐ శక్తితో, ఆధునిక హార్డ్‌వేర్ మద్దతుతో లభించనున్నాయి. భారత వినియోగదారుల కోసం కంపెనీ ముందస్తు రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించింది, ఇందులో భాగంగా రూ. 2000 టోకెన్ చెల్లించి డివైస్‌ను రిజర్వ్ చేసుకోవచ్చు. రిజిస్టర్ అయ్యేనవారు రూ. 5999 విలువైన ప్రయోజనాలను పొందడమే కాక, ముందస్తు డెలివరీకి అర్హులవుతారు.
ఈ ఫోన్‌లను Samsung.com, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, సామ్‌సంగ్ స్టోర్స్ సహా అన్ని ప్రముఖ రిటైల్ అవుట్‌లెట్‌లలో ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. మెరుగైన కెమెరా పనితీరు, స్పష్టత, కనెక్టివిటీ ఫీచర్లు కలిగిన ఈ కొత్త ఫోల్డబుల్స్ వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయి. గెలాక్సీ ఏఐ పరికరాలు, వినియోగదారుల అనుభవాన్ని మించిన స్థాయిలో తీర్చాలని లక్ష్యంగా పనిచేస్తున్నాయి.

## ఎయు బ్యాంక్-ఎల్ఐసి భాగస్వామ్యంతో జీవిత బీమా విస్తరణ

భారతదేశపు అతిపెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అయిన ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, జీవిత బీమా సంస్థ ఎల్ఐసితో వ్యూహాత్మకంగా చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యం ద్వారా టర్మ్ పాలసీలు, పెన్షన్, యాన్యుటీ, మరియు పిల్లల ప్లాన్లను కలిగి ఉన్న ఎల్ఐసి ఉత్పత్తులను ఎయు బ్యాంక్ దేశవ్యాప్తంగా 2,456ం టచ్‌పాయింట్‌ల ద్వారా అందించనుంది. ఈ ఒప్పందం "2047 నాటికి అందరికీ బీమా" లక్ష్యానికి తోడ్పడుతుంది.
ఈ కలయికతో గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో బీమా విస్తరణకు గణనీయంగా దోహదపడనుంది. ఎయు ఎస్ఎఫ్‌బీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ టిబ్రేవాల్ ప్రకారం, ఈ భాగస్వామ్యం ప్రజలకు సమగ్ర బ్యాంకింగ్, రక్షణ, పదవీవిరమణ సేవలను అందించడానికి దోహదపడుతుంది. మరోవైపు, ఎల్ఐసికి ఇది నూతన ప్రాప్తి విస్తరణ అవకాశాన్ని కలిగించనుంది.

## కెఎల్‌హెచ్ అజీజ్‌నగర్‌కు ఐఐటీ-ఎం నుంచి డ్యూయల్



కెఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్‌కు జూన్ 2025లో ఐఐటీ మద్రాస్‌లో జరిగిన పిఎఐఎల్ లు వార్షిక వేడుకలో రెండు ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయి. "అవుట్‌స్టాండింగ్ పార్ట్‌నర్ ఇనిస్టిట్యూట్ అవార్డు" మరియు "ఇన్నోవా ప్రీఫైనల్స్‌కు బెస్ట్ హోస్టింగ్ ఇనిస్టిట్యూట్ అవార్డు"లను డైరెక్టర్ డాక్టర్ కే. సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్నారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. రామకృష్ణ మాట్లాడుతూ, ఐఓటీ ఆధారిత స్మార్ట్ బిన్‌లతో నగర వ్యర్థ నిర్వహణపై రూపొందించిన విద్యార్థుల ప్రాజెక్ట్‌కు ప్రత్యేక ప్రశంసలు లభించాయని చెప్పారు. కెఎల్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఎర్. కోనేరు లక్ష్మణ్ హవీష్ మాట్లాడుతూ, "ఈ గౌరవం మాకు గర్వకారణంగా ఉంది. ఇది మేధోసమితి, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల చొరవ ఫలితం" అన్నారు. వచ్చే రోజుల్లో ఆవిష్కరణ, స్టార్టప్ అభివృద్ధిని మరింతగా విస్తరించేందుకు క్యాంపస్ ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది.

## డైసన్ అధ్యయనంతో తడి శుభ్రతపై కొత్త వెలుగులు




డైసన్ ప్రకటించిన తొలి గ్లోబల్ వెట్ క్లీనింగ్ స్టడీ ప్రకారం, భారతీయులు ఇంటిని తరచూ తుడిచినా, వారి ఉపయోగిస్తున్న పరికరాలు, పద్ధతులు ఇంటిని తక్కువ పరిశుభ్రంగా మార్చుతున్నాయి. దేశంలో 94.5% మంది టైల్స్, రాయి, కలప వంటి కఠిన ఫ్లోర్లను ఉపయోగిస్తున్నారు. కానీ, పాత పద్ధతులైన మాప్‌లు, బకెట్లు, తడి వస్త్రాలు ధూళిని తొలగించకుండా వ్యాపించేలా చేస్తున్నాయి. రోజూ వెట్ క్లీనింగ్ చేసే అలవాటు ఉన్నప్పటికీ, 75% మంది ప్రజలు ఒక్కోసారి గంటకు పైగా సమయం వెచ్చిస్తున్నారని అధ్యయనం తెలియజేసింది.
శుభ్రతపై ఆసక్తి ఉన్నప్పటికీ, ఆధునిక వెట్ క్లీనింగ్ పరికరాలపై అవగాహన తక్కువగానే ఉంది. 62% మంది తడి కార్యాచరణతో కూడిన వాక్యూమ్ క్లీనర్‌లు ఫ్లోర్లను శుభ్రపరచడంలో ఉత్తమ పరిష్కారమని నమ్ముతున్నారు. అయినా వినియోగం తక్కువగా ఉంది. భారతీయ వినియోగదారులు మన్నిక, సులభ నిర్వహణ, అప్రయత్న శుభ్రత, మొండి మరకలను ఎదుర్కొనగల సామర్థ్యం ఉన్న పరికరాలను కోరుతున్నారు. పాత పద్ధతులు సమయం తీసుకోవడంతో, డ్రై%-%వెట్ క్లీనింగ్ కలిపిన పరిష్కారంపై దృష్టి పెరుగుతోంది.
ఈ నేపథ్యంలో డైసన్ తన తొలి వెట్ ఫ్లోర్ క్లీనర్ "డైసన్ వాష్‌జి1"ను ప్రవేశపెట్టింది. ఇది తడి, పొడి చెత్తను ఒకేసారి శుభ్రపరచేలా రూపొందించబడింది. రెండు కౌంటర్ రొటేటింగ్ మైక్రోఫైబర్ రోలర్ల సాయంతో వేగంగా, లోతుగా శుభ్రతను అందిస్తుంది. ఇది సంప్రదాయ మాపింగ్ కంటే 80% వేగంగా ఫ్లోర్‌లను ఆరబెట్టగలదు. అధునాతన శుభ్రత, తక్కువ సమయంలో శుభ్రతను కోరుకునే భారతీయులకు ఇది సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది.

### శామ్సంగ్ తో కలిసి బెంగళూరులో వోడాఫోన్ ఐడియా 5జిసేవలు

వోడాఫోన్ ఐడియా (విఐ) తన 5జి సేవలను బెంగళూరులో వాణిజ్యపరంగా ప్రారంభించింది, శామ్సంగ్ ఎలక్ట్రానిక్స్ సహకారంతో చండీగఢ్ మరియు పాట్నాలో దాని మునుపటి విస్తరణలను విస్తరించింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో విఐ యొక్క ప్రస్తుత 2జి మరియు 4జి నెట్‌వర్క్‌లను ఆధునీకరించడం, అదే సమయంలో శామ్సంగ్యొక్క శక్తి-సమర్థవంతమైన మరియు అధిక-పనితీరు గల 5జి పరిష్కారాలను అమలు చేయడం, ఇందులో మాసివ్ మిమోరేడియోలు మరియు వర్చువలైజ్డ్ రాన్మరియు బేస్ స్టేషన్ కంట్రోలర్‌లు ఉన్నాయి. వర్చువలైజేషన్ విధానం నెట్‌వర్క్ సామర్థ్యాన్ని పెంచుతుంది, ఖర్చులను తగ్గిస్తుంది మరియు స్కేలబిలిటీని మెరుగుపరుస్తుంది. విఐ యొక్కసిటిఓ జగ్బీర్ సింగ్ ఉన్నతమైన మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ అనుభవాలను అందించే లక్ష్యాన్ని నొక్కిచెప్పగా, శామ్సంగ్నెట్‌వర్క్స్ ప్రెసిడెంట్ వూజున్ కిమ్ భారతదేశం యొక్క డిజిటల్ పరివర్తనకు శక్తినివ్వడానికి కంపెనీ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

## ఒప్పో కె 13 ఎక్స్: మన్నికైన లక్షణాలు




న్యూఢిల్లీ: ఒప్పో తన కె సిరీస్ లైనప్‌లో సరికొత్తగా చేర్చబడిన ఒప్పో కె 13 ఎక్స్ 5జిని పరిచయం చేయడానికి సిద్ధంగా ఉంది. స్థితిస్థాపకత మరియు పనితీరును సమానంగా కోరుకునే వినియోగదారుల కోసం రూపొందించబడిన కె 13 ఎక్స్, భారతదేశ పోటీ మధ్య-శ్రేణి స్మార్ట్‌ఫోన్ విభాగానికి మన్నిక-మొదటి విధానాన్ని తీసుకువస్తుంది. నేటి యువత యొక్క డైనమిక్ అవసరాలకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడిన కె 13 ఎక్స్, సాధారణానికి మించిన పరికరాలను రూపొందించడంలో ఒప్పో యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది - నమ్మదగిన పనితీరు, శాశ్వత నిర్మాణ నాణ్యత మరియు సున్నితమైన రోజువారీ కార్యాచరణను అందిస్తుంది. దాని ప్రధాన భాగంలో మన్నికతో, ఒప్పో కె 13 ఎక్స్ భారతీయ వినియోగదారుల కోసం రూపొందించిన విలువ-ఆధారిత ఆవిష్కరణలను అందించే బ్రాండ్ యొక్క వారసత్వాన్ని కొనసాగిస్తుంది. స్మార్ట్‌ఫోన్ బలం, డిజైన్ మరియు ఆచరణాత్మకతను సజావుగా సమతుల్యం చేయడానికి రూపొందించబడింది - వినియోగదారులు ప్రతిరోజూ మరిన్ని చేయడానికి అధికారం ఇస్తుంది.

### విస్తరణ కోసం గ్లోబల్ టెక్ లీడర్లు ఉర్సాక్లస్టర్స్‌లో చేరారు




భారతదేశంలో అగ్రగామి ఏఐ మౌలిక సదుపాయాల వేదిక అయిన ఉర్సాక్లస్టర్స్, భారతదేశం అంతటా దాని నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి మరియు ఏఐ డేటా సెంటర్ విస్తరణను వేగవంతం చేయడానికి ఎన్విడియా, ఒరాకిల్ మరియు ఆర్ఎస్ఏ నుండి పరిశ్రమ అనుభవజ్ఞులను చేర్చుకుంది. చీఫ్ రెవెన్యూ ఆఫీసర్‌గా ఎరిక్ వార్నర్ మరియు ఎన్విడియా పూర్వ విద్యార్థులు అలెక్స్ త్సాడో మరియు కీత్ డైన్స్ వంటి నియామకాలతో, కంపెనీ అధిక-పనితీరు గల కంప్యూట్ మౌలిక సదుపాయాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. వారి నైపుణ్యం ఎన్విడియా డిజిఎక్స్-సర్టిఫైడ్ సౌకర్యాల విస్తరణకు మద్దతు ఇస్తుంది మరియు హైపర్‌స్కేలర్లు మరియు ఎంటర్‌ప్రైజెస్‌లతో భాగస్వామ్యాలను మరింతగా పెంచుతుంది. భారతదేశం యొక్క డేటా సెంటర్ మార్కెట్ వేగవంతం కావడంతో, ఉర్సాక్లస్టర్స్ సురక్షితమైన భూమి, వ్యూహాత్మక విద్యుత్ ఒప్పందాలు మరియు ముందస్తుగా ఆమోదించబడిన అనుమతులతో ప్రత్యేకంగా స్థానం పొందింది - భారతదేశం యొక్క ఏఐ-ఆధారిత డిజిటల్ భవిష్యత్తుకు పునాది వేస్తుంది.

### సింక్రొనీ ఇండియా 2025లో రెండవ ఉత్తమ పని ప్రదేశంగా ర్యాంక్ పొందింది




గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా ద్వారా భారతదేశంలో పని చేయడానికి ఉత్తమ కంపెనీలలో సింక్రొనీ ఇండియా 2వ స్థానంలో నిలిచింది, ఆవిష్కరణ, వశ్యత మరియు ఉద్యోగుల శ్రేయస్సు పట్ల దాని నిబద్ధతను గుర్తించింది. 5,600 కంటే ఎక్కువ మంది ఉద్యోగులతో, సింక్రొనీ హ్యాకథాన్‌లు, స్కిల్లింగ్ బూట్‌క్యాంప్‌లు మరియు సౌకర్యవంతమైన పని నమూనాల వంటి చొరవల ద్వారా వృద్ధి మరియు సాధికారత సంస్కృతిని ప్రోత్సహిస్తూ, గ్లోబల్ డెలివరీ పవర్‌హౌస్‌గా అభివృద్ధి చెందింది. దాని ప్రగతిశీల శ్రేయస్సు ప్రయోజనాలు మరియు పారదర్శక నాయకత్వ పద్ధతులు దాని ప్రజల-ముందు విధానాన్ని మరింత బలోపేతం చేస్తాయి. ఈ గుర్తింపు కార్యాలయ సంస్కృతిని పునర్నిర్వచించడం మరియు పని యొక్క భవిష్యత్తును నిర్మించడానికి ఉద్యోగులను శక్తివంతం చేయడం అనే సింక్రొనీ యొక్క కొనసాగుతున్న లక్ష్యాన్ని ధృవీకరిస్తుంది.

### ఫోన్‌పే, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్




ఫోన్‌పే తన మొట్టమొదటి కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్‌ను విడుదల చేయడానికి హెచ్‌డిఎఫ్‌సిబ్యాంక్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది, 'అల్టిమో' మరియు 'యుఎన్‌ఓ' వేరియంట్‌లలో 'ఫోన్‌పే, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ రుపేక్రెడిట్ కార్డ్'ను పరిచయం చేసింది. ఈ కార్డ్ హెచ్‌డిఎఫ్‌సిబ్యాంక్ యొక్క విశ్వసనీయ క్రెడిట్ ఎకోసిస్టమ్‌ను ఫోన్‌పేయొక్క యుపిఐ-ప్రారంభించబడిన డిజిటల్ సౌలభ్యంతో మిళితం చేస్తుంది, రీఛార్జ్‌లు, బిల్లు చెల్లింపులు, ప్రయాణం మరియు పిన్‌కోడ్ కొనుగోళ్లపై వినియోగదారులకు 10% వరకు రివార్డ్ పాయింట్లను అందిస్తుంది. యుపిఐతో అనుసంధానించబడిన ఈ కార్డ్ %ు=% కోడ్‌ల ద్వారా క్రెడిట్ చెల్లింపులను అనుమతిస్తుంది మరియు లాంజ్ యాక్సెస్ మరియు ఆన్‌లైన్ వ్యాపారి రివార్డ్‌ల వంటి ప్రయోజనాలను అందిస్తుంది. అర్హత కలిగిన వినియోగదారుల కోసం దశలవారీగా రోల్‌అవుట్‌లతో పూర్తి డిజిటల్ అప్లికేషన్ ప్రక్రియ ఫోన్‌పే యాప్‌లో అందుబాటులో ఉంది.

## ఫుడ్‌లింక్ ఎఫ్ అండ్ బి ఐపీవోకు సెబీ ఆమోదం




ముంబైకి చెందిన ఫుడ్‌లింక్ ఎఫ్ అండ్ బి హోల్డింగ్స్ తమ ప్రాథమిక షేర్ విక్రయానికి (ఐపీవో) సంబంధించి సెబీకి ముసాయిదా పత్రాలు సమర్పించింది.
ఈ ఐపీవోలో భాగంగా రూ. 160 కోట్ల విలువైన తాజా షేర్లను జారీ చేయనుండగా, ప్రమోటర్లు, ఇతర ఇన్వెస్టర్లు మొత్తం 1.19 కోట్ల షేర్లను విక్రయించనున్నారు. కంపెనీ ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్ కింద రూ. 32 కోట్ల వరకు నిధులు సమీకరించే అవకాశముంది. ఈ నిధులను కొత్త సెంట్రలైజ్డ్ కిచెన్లు, నాలుగు క్యాజువల్ డైనింగ్ రెస్టారెంట్లు స్థాపన, రుణాల చెల్లింపులు, ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది.
ఫుడ్‌లింక్ అనేది అంతర్జాతీయ లగ్జరీ ఫుడ్ సర్వీసుల సంస్థగా ముంబై కేంద్రంగా పనిచేస్తోంది. ఇది క్యాటరింగ్, క్యాజువల్ డైనింగ్, క్లౌడ్ కిచెన్లు, బ్యాంక్వెట్లు వంటి విభాగాల్లో సేవలు అందిస్తోంది. భారత్, యూఏఈల్లో 30 రెస్టారెంట్లు, బ్రాండ్లు కలిగిన సంస్థగా పేరుగాంచిన ఫుడ్‌లింక్, బీఎస్ఈ, ఎన్ఎస్ఈ మార్కెట్లలో లిస్టింగ్ పొందనున్నది. ఈక్విరస్ క్యాపిటల్ మరియు జేఎం ఫైనాన్షియల్ సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా, %వీఖఖీ+% ఇన్‌టైమ్ ఇండియా సంస్థ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్నాయి.



# భారత్-యూఎస్ మధ్య భారీ వాణిజ్య ఒప్పందం

● 8న ఇరుదేశాల నడుమ జరిగే ఛాన్స్! ● జూలై 9తో ముగుస్తున్న ట్రంప్ సుంకాల వాయిదా గడువు

న్యూఢిల్లీః అమెరికా-భారతదేశం మధ్య భారీ వాణిజ్య ఒప్పందం జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రకటన జూలై 8న వెలువడే అవకాశం ఉంది. త్వరలోనే భారత్-అమెరికా మధ్య కీలక ఒప్పందం జరగబోతున్నట్లు ఇప్పటికే ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు జరిగినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన ప్రకటన జూలై 8న వెలువడే ఛాన్సుంది.
రెండోసారి అధికారంలోకి వచ్చాక ట్రంప్.. ఆయా దేశాలపై భారీగా సుంకాలు విధించారు. దీంతో దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. అనంతరం ఏప్రిల్ 2న సుంకాలను మూడు నెలల పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఆ గడువు జూలై 9తో ముగుస్తోంది. ఈ గడువు పొడిగించే అవకాశం లేదని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తేల్చి చెప్పారు. ఇక భారత్-అమెరికా మధ్య వాణిజ్యంపై కీలక ఒప్పందాలు జరిగినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రకటనను జూలై 8న అధికారికంగా ప్రకటించనున్నారు.
అదనపు సుంకాల నుంచి భారత్ మినహాయింపు కోరుతోంది. వస్త్రాలు, రొయ్యలు, రత్నాలు, తోలుపై భారతదేశం ఉపశమనం కోరుతోంది. ఎలక్ట్రిక్ వాహనాలు, వైన్, వ్యవసాయ వస్తువులపై కోతలు విధించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. అయితే తాజాగా ఇరు దేశాల మధ్య చర్చలు సఫలీకృతం అయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వ్యవసాయం, ఆటోమొబైల్స్, పారిశ్రామిక వస్తువులు, శ్రమ-ఇంటెన్సివ్ ఉత్పత్తులు వంటి కీలక రంగాలపై దృష్టి పెట్టినట్లు సమాచారం. భారత్ నుంచి ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలో బృందం వాషింగ్టన్తో కీలక చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.

## చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ కొత్త కూటమి..?

# ఇండియాకు వ్యతిరేకంగా పెద్ద ప్లానింగ్..!

● కొత్త ప్రాంతీయ సంస్థను ఏర్పాటు చేసేందుకు కున్మింగ్‌లో సమావేశం
● ఆర్థిక సంబంధాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని మెరుగు లక్ష్యం



ఢాకాః ఇండియా కీలక సభ్యుడిగా ఉన్న దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం స్థానంలో కొత్త ప్రాంతీయ సంస్థను సృష్టించే ప్రతిపాదనపై పాకిస్తాన్, చైనా, బంగ్లాదేశ్ పనిచేస్తున్నట్లు సమాచారం. ప్రాంతీయ సమైక్యత, కనెక్టివిటీని పెంచే లక్ష్యంతో కొత్త వేదికను ఏర్పాటు చేయడానికి పాకిస్తాన్, చైనా రెండు దేశాలు చర్చలను వేగవంతం చేస్తున్నాయని దౌత్య వర్గాలను ఉటంకిస్తూ పాకిస్తాన్ ఎక్స్ప్రెస్ ట్రిబ్యూన్ నివేదించింది.

**కున్మింగ్ సమావేశం..**
జూన్ 19న కున్మింగ్లో జరిగిన సమావేశంలో ఈ ఆలోచన మరింత రూపుదిద్దుకుంది. ఈ సమావేశంలో బంగ్లాదేశ్తో పాటు పాకిస్తాన్, చైనా పాల్గొన్నాయి. నివేదికల ప్రకారం.. కున్మింగ్ చర్చలు కొత్త ప్రాంతీయ కూటమిని నిర్మించడానికి చైనా, పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాల కొనసాగింపు. ఇటీవలి సంవత్సరాలలో సార్క్ పెద్దగా ప్రభావం చూపని ప్రాంతాలైన ఆర్థిక సంబంధాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రాంతీయ సమన్వయాన్ని చురుకుగా ప్రోత్సహించగల నిర్మాణాన్ని సృష్టించడంపై దృష్టి కేంద్రీకరించబడింది.
ఈ నూతన కూటమిలో చేరడానికి ఆహ్వానాలు శ్రీలంక, మాల్దీవులు, ఆఫ్ఘనిస్తాన్ వంటి ఇతర మాజీ సార్క్ సభ్య దేశాలకు కూడా అందే అవకాశం ఉందని ఎక్స్ప్రెస్ ట్రిబ్యూన్ నివేదించింది. మే నెలలో చైనా, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరిగిన ఇలాంటి త్రైపాక్షిక సమావేశం తర్వాత కున్మింగ్ సమావేశం జరిగింది. ఆ సమావేశం చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ విస్తరణ, తాలిబాన్ పాలిత ఇస్లామిక్ ఎమిరేట్తో సహా ఈ ప్రాంతంలో సహకారాన్ని పెంచే మార్గాల చుట్టూ తిరిగింది. కొత్త ప్రభావవంతమైన ప్రాంతీయ వేదిక కోసం సమయం ఆసన్నమైందని చైనా, పాకిస్తాన్ రెండూ నమ్ముతున్నాయని నివేదికలో పేర్కొన్నారు.
అయితే కున్మింగ్ సమావేశంలో పాల్గొన్నప్పటికీ చైనా, పాకిస్థాన్లతో కొత్త రాజకీయ కూటమిని ఏర్పాటు చేస్తున్నారనే వాదనలను బంగ్లాదేశ్ అధికారికంగా తోసిపుచ్చింది. ఈ సమావేశం రాజకీయ స్వభావం కలిగి లేదని, మూడు దేశాల మధ్య వ్యూహాత్మక కూటమిని సృష్టించినట్లు అర్థం చేసుకోకూడదని బంగ్లా అధికారులు స్పష్టం చేశారు.

# ఐదేళ్లు నేనే సీఎం

● తెల్చి చెప్పిన సిద్ధరామయ్య ● సీఎంతో డిప్యూటీ సీఎం ఐక్యతారాగం
● వస్తున్నవన్నీ పుకార్లేనని కొట్టి పారేసిన డీకే శివకుమార్



బెంగళూరు: కర్ణాటక కాంగ్రెస్లో విభేదాలున్నాయనే ఊహాగానాలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కొట్టివేశారు. ఐదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం స్థిరంగా ఉంటుందని స్పష్టం చేశారు. చేతులు కలిపి ఐక్యతను చాటుకున్నారు. సోమవారంనాడు మీడియా సమావేశంలో ఇద్దరు నేతలూ కలిసి పాల్గొన్నారు.'మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు దృఢంగా ఉంటుంది. మేము కలిసికట్టుగా ఉన్నాం, కలిసే పనిచేస్తాం' అని సిద్ధరామయ్య తెలిపారు. కర్ణాటక కాంగ్రెస్లో గొడవలు ఉన్నాయనే ఊహాగానాలను ఆయన కొట్టివేశారు. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, రాష్ట్ర ఇన్చార్జి రణ్దీప్ సూర్జేవాలా రాష్ట్రానికి రావడంపై మాట్లాడుతూ, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడంపై సూర్జేవాలా దృష్టి సారించనున్నట్టు చెప్పారు. పార్టీని పటిష్టం చేయడం కోసం వచ్చారని, ఆయన పని ఆయన చేస్తారని తెలిపారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలను సిద్ధరామయ్య ప్రారంభించడం లేదంటూ విపక్ష నేత ఆర్.అశోక చేసిన వ్యాఖ్యలపై సిద్ధరామయ్య మండిపడ్డారు. 'బీజేపీ ఒక అబద్ధాల పుట్ట. వాళ్ల పని అదే. డీకే శివకుమార్, నేనూ కలిసే ఉన్నాం. ఈ ప్రభుత్వం ఐదేళ్లు స్థిరంగా పనిచేస్తుంది. బీజేపీ కామెంట్లను మేము పట్టించుకునేది లేదు' అని అన్నారు.

**ఖర్గే ఏమి చెప్పారు?**
ముఖ్యమంత్రి పదవి అనేది అధిష్ఠానం నిర్ణయం పైనే ఆధారపడి ఉంటుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోమవారంనాడు మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. దీనిపై ఎవరూ మాట్లాడేది ఉండదని, తదుపరి చర్య తీసుకునే హక్కు అధిష్ఠానానికే విడిచిపెట్టాలని అన్నారు. ఏ ఒక్కరూ అనవసరమైన సమస్యలు సృష్టంచరాదని స్పష్టం చేశారు.

## లలిత్ మోడీకి సుప్రీం లో చుక్కెదురు

# 'ఫెమా' నిబంధనలు ఉల్లంఘించాడని ఆరోపణలు

**రూ.10.65 కోట్ల జరిమానా విధించిన ఈడీ**



న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ లీగ్ అయిన ఐపీఎల్ వ్యవస్థాపకుడు, మాజీ ఛైర్మన్ లలిత్ మోదీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనలను ఉల్లంఘించిన కేసులో లలిత్ మోదీకి ఈడీ రూ.10.65 కోట్ల జరిమానా విధించింది. దీన్ని సవాలు చేస్తూ, ఆ మొత్తాన్ని బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలని ఆయన సుప్రీంకోర్టో పిటిషన్ను వేశారు. అయితే లలిత్ మోదీ వేసిన ఈ పిటిషన్ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. అయితే, చట్టం ప్రకారం తనను తాను రక్షించుకునే హక్కు లలిత్ మోదీకి ఉంటుందని, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆర్.మహదేవన్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది.

**ఇది అర్థం లేని పిటిషిన్‌ఆ**
ఫెమా నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈడీ తనపై విధించిన రూ.10.65 కోట్ల జరిమానాను బీసీసీఐ చెల్లించేలా ఆదేశించాలని కోరుతూ లలిత్ మోదీ గతేడాది డిసెంబర్లో బాంబే హైకోర్టులో పిటిషన్ వేశారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం ఆఫీస్ బేరర్లు అధికారిక విధుల్లో ఉన్నప్పుడు సమస్య వస్తే, అందుకు ఆ సంస్థే నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందని లలిత్ మోదీ ఆ పిటిషన్లో పేర్కొన్నారు. అందువల్ల తాను ఇండియన్ ప్రీమియర్ లీగ్ పాలకమండలికి ఛైర్మన్గా ఉన్నప్పుడు జరిగిన దానికి, వ్యక్తిగతంగా తనకు సంబంధం లేదని పేర్కొన్నారు. అయితే ఆయన వేసిన పిటిషన్లో అర్థం లేదని పేర్కొంటూ బాంబే హైకోర్టు దానిని కొట్టివేసింది. పైగా జరిమానాగా రూ. 1లక్ష చెల్లించాలని లలిత్ మోదీని ఆదేశించింది. దీంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

**కోట్లాది రూపాయలు దుర్వినియోగం**
ఐపీఎల్కు బాస్గా ఉన్న సమయంలో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశాడని లలిత్ మోదీపై ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆయన 2010లో లండన్కు పారిపోయారు. అప్పటి నుంచి అక్కడే ఉంటున్నాడు. ఆయనను తిరిగి స్వదేశానికి రప్పించేందుకు భారత్ ప్రయత్నాలు చేస్తోంది.

# అమెరికాలోని భారతీయులకు ఊరట..

## రెమిటెన్స్ ట్యాక్స్ 1 శాతమే



వాషింగ్టన్: అమెరికాలో నివసిస్తున్న భారతీయులకు పెద్ద ఊరట. భారత్లోని తమ కుటుంబ సభ్యులకు పంపే సొమ్ములపై ప్రతిపాదిత రెమిటెన్స్ ట్యాక్స్ను ఒక శాతానికే పరిమితం చేశారు. ట్రంప్ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'లో తొలుత దీన్ని 5 శాతంగా నిర్ణయించారు. ఈ బిల్లు తాజా ముసాయిదాలో ఒక శాతానికి తగ్గించారు. బ్యాంక్ ఖాతాలు, డెబిట్/క్రెడిట్ కార్డు ద్వారా చేసే చెల్లింపులను పన్ను నుంచి మినహాయించారు. మనీ ఆర్డర్, క్యాషియర్ చెక్ వంటి మార్గాల్లో పంపే నగదుకే ఈ పన్ను వర్తిస్తుందని పేర్కొన్నారు.
అమెరికా నుంచి భారత్లోని కుటుంబీకులకు డబ్బులు పంపే భారతీయులపై 5% రెమిటెన్స్ ట్యాక్స్ను ఈ ఏడాది మేలో ప్రతిపాదించారు. అమెరికా పౌరులు మినహా హెచ్1బీ వీసాదారు, గ్రీన్కార్డు హోల్డర్లు విదేశాలకు పంపే నిధులపై ఈ పన్ను వర్తిస్తుందని బిల్లులో పేర్కొన్నారు. దీంతో అమెరికాలో నివసిస్తున్న కోట్లాది మంది భారతీయుల్లో ఆందోళన వ్యక్తమైంది. దీనివల్ల ఏడాదికి 1.6 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.13,600 కోట్లు) మేర పన్ను భారం పడొచ్చని అప్పట్లో అంచనా వేశారు.

**షావోమీ కొత్త ఈవీ.. గంటలోనే 3 లక్షల ఆర్డర్స్**
బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ప్రతినిధుల సభను దాటుకుని తాజాగా సెనెట్ ఆమోదం కూడా పొందింది. అయితే, ప్రతినిధుల సభకొచ్చేటప్పటికే ప్రతిపాదిత ఐదు శాతం పన్నును 3.5 శాతానికి తగ్గించారు. సెనెట్కు వచ్చిన తాజా వెర్షన్లో రెమిటెన్స్ పన్నును ఒక శాతంగా పేర్కొనడం భారతీయులకు ఊరట కల్పించే అంశం. మరోవైపు సెనెట్లో ఉత్కంఠ నడుమ స్వల్ప ఓట్లతో (51-49) ఈ బిల్లు ఆమోదం పొందింది. చివరకు ఇద్దరు రిపబ్లికన్లు కూడా ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశారు. బిల్లులోని మెడికల్ ఎయిడ్కు, ఆహార కూపన్లను తగ్గించే ప్రతిపాదనలు, 3.8 ట్రిలియన్ డాలర్ల పన్ను విరామాన్ని వంటి అంశాలను పలువురు రిపబ్లికన్లు వ్యతిరేకిస్తున్నారు. బిల్లు మళ్లీ ప్రతినిధుల సభకు వెళ్తుంది. అక్కడ ఆమోదం పొందాక అధ్యక్షుడి దగ్గరకు వెళ్తుంది.

# అగ్ని-5 బంకర్ బస్టర్ మిసైల్ అభివృద్ధి

● నడుంబిగించిన డీఆర్డీఓ ● యుద్ధ విమానాలకు బదులు క్షిపణుల ద్వారా ప్రయోగించేవీలు ● అగ్ని-5 ఖండాంతర క్షిపణికి మార్పులు



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధాన్ని మలుపు తిప్పింది 'జీబీయూ-57 బంకర్ బస్టర్' బాంబు. స్టెల్త్ బాంబర్ల సాయంతో గగనతలం నుంచి అమెరికా జారవిడిచిన ఈ బంకర్ బస్టర్లు.. 200 అడుగుల లోతున్న ఉన్న భూగర్భ అణు కేంద్రాన్ని సులువుగా ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలో భారత్ కూడా దేశీ పరిజ్ఞానంతో బంకర్ బస్టర్ల అభివృద్ధిపై దృష్టి సారించింది. పాక్తో ఉద్రిక్తతల నడుమ భారత అమ్ములపొదిలో ఈ అస్త్రం ఆవశ్యకతను గుర్తించిన డీఆర్డీఓ రంగంలోకి దిగింది. అయితే, అమెరికాకు భిన్నంగా యుద్ధ విమానాలకు బదులు క్షిపణుల ద్వారా ప్రయోగించే బంకర్ బస్టర్ల అభివృద్ధిపై దృష్టి పెట్టినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.
భారత అమ్ములపొదిలోని అత్యంత శక్తిమంతమైన అగ్ని-ఖండాంతర క్షిపణికి బంకర్ బస్టర్ వార్హెడ్ను మోసుకెళ్లగలిగేలా మార్పులు చేస్తోంది. ప్రస్తుత అగ్ని మిసైల్ గరిష్ఠంగా 5 వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. అణ్వాయుధ ప్రయోగం కోసం దీన్ని డిజైన్ చేశారు. ఈ అణు వార్హెడ్ల స్థానంలో 7500 కిలోగ్రాముల బంకర్ బస్టర్ వార్హెడ్లను తీసుకెళ్లగలిగేలా మిసైల్ను రీడిజైన్ చేస్తోంది. కాంక్రీట్ గోడలతో శత్రుదుర్భేద్యంగా నిర్మించిన భూగర్భ కేంద్రాలను సైతం ధ్వంసం చేసేలా అగ్ని-5కి మార్పులు చేస్తున్నారు. ఇది గరిష్ఠంగా 2500 కిలోమీటర్ల దూరంలో 100 అడుగుల లోతున ఉన్న భూగర్భ స్థావరాలను ధ్వంసం చేయగలదని సమాచారం. శత్రుదేశాల్లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, మిసైల్ ప్రయోగ కేంద్రాలు, ఇతర కీలక మిలిటరీ స్థావరాలను ధ్వంసం చేసేలా రూపకల్పన చేస్తున్నారు. అమెరికా బంకర్ బస్టర్లతో పోటీపడేలా హైపర్సానిక్ వేగంతో (మాక్ 8 నుంచి మాక్ 20 వరకూ) వేగంతో ఈ మిసైల్ దూసుకుపోగలదు.
అమెరికా వద్ద ప్రస్తుతం ఉన్న జీబీయూ-57 బంకర్ బస్టర్లు ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సంప్రదాయక బాంబులు. జీబీయూ-57కు ముందు రూపొందించిన జీబీయూ-43 కూడా శక్తిమంతమైనదిగా గుర్తింపు పొందింది. ఈ స్థాయిలో బంకర్ బస్టర్ల అభివృద్ధిపై భారత్ దృష్టి సారించింది. అయితే, బాంబర్ విమానాల ద్వారా బాంబులను జారవిడిచే బదులు ఏకంగా ఖండాంతర క్షిపణుల ద్వారా ప్రయోగించగలిగే బంకర్ బస్టర్ల వైపు భారత్ మొగ్గుచూపుతోంది. ఇందుకోసం అగ్ని-5కి చెందిన రెండు వేరియంట్లను అభివృద్ధి చేస్తోంది. ఉపరితల నిర్మాణాలను టార్గెట్ చేసేలా ఒక వేరియంట్ను, భూగర్భ స్థావరాలను టార్గెట్ చేసేందుకు మరొకదాన్ని అభివృద్ధి చేస్తోంది.

# ప్రగతి పథంలో దూసుకెళ్తున్న భారత ఆర్థిక వ్యవస్థ..

● బలమైన దేశీయ డిమాండ్, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల తగ్గింపు ● స్థితిస్థాపక బాహ్య రంగం, స్థిరమైన ఉపాధి అవకాశాలు ● తాజాగా విడుదలైన మే నెల ఎకానమీ రివ్యూ

న్యూఢిల్లీః 2026 ఆర్థిక సంవత్సరంలో దేశ ప్రగతి సానుకూల పథంలో కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరానికి 'మే నెల ఎకనామిక్ సమీక్ష నివేదిక' కేంద్ర మంత్రిత్వ శాఖ శుక్రవారం (జూన్ 27) విడుదల చేసింది. ప్రపంచ వ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ భారత్ మాత్రం పురోగతి మార్గంలో దూసుకుపోతుంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలలు అధిక ఫ్రీక్వెన్సీ సూచికతో దూసుకుపోతున్నట్లు సమీక్ష నివేదిక తెలిపింది. మొత్తం మీద భారత ఆర్థిక వ్యవస్థ దృక్పథం సానుకూలంగానే ఉందని తాజా నివేదిక పేర్కొంది.
బలమైన దేశీయ డిమాండ్, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించడం, స్థితిస్థాపక బాహ్య రంగం, స్థిరమైన ఉపాధి అవకాశాలు.. వెరసి దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిస్థాపకతకు ఘననీయంగా దోహదపడ్డాయి. ప్రారంభ హై-ఫ్రీక్వెన్సీ సూచికలు ఆర్థిక కార్యకలాపాలు స్థితిస్థాపకంగా ఉన్నాయని రివ్యూ సూచిస్తుంది. ఇ-వే బిల్లు ఉత్పత్తి, ఇంధన వినియోగం, పిఎంఐ సూచికలు వంటి హెచ్ ఎఫ్ ఐ లు నిరంతర స్థితిస్థాపకతను సూచిస్తున్నట్లు ఆర్థిక సమీక్ష పేర్కొంది. రబీ పంటల వృద్ధి, రుతుపవనాల సానుకూలతతో గ్రామీణ డిమాండ్ మరింత బలపడింది. విమాన ప్రయాణీకుల రద్దీ, హోటల్ ఆక్యుపెన్సీ పెరుగుదలకు విరామ, బిజినెస్ ప్రయాణాలు పెరగడం వల్ల అర్బన్ వినియోగం కూడా పెరగడం శుభసూచకం. మరోవైపు నిర్మాణ రంగ పెట్టుబడులు, వాహన అమ్మకాలు వంటి రంగాలలో తగ్గుదల సంకేతాలు కనిపిస్తున్నాయి. వ్యవసాయ ఉత్పత్తి, ప్రభుత్వ జోక్యం వల్ల మే 2025లో రిటైల్, ఆహార ధరల ద్రవ్యోల్బణం క్షీణతను నమోదు చేసింది. దేశీయ సూచికలు ఎక్కువగా సానుకూలంగా ఉన్నప్పటికీ, బాహ్య పరిణామాల ఫలితంగా ఆర్థిక మార్కెట్లు అస్థిరతను ఎదుర్కొన్నాయి. 2025 ప్రారంభంలో వాణిజ్య రంగం తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఆ తరువాత రెండవ త్రైమాసికంలో పాక్షికంగా తగ్గుదల, ఆర్థిక మార్కెట్లలో గణనీయమైన అస్థిరతకు దోహదపడింది.
అయితే మే నెలలో భారత ప్రభుత్వ బాండ్ మార్కెట్ కాస్త నిలదొక్కుకుంది. ఆర్ బిఐ రికార్డు స్థాయిలో మిగులు డివిడెండ్ ప్రకటించడం,
ఆర్థిక ఏడాది 25 ,చివని త్రైమాసికం బలమైన వృద్ధి ఇందుక దోహదం చేసింది. తద్వారా మే 30 నాటికి దేశ ప్రభుత్వ బాండ్లపై రిస్క్ ప్రీమియం 182 బేసిస్ పాయింట్లకు దిగొచ్చింది. దేశ ఎగుమతులు మే 2025లో 2.8 శాతం వార్షిక వృద్ధి రేటును నమోదు చేశాయి. జూన్ 13 నాటికి విదేశీ మారక నిల్వలు 699 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇది 11.5 నెలల దిగుమతులను కవర్ చేస్తుంది. ఇతర ఆర్థిక వ్యవస్థలతో పోల్చితే రూపాయి మితమైన అస్థిరతను ఎదుర్కొంటున్నట్లు ఎకనామిక్ సమీక్ష వెల్లడించింది. వైట్ కాలర్ నియామకాలు కూడా పెరిగాయి.



ఏఐ/ఎంఎల్ నిపుణులు, బీమా, రియల్ ఎస్టేట్, బిపిఓ /ఐటిఈఎస్ , హాస్పిటాలిటీ వంటి కీలక రంగాలు నియామకాల్లో ఆశాజనకంగా వృద్ధి కనిపిస్తుంది. ఉద్యోగ భవిష్య నిధి సంస్థ కింద పెరుగుతున్న నికర జీతాలు.. ఉద్యోగ సృష్టి కూడా పెరుగుతున్నట్లు సమీక్ష పేర్కొంది.

# 70 ఏళ్లు దాటిన వృద్ధులకు..

## రూ.5 లక్షల ఆరోగ్య బీమా




న్యూఢిల్లీః పేద, ధనిక అనే తేడా లేకుండా 70 ఏళ్లు దాటిన వృద్ధులకు కేంద్రం ప్రభుత్వం రూ. 5 లక్షల ఆరోగ్య బీమా అందిస్తోంది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన మొత్తం 30 వేల ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స పొందే వీలు కల్పించింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా వృద్ధులంతా ఈ పథకానికి అర్హులే. ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ పరిధిలో ఉన్నవారు అదనంగా మరో రూ. 5 లక్షల కవరేజి పొందవచ్చు. ఈ వార్త చదివారా: ఎమర్జెన్సీ పోరాట యోధుల్ని సదా స్మరించుకోవాలి

# కర్ణాటకలో సీఎం మార్పు ఉండదు

● మీడియా కథనాలపై స్పందించిన కాంగ్రెస్ చీఫ్ ఖర్గే
● అది హైకమాండ్ పరిధిలోని అంశమని స్పష్టీకరణ
● అనవసరంగా సమస్యలను సృష్టించొద్దని నేతలకు హితవు



న్యూఢిల్లీ : కర్ణాటకలో సీఎం మార్పుపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. అది పార్టీ హైకమాండ్ పరిధిలోని అంశమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ హైకమాండ్ ఎలాంటి ఆలోచనతో ఉందో ఎవరూ చెప్పలేరన్నారు. సీఎం పదవి అంశాన్ని హైకమాండ్కే వదిలేశామని, ఆ విషయంలో నిర్ణయం తీసుకునే హక్కు పార్టీ అధిష్టానానికి మాత్రమే ఉంటుందని ఖర్గే తేల్చి చెప్పారు.
ఈ అంశంలో ఎవరూ అనవసరంగా సమస్యలను సృష్టించే ప్రయత్నం చేయొద్దని పార్టీ నేతలకు ఆయన హితవు పలికారు. సోమవారం బెంగళూరులో విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కర్ణాటక కాంగ్రెస్ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా ఆకస్మికంగా రాష్ట్రంలో ఎందుకు పర్యటిస్తున్నారని ఖర్గేను విలేకరులు ప్రశ్నించగా, రాష్ట్రంలో ఏం జరుగుతోందో తెలుసుకోవడానికే ఆయన ఇక్కడికి వచ్చారన్నారు. కర్ణాటకలోని తాజా రాజకీయ పరిణామాలపై సూర్జేవాలా సమాచారాన్ని సేకరించి హైకమాండ్కు నివేదిక అందిస్తారని, దాని ఆధారంగా పార్టీ అధిష్టానం తదుపరి నిర్ణయాలు ఉంటాయని ఖర్గే వెల్లడించారు.



# అమాయక ప్రజలపై కాల్పులు

● పై నుంచి వచ్చిన ఆదేశాలు అమలు చేసాం ● ఇజ్రాయెల్ సైనికుల సంచలనప్రకటన

గాజాః గాజాలో మారణహోమం ఆగడం లేదు. ప్రతిరోజు ఇజ్రాయెల్ సైనికులు గాజాలోని పలు ప్రాంతాల్లో ఆకలితో అలమటిస్తున్న ప్రజలపై కాల్పులు చేస్తూనే ఉన్నారు. వారికి ఇతర దేశాల నుంచి అందే ఆహార, ఔషధ సాయం కూడా ఇజ్రాయెల్ ప్రభుత్వం అడ్డుకుంటోంది. మానవతా విలువలన్నీ ఇజ్రాయెల్ కాలరాస్తుంటే అంతర్జాతీయ సమాజం కనీసం విమర్శించడం కూడా లేదు. గాజా వాసులకు సాయం చేసేందుకు ఐక్యరాజ్య సమితి సేవకులు ముందు వస్తే వారిని కూడా ఇజ్రాయెల్ ఏదో ఒక కారణం చూపి హత్యలు చేసిన ఘటనలు కోకొల్లలు. పైకి మాత్రం ఇజ్రాయెల్ తమ ఆత్మరక్షణ కోసం చేస్తున్న కాల్పులు ప్రమాదవశాత్తు అమాయకులు చనిపోతున్నారని ఇవన్నీ యుద్ధంలో సాధారణమని ప్రతీసారి ప్రకటనలు చేసి తప్పించుకుంటోంది. అయితే.. తాజాగా స్వయంగా ఇజ్రాయెల్ సైనికులే తమ ప్రభుత్వం నిజస్వరూపాన్ని బయటపెట్టారు.దీనికి సంబంధించిన ఇజ్రాయెల్ వార్తాపత్రిక హారెట్జ్ ప్రచురించిన ఒక నివేదిక ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. గాజాలో ఆహారం లేదా ఔషధ, మానవీయ సహాయం కోసం నిరాయుధంగా క్యూలో నిలబడిన పౌరులపై కాల్పులు జరపాలని తమ కమాండర్లు ఆదేశించారని కొంతమంది ఇజ్రాయెల్ సైనికులు బహిరంగంగా అంగీకరించారు. ఈ నివేదిక సైనికుల సాక్ష్యాల ద్వారా ధృవీకరించబడింది. ప్రస్తుతం సైన్యం దీనిపై విచారణ జరుపుతోంది. గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ నడుపుతున్న సహాయ కేంద్రాలలో ఈ దారుణ ఘటనలు జరిగినట్లు తెలుస్తోంది.హారెట్జ్ పత్రికతో సైనికులు మాట్లాడుతూ.. సహాయ కేంద్రాలలో సాయం కోసం నిలబడిన పౌరులపై యాదృచ్ఛికంగా కాల్పులు జరిపినట్లు చెప్పారు. చాలా మంది వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఈ ఘటనలలో మరణించారు. ఒక సైనికుడు తాను చేసిన కృత్యాన్ని వివరిస్తూ.. "మేము ట్యాంకుల నుండి మెషిన్ గన్లతో కాల్పులు జరిపాము, గ్రనేడ్లు విసిరాము" అని చెప్పాడు. ఉదయం పొగమంచులో పౌరులు ముందుకు వచ్చినప్పుడు ఈ దాడులు జరిగాయి. మరో సైనికుడు.. "మేము ఉన్న ప్రాంతంలో రోజూ ఒకటి నుండి ఐదు మంది పౌరులు చనిపోయేవారు. ఇది ఒక హత్యాకాండ లాంటిది" అని చెప్పాడు. ఈ ఆదేశాలు.. ఎలా, ఎందుకు వచ్చాయో స్పష్టమైన నియమాలు లేకపోవడంతో సైనికులు కూడా గందరగోళంలో ఉన్నారు.గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం ప్రకారం.. మే నెల నుండి జిహెచ్ఎఫ్ సహాయ కేంద్రాలలో 549 మంది పౌరులు చనిపోయారు. 4,066 మందికి పైగా గాయపడ్డారు. ఈ సంస్థ ఇజ్రాయెల్, అమెరికా ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటైంది. అయితే.. ఇది ఐక్యరాష్ట్ర సమితి నియమాలకు విరుద్ధంగా పనిచేస్తోందని విమర్శలు వచ్చాయి. మెడిసిన్స్ సాన్స్ ఫ్రంటియర్స్ అనే అంతర్జాతీయ వైద్య సంస్థ.. జిహెచ్ ఎఫ్ పనితీరును "సహాయం పేరుతో హత్యలు" అని విమర్శించింది. ఐక్యరాష్ట్ర సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ ఈ దాడులపై అసహనం వ్యక్తం చేశారు. "గాజాలో సహాయక శిబిరాలు సురక్షితంగా లేవు. ప్రజలను ఆదుకోవడం కాదు, చంపడం జరుగుతోంది," అని ఆరోపించారు.

**ప్రజల నియంత్రణ కోసమే కాల్పులు**
హారెట్జ్ నివేదిక రచయిత నీర్ హాసన్, అల్ జజీరాతో మాట్లాడుతూ.. ఈ కాల్పులు యాదృచ్ఛికం కాదని, పౌరుల కదలికలను "నియంత్రించడానికి" ఉద్దేశ్యపూర్వకంగా ఒక ప్రణాళికపరంగానే జరిగాయని చెప్పారు. నిరాయుధ పౌరులు ఎలాంటి ప్రమాదం కలిగించనప్పటికీ.. వారిని చెదరగొట్టడానికి కాల్పులు జరిపారని తెలిపారు. ఈ ఆదేశాలు సీనియర్ సైనిక అధికారుల నుండి వచ్చినట్లు హాసన్ అనుమానం వ్యక్తం చేశారు.

**ఖండిఆచిన ఇజ్రాయెల్ సైన్యం**
ఇజ్రాయెల్ సైన్యం ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. "పౌరులపై ఉద్దేశపూర్వకంగా కాల్పులు జరిపినట్లు ఆరోపణలను మేము తిరస్కరిస్తున్నాం" అని పేర్కొంది. ఈ ఘటనలపై విచారణ జరుగుతోందని, అవి యుద్ధ నేరాల కిందకు వస్తాయా అని పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ కూడా ఈ ఆరోపణలను అధికారికంగా ఖండించారు.

**గాజాలో ఆరోగ్య సంక్షోభం**
గాజాలో శుద్ధమైన నీరు, పారిశుద్ధ్యం, ఇంధనం లేకపోవడం వల్ల అనేక వ్యాధులు వ్యాపిస్తున్నాయని ఐక్యరాజ్య సంస్థలు తెలిపాయి. గత రెండు వారాల్లో 19,000 కంటే ఎక్కువ డయేరియా కేసులు, 200 కంటే ఎక్కువ జాండిస్, రక్తస్రావ డయేరియా కేసులు నమోదయ్యాయి. ఈ సమస్యలను నివారించడానికి తక్షణ సహాయం అవసరమని ఐక్యరాజ్య సమితి హెచ్చరించింది.

# ఇరాన్ నుంచి లక్షలాది మంది

## ఆఫ్ఘనీయులు వెనక్కి!



ఇరాన్ః : తమ దేశంలో అక్రమంగా నివసిస్తున్న అఫ్గానీయులపై పాకిస్థాన్ చర్యలు తీసుకుంటుండగా.. ఇరాన్ సైతం కొరడా ఝుళిపిస్తోంది. జులై 6లోగా స్వదేశానికి వెళ్లిపోవాలన్న టెహ్రాన్ ఆదేశాలతో.. లక్షలాది మంది అఫ్గానీయులు మాతృభూమి బాటపట్టారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 6.91 లక్షల మంది వెనక్కి వెళ్లినట్లు అంతర్జాతీయ వలసల సంస్థ (ఐవోఎం) తెలిపింది. ఒక్క జూన్లోనే 28వ తేదీనాటికి 2.30 లక్షల మంది ఇరాన్ను వీడినట్లు వెల్లడించింది.
టెహ్రాన్ విధించిన డెడ్లైన్ సమీపిస్తుండటంతో ఇటీవలి కాలంలో పెద్దసంఖ్యలో అఫ్గానీయులు స్వదేశానికి చేరుకుంటున్నట్లు ఐవోఎం ప్రతినిధి తెలిపారు. "జూన్ 21-28 మధ్యకాలంలో 1.31 లక్షల మంది తరలివెళ్లారు. ఆ వారం చివర్లో రోజూ 30 వేలమందికిపైగా సరిహద్దు దాటారు. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని భావిస్తున్నాం. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 6.91 లక్షల మందిని ఇరాన్ సాగనంపగా.. వారిలో 70 శాతానికిపైగా బహిష్కరణకు గురైనవారే" అని వెల్లడించారు.
"ప్రాంతీయ అస్థిరత, ఇజ్రాయెల్- ఇరాన్ వివాదం పరిణామాలు, టెహ్రాన్ విధానాల్లో మార్పుల వంటివి ఇటీవల కాలంలో పెద్దఎత్తున అఫ్గానీయుల బహిష్కరణకు కారణమయ్యాయి" అని అఫ్గానిస్థాన్లోని ఐరాస మిషన్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే దుర్బల స్థితిలో ఉన్న అఫ్గాన్ మానవతా, అభివృద్ధి కార్యక్రమాలపై ఇది ప్రభావం చూపుతోందని తెలిపింది. మరోవైపు.. నిధుల కోత కారణంగా శరణార్థులకు సాయం అందించలేని పరిస్థితి ఉందని ఐవోఎం చెప్పింది. మరోవైపు.. పాకిస్థాన్ సైతం ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి జూన్ వరకు దాదాపు 5 లక్షల మందిని సాగనంపింది.




# ప్రమాద ఘటన ప్రాంతానికి కార్మిక మంత్రి

● కెమికల్ ఫ్యాక్టరీని చూసిన వివేక్ వెంకటస్వామి ● కార్మికులకు వైద్యసహాయం అందించాలని ఆదేశం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పఠాన్ చెరువు నియోజకవర్గంలోని పాశమైలారం ప్రాంతంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన భారీ పేలుడు ఘటనపై రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి తక్షణమే స్పందించారు. సమాచారం అందుకున్న వెంటనే మంత్రి సంఘటన స్థలాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను వెంటనే రక్షించి తగిన వైద్యసహాయం అందించాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రమాదంపై అధికారులు ఇచ్చిన వివరాలను సమీక్షించి, ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. భవిష్యత్తో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. "కార్మికుల ప్రాణభద్రతకు ఏ విధంగా రాజీపడలేం. బాధితులకు న్యాయం జరుగేలా చర్యలు తీసుకుంటాం,"లి అని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు.



# చంద్రబాబు ఎవరు?

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా హైకమాండ్ ఇంకా ఎవరిని ప్రకటించలేదన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ప్రకటించారు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైరయ్యారు. అసలు అధ్యక్షుడిని నిర్ణయించడానికి చంద్రబాబు ఎవరని ప్రశ్నించారు. అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందన్నారు. ఎంతమందైనా నామినేషన్లు వేయొచ్చని చెప్పారు. అన్ని ఆలోచించే పార్టీ నిర్ణయం ఉంటుందన్నారు. హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అన్నారు బండి సంజయ్. పార్టీ అధిష్ఠానానికి ఎవరి సంగతి ఏంటని అన్ని తెలుసన్నారు. బండిసంజయ్ ఉన్నా.. లేకున్నా పార్టీ ఆగదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందన్నారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వందకు వంద శాతం వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమన్నారు.. అందుకోసం కట్టర్ బీజేపీ కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇక బీజేపీ బీసీలకు అధ్యక్ష పదవి ఇవ్వదని బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను బండి సంజయ్ ఖండించారు. గతంలో నాకు, లక్షణ్ గారికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చిన పార్టీ ఇదే బీజేపీ.
బీఆర్ఎస్ వాళ్లి నిజంగా బీసీలకు న్యాయం చేయాలనుకుంటే వారే బీసీలకు తమ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా.. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు పేరు దాదాపు ఖరారైంది. ఇప్పటికే రాంచందర్రావుకు అధిష్టానం నుంచి ఫోన్ వచ్చినట్టు తెలుస్తోంది. అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు రామచంద్రరావు.
బీసీల్లో ఎంతో మంది సీనియర్లున్నా కాదని రామచంద్రరావును ఎంపిక చేయడంపై సొంత పార్టీలో సైతం అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పొరుగు రాష్ట్రం ఏపీ సీఎం చంద్రబాబు సూచన మేరకే బీజేపీ అధిష్టానం ఇలాంటి నిర్ణయం తీసుకుందన్న చర్చ కూడా సాగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ ఛీఫ్ ఎంపికలో చంద్రబాబు పాత్రెంతో కేంద్రమంత్రి బండి సంజయ్ తేల్చేశారు.

## వాళ్లు ఏంటనేది అధిష్టానానికి తెలుసు
## కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

## బిజెపి ఎపి అధ్యక్ష పదవికి పివిఎన్ మాధవ్ నామినేషన్
### అయిదు సెట్లు నామినేషన్ల దాఖలు



అమరావతి : బిజెపి రాష్ట్ర ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభానికి అధ్యక్ష ఎన్నిక కు ఓటర్ల జాబితా లో ఉన్న స్టేట్ కౌన్సిల్ సభ్యులు హాజరు ను పరిశీలించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కి పివి ఎన్ మాధవ్ అయిదు సెట్లు నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల అబ్జర్వర్ ఎంపీ పిసి మోహన్, ఎన్నికల అధికారి రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ లు ప్రతి ఒక్కరు హాజరు పరిశీలించారు. జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ జీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎం పి సిఎం రమేష్, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు హాజరయ్యారు. ఎమ్మెల్యే లు బిజెపి శాసనసభా పక్ష నేత పెన్మత్స విష్ణు కుమార్, డాక్టర్ పార్థసారథి, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, ఎన్ ఈశ్వర రావు హాజరయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, గారపాటి సీతారామంజనేయ చౌదరి,బిట్ర శివన్నారాయణ,సాగి కాశీ రాజు లు పర్యవేక్షణ చేశారు.

### ఫ్లాగ్షిప్ క్రెడిట్ కార్డుతో పాటు,
# భారతదేశం లోని మొదటి యూపీఐ బ్యాంక్ ప్రారంభం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్లైస్, ప్రతి భారతీయుడికి బ్యాంకింగ్ను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంగా, స్లైస్ తన యుపిఐ క్రెడిట్ కార్డును ప్రారంభించింది. ఇది భారతదేశం క్రెడిట్ను ఎలా పొందాలో మార్చడానికి రూపొందించబడిన ఒక అద్భుతమైన క్రెడిట్ కార్డ్. ఇందులో భాగంగా, స్లైస్ భారతదేశపు మొట్టమొదటి యుపిఐ ఆధారిత భౌతిక బ్యాంక్ శాఖ మరియు ఎటిఎంను ప్రారంభించింది. వీటితో వినియోగదారులకు సులభమైన, వేగవంతమైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. జాయినింగ్ ఫీజు లేదా వార్షిక రుసుము లేని స్లైస్ యుపిఐ క్రెడిట్ కార్డ్, ప్రతి ఒక్కరికీ ఉత్తమమైన క్రెడిట్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. ఇది సాధారణ యుపిఐ లావాదేవీలా సహజంగా అనిపించే సులభమైన క్రెడిట్ వినియోగాన్ని అందిస్తుంది.
వినియోగదారులు కేవలం క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి లేదా యుపిఐ ద్వారా చెల్లింపులు చేస్తూ, తమ క్రెడిట్ లైన్ నుండి సులభంగా డబ్బును వినియోగించవచ్చు. స్లైస్ యుపిఐ క్రెడిట్ కార్డ్ వినియోగదారులకు అన్ని ఖర్చులపై గరిష్టంగా 3% క్యాష్బ్యాక్ రివార్డ్ను అందిస్తుంది. అలాగే, వినూత్నమైన 'స్లైస్ ఇన్ 3' ఫీచర్ ద్వారా ఖర్చులను తక్షణమే మూడు వడ్డీ లేని వాయిదాలుగా మార్చుకునే సౌకర్యాన్ని కూడా కలిగిస్తుంది. స్లైస్ సూపర్ కార్డ్, భారతదేశంలో అధికారిక క్రెడిట్ యాక్సెస్ను ప్రజాస్వామ్యీకరించాలన్న లక్ష్యంతో స్లైస్ చూపుతున్న ప్రతిష్ఠాత్మక దృష్టికి అద్దం పడుతుంది. యుపిఐ ఇప్పటికే 400 మిలియన్లకు పైగా భారతీయులందరికీ డిజిటల్ చెల్లింపులను సులభతరం చేసింది. అయితే, వీరిలో 200 మిలియన్లకు పైగా వ్యక్తులు తక్కువ సేవల పరిధిలోనే ఉండిపోయారు. వారు సరైన క్రెడిట్ హిస్టరీ లేకపోవడం వల్ల, అత్యధిక వడ్డీ రేట్లు లేదా అనుకూలం కాని నిబంధనలతో రుణాలను తీసుకోవాల్సిన పరిస్థితిలో ఉంటున్నారు. నా 40 ఏళ్ల బ్యాంకింగ్ జీవితంలో అనేక మైలురాళ్లను చూశాను, కానీ భారతదేశం బ్యాంకింగ్ మరియు ఫైనాన్స్ను ఎలా అర్థం చేసుకుంటుందో, దాన్ని పూర్తిగా మార్చే విప్లవానికి భాగస్వామిగా ఉండటం నాకు నిజంగా గర్వకారణం" అని మిస్టర్. సతీష్ కుమార్ కల్రా, మేనేజింగ్ డైరెక్టర్ %౮% సీఈఓ, స్లైస్ అన్నారు. "మేము బ్యాంకింగ్ను మొదటి సూత్రాల నుంచి తిరిగి ఆవిష్కరిస్తున్నాం, ప్రతి భారతీయుడికి చేరే విధంగా, సాంకేతికత, సరళత, మరియు విశ్వాసం పరస్పరంగా నడిచే వ్యవస్థను నిర్మిస్తున్నాం. ఈ దేశంలో క్రెడిట్ యాక్సెస్ను విస్తరించడంలో యుపిఐ ఆధారిత క్రెడిట్ అనేది తదుపరి కీలక అడుగు. ఈ చుట్టూ ఉన్న మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థను సమగ్రపరచడం ద్వారా మాత్రమే దీన్ని సమర్థవంతంగా సాధించవచ్చు. ఇది మనం ఆశించే బ్యాంకింగ్ను మళ్లీ నిర్వచించబోయే ప్రయాణానికి కేవలం ఆరంభం మాత్రమే" అని ఆయన అన్నారు. యుపిఐపై క్రెడిట్ భారతదేశం ఖర్చు చేసే విధానంలో సహజమైన తదుపరి దశగా మారబోతోంది," అని మిస్టర్. రాజన్ బజాజ్, వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, స్లైస్ అన్నారు. "క్రెడిట్ కార్డు 75 సంవత్సరాల నాటి ఉత్పత్తి అయినప్పటికీ, భారతదేశంలో దాని పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోవాలంటే యుపిఐను ప్రేరక శక్తిగా ఉపయోగించి దానిని తిరిగి రూపకల్పన చేయాలి. యుపిఐ క్రెడిట్ కార్డులను నిజంగా ప్రభావవంతంగా చేయాలంటే, క్రెడిట్ అంశాన్ని నాణ్యతతో రూపొందించాలి. ఇది కేవలం సాంప్రదాయ క్రెడిట్ కార్డుపై డిజిటల్ లేయర్ కాదని స్పష్టంగా గుర్తుంచుకోవాలి."
ఆయన ఇంకా ఇలా అన్నారు: "300 మిలియన్లకు పైగా వినియోగదారులకు మొబైల్ ఇంటర్ఫేస్ ద్వారా అమ్మకపు సమయంలో సరైన క్రెడిట్ను అందించడం ఒక వాస్తవమైన అవకాశం," అన్నారు. "ఈ లక్షలాది మంది వ్యాపారులు ఇంతకు ముందు ఎప్పుడూ క్రెడిట్ కార్డులను అంగీకరించలేదు. కాబట్టి, మేము ఒకవైపు మోసాలను పెద్ద ఎత్తున అడ్డుకోవాల్సి ఉంటుంది, మరోవైపు నిజంగా రుణానికి అర్హులైనవారికి రుణం అందించాల్సిన బాధ్యత కూడా ఉంది. స్లైస్ యుపిఐ ఎటిఎంల ద్వారా, భవిష్యత్తులో ఒక బిలియన్ భారతీయులకు ప్రాథమిక బ్యాంకింగ్ సేవలు ఆర్థికంగా లాభదాయకంగా అందించేలా డిపాజిట్ నగదు ఉపసంహరణ ఖర్చును గణనీయంగా తగ్గించాలన్నదే మా లక్ష్యం అని పేర్కొన్నారు.



## సాక్షాత్కార వైభవోత్సవాలు ప్రారంభం



తిరుపతి : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సాక్షాత్కార వైభవోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు జరుగనున్నాయి.ఇందులో భాగంగా సోమవారం ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఆలయ ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ చేపట్టారు. రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు.అదేవిధంగా జూలై 01న మంగళవారం హనుమంత వాహనంపై, జూలై 02న బుధవారం గరుడ వాహనంపై స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.జూలై 03న పార్వేట ఉత్సవం జూలై 03వ తేదీన గురువారం ఉదయం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర, అనంతరం ఉదయం 07-11 గం.ల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11-02 గం.ల మధ్య పార్వేట ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఆస్థానం, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన సందర్భంగా జనరల్ మేనేజర్
## అరుణ్ కుమార్ జైన్ కు ఘనంగా వీడ్కోలు పలికిన దక్షిణ మధ్య రైల్వే



దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ జూన్ 30న పదవీ విరమణ చేసిన సందర్భంగా ఆయనకు దక్షిణ మధ్య రైల్వే బృందం హృదయపూర్వక వీడ్కోలు పలికింది. అరుణ్ కుమార్ జైన్ 2022లో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్గా బాధ్యతలు స్వీకరించారు. దక్షిణ మధ్య రైల్వేలో ఎక్కువ కాలం పనిచేసిన జనరల్ మేనేజర్గా గుర్తింపు పొందారు. ఆయన చురుకైన నాయకత్వం, మార్గదర్శకత్వంలో, దక్షిణ మధ్య రైల్వే అపూర్వమైన వృద్ధి, పరివర్తన యుగాన్ని చూసింది అరుణ్ కుమార్ జైన్ కి సికింద్రాబాద్లోని రైల్ నిలయంలోని సమన్వయ హాల్లో జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనను జ్ఞాపిక, శాలువ పూల దండలతో సత్కరించారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్ర వాల్ బీ దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జె. వినయన్, ఇతర సీనియర్ అధికారులు గత మూడు సంవత్సరాలుగా జనరల్ మేనేజర్తో కలిసి పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. ఆయన ప్రశాంతమైన ప్రవర్తన, అపారమైన జ్ఞానం, విధి పట్ల నిబద్ధతను వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, దక్షిణ మధ్య రైల్వే అనేక గొప్ప విజయాలు సాధించడానికి వీలు కల్పించిన వారి అవిశ్రాంత కృషి, విధి పట్ల అంకితభావానికి బృందాన్ని ప్రశంసించారు.
తెల్లవారుజామున, దక్షిణ మధ్య రైల్వే రక్షణ దళం (ఆర్.పి.ఎఫ్ ) హైదరాబాద్లోని మౌలా అలీలోని ఆర్.పి.ఎఫ్ శిక్షణ కేంద్రంలో జనరల్ మేనేజర్ విలువైన మద్దతు, డైనమిక్ నాయకత్వం , మార్గదర్శకత్వానికి గౌరవం, కృతజ్ఞతా చిహ్నంగా ప్రత్యేక ఉత్సవ వీడ్కోలు పరేడ్ను నిర్వహించింది. సికింద్రాబాద్ %౮% హైదరాబాద్ డివిజన్ల ప్రధాన విభాగాధిపతులు, డివిజనల్ రైల్వే మేనేజర్లు మరియు ఇతర సీనియర్ అధికారులు, జోన్ వ్యాప్తంగానున్న ఆర్.పి.ఎఫ్ సిబ్బంది కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కవాతు తర్వాత ఆర్.పి.ఎఫ్ సిబ్బంది కమాండో నైపుణ్యాలు, చురుకుదనం, సమన్వయం, దేశభక్తిని ప్రదర్శించే విభిన్న ప్రదర్శనలు జరిగాయి. మహిళా కమాండోల ప్రదర్శన, రెండు దేశభక్తి మరియు భక్తి నృత్య నాటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సభను ఉద్దేశించి ప్రసంగించిన శ్రీమతి అరోమా సింగ్ ఠాకూర్, జనరల్ మేనేజర్ దార్శనిక నాయకత్వం, కరుణా స్వభావాన్ని మరియు ఆర్.పి.ఎఫ్ కు అవిశ్రాంత మద్దతును ప్రశంసించారు.తన వీడ్కోలు ప్రసంగంలో, అరుణ్ కుమార్ జైన్ ప్రయాణీకులను రక్షించడంలో జాతీయ భద్రతను కాపాడడంలో ఆర్.పి.ఎఫ్ యొక్క అసాధారణమైన పనితీరుపై ప్రశంసలు వ్యక్తం చేశారు. పోలీసింగ్ విధులతో పాటు, ఆపదలో ఉన్న పిల్లలను రక్షించడంలో ఆర్.పి.ఎఫ్ యొక్క మానవీయ దృక్పథాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. మౌలా అలీలోని ఆర్పిఎఫ్ శిక్షణా కేంద్రం సైబర్ నేరాల దర్యాప్తు కేంద్రంగా గుర్తింపు పొందడం పట్ల అరుణ్ కుమార్ జైన్ గర్వాన్ని వ్యక్తం చేశారు. ఆర్పిఎఫ్ సిబ్బంది వారి అచంచల అంకితభావం, వృత్తిపరమైన నైపుణ్యానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు ఆయన చేసిన కృషికి, దక్షిణ మధ్య రైల్వేపై శాశ్వత ప్రభావాన్ని చూపినందుకు గౌరవం మరియు కృతజ్ఞతతో వీడ్కోలు పలికేందుకు సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.




## రేపటి నుంచి శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో పుష్పయాగం



తిరుపతి: తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో జూలై 02న పుష్పయాగం వైభవంగా జరుగనుంది. ఇందుకోసం జూలై 01వ తేదీ సాయంత్రం 5.30-8.30 గం.ల వరకు సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం నిర్వహిస్తారు.జూలై 02వ ఉదయం 09.30-11.30 గం.ల వరకు శ్రీ భూ సమేత గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం ఘనంగా నిర్వహిస్తారు. మధ్యాహ్నం 01-04 గం.ల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు. పుష్పయాగంలో వివిధ రకాల పుష్పాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారికి విశేషంగా అభిషేకం చేస్తారు.జూన్ 02 నుంచి 10 వరకు శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే.అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలిసీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.సాయంత్రం 6.00 నుండి 7.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. గృహస్తులు(ఇద్దరు) రూ.516/- చెల్లించి ఈ యాగంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక రవికె, ఉత్తరీయం బహుమానంగా అందజేస్తారు.వార్షిక పుష్పయాగం సందర్భంగా జూలై 01, 02 తేదీల్లో ఊంజల్ సేవను రద్దు చేశారు.

## పూరీ తొక్కిసలాట ఘటనపై 30రోజుల్లో దర్యాప్తు పూర్తి

● ఘటనపై అనుగార్గ్ నేతృత్వంలో దర్యాప్తు కమిటీ
● ఒడిశా న్యాయమంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ వెల్లడ



భువనేశ్వర్ : పూరీ రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై పరిపాలనా దర్యాప్తును 30 రోజుల్లోపు పూర్తి చేస్తామని ఒడిశా ప్రభుత్వం తెలిపింది. అభివృద్ధి కమిషనర్ (డీసీ) అనుగార్గ్ నేతృత్వంలోని కమిటీ దర్యాపు చేసి 30 రోజుల్లో ముఖ్యమంత్రికి నివేదికను మసర్పిస్తుందని ఒడిశా న్యాయమంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ వెల్లడించారు. ఈ విషాద ఘటనకు కారణమైన వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

**క్షతగ్రాతులు డిశ్చార్జ్**

గుండీచాదేవీ ఆలయం వద్ద ఆదివారం జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మృతి చెందటంతో పాటు పలువురు గాయపడ్డారు. ప్రాథమిక చికిత్స తర్వాత ఆదివారం రాత్రి 8 గంటలకు క్షతగాత్రులను డిశ్చార్జ్ చేసినట్లు పూరీ జిల్లా ప్రధాన వైద్యాధికారి తెలిపారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితి నిర్ధరించిన తర్వాతే ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు చెప్పారు.

**సీఎం నివాసం ముట్టడికి యత్నం**

ఇదిలా ఉండగా, ఆదివారం ముఖ్యమంత్రి మోహన్చరణ్ మాఝి, న్యాయశాఖ మంత్రి హరిచందన్ రాజీనామా చేయాలని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు డిమాండ్ చేశారు. సీఎం నివాసాన్ని ముట్టడి చేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించగా, ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**చకచక బాధ్యతల స్వీకరణ**

ఇక భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న డీసీపీ బిష్ణుపతి, కమాండెంట్ అజయ్పాఢిలను సస్పెండ్ చేయగా, పూరీ కలెక్టరు సిద్ధార్థ్ శంకర్ స్వయిన్, ఎస్పీ వినీత్ అగర్వాల్కు బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. సిద్ధార్థ్ శంకర్ను సాధారణ పాలనా విభాగం (జీఏ) ఓఎస్డీగా నియమించారు. ఖుర్దా కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న చంచల్రణను పూరీ కలెక్టర్గా నియమించారు. ఎస్టీఎఫ్ డీఐజీగా విధులు నిర్వహిస్తున్న పినాక మిశ్రను పూరీ ఎస్పీగా బాధ్యతలు అప్పగించారు. ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అగర్వాల్కు మూడు రథాల పర్యవేక్షకునిగా నియమించారు. శాంతిభద్రతల ఏడీజీగా విధులు నిర్వహిస్తున్న ఐపీఎస్ సీనియర్ అధికారి సౌమ్యేంద్ర ప్రియదర్శికి పూరీ రథయాత్రలో పోలీసుల పర్యవేక్షణ బాధ్యత అప్పగిస్తూ హోంశాఖ ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. పూరీ వేడుకలు ముగిసే వరకు ఆయన అక్కడే ఉండి విధులు నిర్వహిస్తున్న అధికారులు, పోలీసులకు సూచనలిస్తారు.

### తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుగా
# దరువు అంజన్న నియామకం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సలహా కమిటీ మెంబర్ గా ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న భాషా సాంస్కృతిక, ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు నియామక పత్రాలు అందజేశారు,
కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ పెడదారి పడుతున్న యువతను సన్మార్గంలో నడిచే విధంగా కార్యక్రమాలు చేపడుతూ, సమాజ అభివృద్ధికై కృషి చేస్తారు. ఈ సందర్భంగా దరువు అంజన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తమకు అప్పగించిన ఇట్టి మహత్తర కార్యక్రమాన్ని భుజాలపై వేసుకొని అమలుపరిచేలా కృషి చేస్తామని అన్నారు.

## శ్రీవారి సేవ కోసం వృత్తి నిపుణులకు ప్రత్యేక అప్లికేషన్
### టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి



తిరుమల: వృత్తి నిపుణులైన శ్రీవారి సేవకుల కోసం నెల రోజుల్లో ప్రత్యేక అప్లికేషన్ రూపొందించనున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సోమవారం వృత్తి నిపుణుల శ్రీవారి సేవపై జేఈవో వీరబ్రహ్మంతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణులను శ్రీవారి సేవ ద్వారా టీటీడీలో ముఖ్యమైన 10 విభాగాల్లో వారి సేవలను ఉపయోగించుకునేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.సాంకేతిక విభాగాల్లో కూడా సాంకేతిక నిపుణుల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించామని చెప్పారు. ప్రతి విభాగంలో అవసరాన్ని బట్టి శ్రీవారి సేవ ద్వారా వారి సేవలను వినియోగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణుల సేవలను వినియోగించుకుని టీటీడీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. కార్య నిర్వాహక ప్రక్రియలో సమస్యలు తలెత్తకుండా స్థానిక అనుమతులు తీసుకోవాలన్నారు.ముందుగా ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని ప్రవేశపెట్టి, తర్వాత పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. త్వరలోనే దీనిపై నిర్ధిష్ట ప్రక్రియా విధానాన్ని రూపొందించి సుస్థిర వ్యవస్థగా మార్చేందుకు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ జగదీష్, సీఈ సత్య నారాయణ, ఐటీ జీఎం శేషారెడ్డి, హెచ్ డీపీపీ సెక్రటరీ రఘురామ్, డిప్యూటీ ఈవో రాజేంద్ర, సోమన్నారాయణ, సీఎండీ శ్రీమతి నర్మదా, డీఈవో శ్రీ వెంకట సునీలు, డీసీఎఫ్ శ్రీ శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ట్రబుల్ షూటర్ ఐజిపి వి. సత్యనారాయణ
## వీడ్కోలు సభలో డిజిపి డాక్టర్ జితేందర్

● విధి నిర్వహణలో సక్రమంగా పనిచేసిన అధికారులు ప్రజల్లో హీరోలు
● ప్రజల కోసం పనిచేసిన అధికారులకు గుర్తింపు ఉంటుంది
● ఐ జి పి వి. సత్యనారాయణ ఎందరో పోలీసు అధికారులకు ఆదర్శం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉద్యోగ విరమణ పొందుతున్న మట్టి జోన్బి 11ఐజిపి వి. సత్యనారాయణ పోలీస్ శాఖలో ట్రబుల్ షూటర్ గా గుర్తింపు పొందాడని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ ఐపీఎస్ ఆయనను ప్రశంసించారు. డిజిపి కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఐజిపికి వీడ్కోలు సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఐపిఎస్ అధికారులు ఐజిపి నిర్వహించిన వివిధ ఉద్యోగ బాధ్యతల గురించి వివరించారు. ఈ సందర్భంగా డిజిపి డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ ఐజిపి సత్యనారాయణ ఉద్యోగ నిర్వహణలో ఎస్సై నుండి మొదలుకొని డిఎస్పీగా ఎంపికై ఐజిపిగా ఉద్యోగ విరమణ పొందుతున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ఎన్నో సమస్యలను పరిష్కరించారని తెలియజేశారు. అప్పగించిన బాధ్యతలను తన పరిధిలోని ఇతర శాఖల అధికారులతోనూ సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించారని కొనియాడారు. విస్తృతమైన ప్రజా సంబంధాలను కలిగి ఉండి, ఎదురైన సమస్యలను ఉత్సాహంగా ముందుకు వెళ్లి పరిష్కరించారని మెచ్చుకున్నారు. ఉద్యోగ బాధ్యతలు ప్రారంభించిన మొదటి రోజు, చివరి రోజున కూడా తన పరిధిలో జరిగిన అగ్నిప్రమాదం సంఘటన స్థలానికి వెళ్లి పర్యవేక్షించారని విధి నిర్వహణ పట్ల ఐజిపి కి ఉన్న అంకితభావం పోలీస్ అధికారులకు ఆదర్శమని అభిప్రాయపడ్డారు. మత సంఘర్షణలు తలెత్తినప్పుడు, ఇతర శాంతిభద్రతల సమస్యలు ఎదురైనప్పుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేశారని డిజిపి అన్నారు.
హైదరాబాద్ నగర సౌత్ జోన్ డిసిపి గా స్థానికులకు సుపరిచితులని, అప్పటి సీఎం సెక్యూరిటీ అధికారిగా, కరీంనగర్, రామగుండం కమిషనర్ గాను, ప్రస్తుతం మల్టీజోన్ బి11 ఐజిపిగా సమర్థంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల అడిషనల్ డిజిపి శ్రీ మహేష్ ఎం భగవత్ ఐపిఎస్ మాట్లాడుతూ.... ఉద్యోగ విరమణ పొందడం ప్రతి ఒక్క ఉద్యోగికి ఏదో ఒక రోజు వస్తుందని విధి నిర్వహణలో ఉన్నన్ని రోజులు ఐజిపి వి.సత్యనారాయణ సమర్థంగా పని చేశారని అభినందించారు. ఐజిపి ఉద్యోగ విరమణ రోజున కూడా సంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాద సంఘటనను పర్యవేక్షించి వచ్చారని తెలిపారు. ఉద్యోగ విరమణ తర్వాత కూడా ఐజిపి ఆరోగ్యంతో ,ఉత్సాహంతో భవిష్యత్ ప్రణాళికను చేపట్టాలని ఆకాంక్షించారు. ఐజిపి లు ఎస్ చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్, ఎం. రమేష్ ఐపిఎస్, రమేష్ నాయుడు ఐపిఎస్, శ్రీ శ్రీనివాస్ ఐపిఎస్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఐపిఎస్, ఏఐజి రమణ కుమార్ తదితరులు ఐజిపి సత్యనారాయణ తో తమ అనుభవాలను వివరించారు.
తనకు జరిగిన వీడ్కోలుకు ధన్యవాదాలు తెలుపుతూ ఎస్సైగా ఉద్యోగ బాధ్యతలో చేరిన తాను, డీఎస్పీగా ఎంపికై ఐజిపి వరకు వివిధ ప్రాంతాల్లో పనిచేశానన్నారు. శాంతిభద్రతల సమస్యలు ఎదురైనప్పుడు పోలీసు అధికారిగా చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వహించడం వల్ల ఉన్నతాధికారులు సహకరించారన్నారు.ఉన్నతాధికారుల, ప్రజల ఆకాంక్షల మేరకు తన బాధ్యత నిర్వర్తించానని తెలియజేశారు. దీని నిర్వహణలో ఎప్పుడు కులం, మతం, ప్రాంతం అని పక్షపాతం లేకుండా పని చేయడం వల్ల అందరి అందరి అభిమానం పొందగలిగానని అన్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఐజిపి వి .సత్యనారాయణ అన్నారు.



# అంతరిక్షంలో భారత్

# నిఘా నేత్రం

## 52 సైనిక ఉపగ్రహాలతో చైనా, పాక్‌కు చెక్

## హిందూ మహాసముద్రంపై భా రత్ డేగ కన్ను

**ఆపరేషన్ సిందూర్ తర్వాత సైనిక పరంగా మరింత బలోపేతమయ్యేందుకు భారత్ చర్యలు వేగవంతం చేసింది. పాకిస్థాన్, చైనాతో పాటు హిందూ మహాసముద్రంపై నిఘా కోసం 52 రక్షణ ఉపగ్రహాలను ప్రయోగించాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే రూ.26 వేలకోట్లకు పైగా నిధులను కేంద్రం కేటాయించింది. 2029 నాటికి మిలిటరీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు భవిష్యత్తులో నిఘా మిషన్ల కోసం భారత వైమానిక దళం హై-ఆల్టిట్యూడ్ ప్లాట్‌ఫామ్ సిస్టమ్ విమానాలపై దృష్టి సారించింది. నిరంతరం పర్యవేక్షణ ఇతర అవసరాల కోసం రూ.26,968 కోట్లు వెచ్చించనుంది. చైనా అంతరిక్షంలో ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే భారత్ కూడా ఈ చర్యలు చేపట్టింది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

స్పేస్ బేస్డ్ సర్వైలెన్స్ మూడోవిడత కార్యక్రమంలో భాగంగా ఇస్రో 21 ఉపగ్రహాలను ప్రయోగించనుంది. మిగిలిన 31 శాటిలైట్స్‌ను మూడు ప్రైవేటు సంస్థలు అభివృద్ధి చేసి కక్ష్యలోకి చేర్చనున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా తొలి ఉపగ్రహాన్ని 2026 ఏప్రిల్ నాటికి కక్ష్యలో ప్రవేశపెట్టాలని ఇస్రో భావిస్తోంది. 2029 చివరికల్లా మొత్తం మిలిటరీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇస్రో స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ టెక్నాలజీని ప్రైవేటు సంస్థలకు బదలాయించి వాటికి ఈ ప్రాజెక్టులో కీలక భాగస్వామ్యం ఇవ్వనుంది. అత్యవసర సమయాల్లో వేగంగా ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఇది ఉపయోగపడనుంది. లోఎర్త్, జియో స్టేషనరీ కక్ష్యలపై దృష్టిపెట్టే ఈ ప్రాజెక్టును ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ పర్యవేక్షించనున్నారు. చైనా యాంటీ శాటిలైట్ సామర్థ్యానికి కౌంటర్‌గా కూడా ఈ ప్రాజెక్టు ఉపయోగపడనుంది.కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఉపగ్రహాలను తక్కువ సమయంలో తక్కువ ఎత్తులోని భూకక్ష్య (లాయో, జియోస్టేషనరీ కక్ష్యకు త్వరగా పంపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. చైనా, పాకిస్తాన్‌లోని పెద్ద ప్రాంతాలను తక్కువ సమయంలో పదే పదే పర్యవేక్షించగలిగేలా పనిని వేగవంతం చేయాలని ప్రైవేట్ కంపెనీలకు ఇప్పటికే సూచనలు అందాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌లో సైనిక కార్యకలాపాలను పర్యవేక్షించడానికి భారతదేశం కార్టోసాట్ వంటి దేశీయ ఉపగ్రహాలను, విదేశీ వాణిజ్య ఉపగ్రహాలను ఉపయోగించింది. 52 ఉపగ్రహాల ఈ కొత్త శ్రేణి మన అబ్జర్వ్, ఓరియంట్, డిసైడ్, యాక్ట్ లూప్‌ను మరింత వేగవంతం చేస్తుంది.



**హై-ఆల్టిట్యూడ్ ప్లాట్‌ఫామ్ సిస్టమ్ విమానాల :** భారత వైమానిక దళం మూడు హై-ఆల్టిట్యూడ్ ప్లాట్‌ఫామ్ సిస్టమ్ విమానాలను కొనుగోలు చేయడానికి కూడా సన్నాహాలు చేస్తోంది. ఇవి స్ట్రాటో ఆవరణలో దీర్ఘకాలిక నిఘా నిఘా మిషన్లపై పనిచేసే పైలట్‌లెస్ విమానాలు.

**ఏప్రిల్ 2026 నాటికి అంతరిక్షంలో.. :** ఈ కార్యచరణలో భాగంగా, 'స్పేస్ బేస్డ్ సర్వైలెన్స్ ' మూడవ విడత ప్రణాళిక కింద ఇస్రో 21 ఉపగ్రహాలను ప్రయోగించనుంది. మిగతా 31 శాటిలైట్ల అభివృద్ధి బాధ్యతను మూడు ప్రైవేటు సంస్థలకు అప్పగించి, అవి స్వతంత్రంగా వాటిని కక్ష్యలోకి పంపనున్నాయి. ఈ ప్రాజెక్టు కింద తొలి శాటిలైట్‌ను ఏప్రిల్ 2026 నాటికి అంతరిక్షంలో ప్రవేశపెట్టనున్నారు. మొత్తం 52 శాటిలైట్లు 2029 చివరికి పూర్తి స్థాయిలో కక్ష్యలోకి చేరతాయి. ఈ ప్రణాళికలో ఒక భాగంగా, ఇస్రో అభివృద్ధి చేసిన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ టెక్నాలజీని ప్రైవేటు రంగ సంస్థలకు బదిలీ చేయనున్నారు. దీనివల్ల అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే శాటిలైట్లు ప్రయోగించేందుకు వీలవుతుంది.

**ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉపగ్రహ నిఘా :** లో ఎర్త్ ఆర్బిట్ ,జియో స్టేషనరీ ఆర్బిట్ లపై ప్రధానంగా దృష్టి సారించే ఈ ప్రాజెక్టును ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ పర్యవేక్షించనుంది. అంతేగాక, చైనా యాంటీ శాటిలైట్ వ్యవస్థల ఎదురుదాడికి ఇది సమర్థవంతంగా పని చేస్తుంది. ఇదిలా ఉండగా, ఆపరేషన్ సిందూర్ అమలు సమయంలో కూడా భారతదేశం పెద్దఎత్తున ఉపగ్రహ నిఘాను మోహరించింది. ఇందులో ఇస్రో రూపొందించిన ఉపగ్రహాల తోపాటు,ఇతర అంతర్జా తీయ మద్దతును కూడా సద్వినియోగం చేసుకుంది. ప్రస్తుతం భారత వద్ద సుమారు 9 నుండి 11 మిలిటరీ శాటిలైట్లు ఉన్నాయి. వీటి ద్వారా వచ్చిన సమాచారాన్ని ఇస్రో తక్షణమే సైనిక దళాలకు అందించింది. అలాగే, ఓ కమర్షియల్ గ్లోబల్ శాటిలైట్ ఆపరేటర్ నుంచి ఫొటోలను కూడా సేకరించింది. భారత్‌కు యుద్ధరంగాల్లో రియల్‌టైమ్ డేటా తక్షణమే అందే అవకాశాలు ఉన్నాయి. దీనితో పాటు, ఇస్రో సొంతంగా అభివృద్ధి చేసిన కార్టోశాట్ శ్రేణిలోని ఉపగ్రహాలను కూడా మిషన్ కోసం వినియోగించింది. ఇవి ఆధారంగా సైనిక దళాలు ఖచ్చితమైన వ్యూహంతో పాకిస్థాన్ సైనిక స్థావరాలపై దాడులు జరిపాయి. అంతేకాకుండా, అమెరికాకు చెందిన మ్యాక్సర్, ఐరోపాకు చెందిన సెంటినెల్ వంటి అంతర్జాతీయ సంస్థల సేవలను కూడా భారత్ వినియోగించింది. ఇవి రోజుకు ఒక్కసారి చిత్రాలను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించగా, మన దేశపు శాటిలైట్లు ప్రతి 14 రోజులకు ఒకసారి పీరియాడిక్ డేటాను అందించగలవు. తాజాగా చేపట్టిన ఈ కొత్త ప్రాజెక్టు విజయవంతమైతే, భారత్‌కు యుద్ధరంగాల్లో రియల్‌టైమ్ డేటా తక్షణమే అందే అవకాశాలు మెరుగుపడతాయి.

### వచ్చే ఐదేండ్లలో ప్రయోగిస్తాం : 'ఇన్-స్పేస్' చీఫ్ గోయెంకా



అంతరిక్ష ఆధారిత నిఘా సామర్థ్యాల్ని పెంచుకునేందుకు భారత్.. రోదసిలో 52 నిఘా శాటిలైట్ల సమూహాన్ని వచ్చే ఐదేండ్లలో ఏర్పాటుచేయబోతున్నట్టు 'ఇన్-స్పేస్' చైర్మెన్ పవన్‌కుమార్ గోయెంకా ప్రకటించారు. సగం ఉపగ్రహాలను ప్రైవేట్ రంగం నుంచి తీసుకుంటామని, మిగతావి ఇస్రో నుంచి వస్తాయని ఆయన ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పేర్కొన్నారు.

మరోవైపు, చైనా అంతరిక్షంలో తన బలాన్ని నిరంతరం పెంచుకుంటోంది. 2010లో కేవలం 36 ఉపగ్రహాలతో ప్రారంభమైన చైనా సైనిక అంతరిక్ష కార్యక్రమం 2024 నాటికి 1,000 కంటే ఎక్కువ ఉపగ్రహాలను చేరుకుంది. వీటిలో 360 ఉపగ్రహాలు ప్రత్యక్ష నిఘాతో పాటు నిఘా కార్యకలాపాల కోసం నిరంతరం పనిచేస్తున్నాయి. గత సంవత్సరం పిఎల్‌ఏ ఏరోస్పేస్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఆధునిక యుద్ధంలో అంతరిక్షాన్ని 'అంతిమ హై గ్రౌండ్'గా పరిగణిస్తున్నట్లు చైనా స్పష్టం చేసింది.చైనా ఉపగ్రహాలు ఇప్పుడు లియో లో డాగ్‌ఫైటింగ్ వంటి సంక్లిష్టమైన యుద్ధ వ్యూహాలను కూడా అభ్యసిస్తున్నాయి. తద్వారా శత్రు అంతరిక్ష ఆస్తులను ట్రాక్ చేసి నాశనం చేయవచ్చు. భారతదేశం ఇప్పుడు తన సైనిక నిఘా సామర్థ్యాలకు కొత్త కవచాన్ని అందించడంలో నిమగ్నమై ఉండటానికి ఇదే కారణం. ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారతదేశం అంతరిక్ష రంగంలో వేగంగా వేస్తున్న అడుగులు భవిష్యత్తులో చైనా-పాకిస్తాన్ వంటి ప్రత్యర్థులను ఎదుర్కోవడంలో గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయి.

స్పేస్ బేస్ సర్వైలెన్స్ ఎస్‌బీఎస్ మూడో విడత కార్యక్రమంలో భాగంగా ఇస్రో 21 శాటిలైట్‌లను పంపించనుంది. ఆ తర్వాత మిగిలిన 31 ఉపగ్రహాలను మూడు వేరే ప్రైవేటు సంస్థలు అభివృద్ధి చేసి అంతరిక్షంలోకి పంపించనున్నాయి. అయితే మొదటి శాటిలైట్‌ను వచ్చే ఏడాది ఏప్రిల్‌లో కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. 2029 నాటికి మొత్తం ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చనున్నారు. ఇదిలాఉండగా ఆపరేషన్ సిందూర్ కోసం కూడా భారత్ భారీగా ఉపగ్రహాలను మోహరించింది. మన దేశంలో ప్రస్తుతం 911 మిలిటరీ ఉపగ్రహాలు ఉన్నాయి. ఇస్రో ఈ శాటిలైట్ల నుంచి నిరంతర డేటాను దళాలలకు పంపించింది. అలాగే ఓ కమర్షియల్ గ్లోబల్ ఆపరేటర్ నుంచి కూడా ఫొటోలు సేకరించింది.

**సెంటినెల్ సేవలు :** ఇస్రో వినియోగించే కార్టోశాట్ సిరీస్‌లో ఉన్నవాటిని కూడా రంగంలోకి దించింది. వీటి ద్వారానే మన ఆర్మీ పక్కా ప్లానింగ్ చేసి పాక్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశాయి. అమెరికాకు చెందిన మ్యాక్సర్, యూరప్‌కు చెందిన సెంటినెల్ సేవలు కూడా భారత్ వినియోగించింది. వీటిని రోజుకు అయినా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇక భారత్‌కు చెందిన ఉపగ్రహాలు పీరియాడిక్ డేటాను 14 రోజులకు ఒకసారి తీసుకునే ఛాన్స్ ఉంటుంది. అయితే ఇప్పుడు భారత్ చేపట్టిన ప్రాజెక్ట్ పూర్తయితే యుద్ధరంగంలో భారత్ చేతిలోకి రియల్‌టైమ్ డేటా వేగంగా అందేందుకు ఆస్కారం ఉంటుంది.



## భారత్ మిలటరీ ఉపగ్రహాలు

భారత్ వద్ద 9 నుంచి 11 మిలిటరీ ఉపగ్రహాలు ఉన్నాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇస్రో వీటి నుంచి డేటాను నిరంతరం సైనిక బలగాలకు చేరవేసింది. దీంతో పాటు ఓ కమర్షియల్ గ్లోబల్ ఆపరేటర్ నుంచి చిత్రాలను సేకరించింది. ఇస్రో సొంతంగా వాడే కార్టోశాట్ సిరీస్‌ను కూడా రంగంలోకి దించింది. వీటి ఆధారంగా మన దళాలు పక్కా ప్రణాళిక రచించి, పాక్ సైనిక స్థావరాలను దెబ్బతీశాయి. అమెరికాకు చెందిన మ్యాక్సర్, ఐరోపాకు చెందిన సెంటినెల్ సేవలు కూడా భారత్ వినియోగించుకుంది. వీటి ద్వారా రోజుకు ఒకసారి అయినా చిత్రాలను డౌన్‌లోడ్స్ చేసుకునే వీలు ఉంటుంది. ఇక మన దేశానికి చెందిన ఉపగ్రహాలు పీరియాడిక్ డేటాను 14 రోజులకు ఒకసారి తీసుకొనే అవకాశం ఉంది. తాజాగా చేపట్టిన ప్రాజెక్టు పూర్తయితే భారత్ చేతికి యుద్ధరంగంలోని రియల్‌టైమ్ డేటా వేగంగా అందే అవకాశం ఉంది.

మొదటి ఉపగ్రహం ఏప్రిల్ 2026 నాటికి ప్రయోగించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. 2029 చివరి నాటికి మొత్తం 52 ఉపగ్రహాలన్నీ అంతరిక్షంలోకి చేరుకుంటాయి. ఈ ప్రాజెక్ట్ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ ఆధ్వర్యంలోని డిఫెన్స్ స్పేస్ ఏజెన్సీ (%ఱూూ%) పర్యవేక్షణలో పూర్తవుతుంది.



# టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసింది వీరే!





క్రికెట్లో పొట్టి ఫార్మాట్ అభిమానులను ఉర్రూతలూగిస్తున్నా టెస్ట్ క్రికెట్ ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదు. ఇప్పటికీ సిసలైన క్రికెట్గా టెస్టులను పరిగణిస్తున్నారంటే.. లాంగ్ ఫార్మాట్ సత్తా ఏపాటిదో మనకు అర్థమవుతుంది. ప్రస్తుతం భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య టెస్ట్ సిరీస్ నడుస్తోంది. శుబ్మన్ గిల్ నాయకత్వంలోని టీమిండియా మొదటి మ్యాచ్లో పరాజయం చవిచూసింది. ఇంకా 4 మ్యాచ్లు జరగాల్సివుంది. చూద్దాం టీమిండియా ఏం చేస్తుందో.

అదలావుంచితే టెస్ట్ క్రికెట్లో అత్యధికంగా ఎల్బీడబ్ల్యూ వికెట్లు సాధించిన బౌలర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. లెగ్ బిఫోర్ వికెట్ సంక్షిప్త నామమే ఎల్బీడబ్ల్యూ. పటిష్టమైన లైన్, లెంగ్తో యార్కర్లు సంధించి వికెట్ల ముందు బ్యాటర్లను దొరకబుచ్చుకోవడం అద్భుతమైన కళ. ఎందరో దిగ్గజ బౌలర్లు ఈ కళలో ప్రావీణ్యం సంపాదించి తమ జాతీయ జట్ల విజయాల్లో కీలకపాత్ర పోషించారు. బ్యాటర్లు క్రీజులో పాతుకుపోయి క్యాచవుట్లు, వికెట్లు ఇవ్వడానికి ఇష్టపడని సందర్భంలో బౌలర్లు ఎక్కువగా యార్కర్లు సంధిస్తూ ఎల్బీడబ్ల్యూ కోసం ప్రయత్నిస్తుంటారు.

**నంబర్ 1 మనోడే**

టెస్ట్ క్రికెట్లో అత్యధికంగా ఎల్బీడబ్ల్యూ వికెట్లు సాధించిన బౌలర్లలో మనోడే ముందున్నాడు. 'జంబో'గా ప్రసిద్ధుడైన టీమిండియా స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే అందరికంటే ఎక్కువగా 156 ఎల్బీడబ్ల్యూ వికెట్లు దక్కించుకుని టాప్లో నిలిచాడు. 132 టెస్టులు ఆడిన అతడు మొత్తం 619 వికెట్లు పడగొట్టాడు. కుంబ్లే లెగ్ బ్రేక్ గూగ్లీ బౌలింగ్, అతడి నిబద్ధత గురించి క్రికెట్ అభిమానులందరికీ బాగా తెలుసు. అందుకే ఇప్పటికీ టెస్టుల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన ఇండియన్ బౌలర్గా కుంబ్లేనే కొనసాగుతున్నాడు.

**ముత్తయ్య ఏ 150**

టెస్టుల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన శ్రీలంక లెజెండరీ బౌలర్ ముత్తయ్య మురళీధరన్ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. 150 ఎల్బీడబ్ల్యూ వికెట్లు అతడి ఖతాలో ఉన్నాయి. 133 టెస్టులు ఆడిన మురళీధరన్ ఓవరాల్గా 800 వికెట్లు సాధించి ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు. అతడి జీవిత కథ ఆధారంగా తమిళంలో '800' పేరుతో సినిమా కూడా వచ్చింది.

**వారెవా..వార్న్**

ఆస్ట్రేలియా స్పిన్ దిగ్గజం షేన్ వార్న్ 138 ఎల్బీడబ్ల్యూ వికెట్లు సాధించాడు. స్లైడర్, ఫ్లిప్పర్, గూగ్లీలతో బ్యాటర్లను బోల్తా కొట్టించడంలో చేయి తిరిగిన వార్న్.. తన కెరీర్లో 145 టెస్ట్ మ్యాచ్లు ఆడి 708 వికెట్లు పడగొట్టాడు. అత్యధిక ఎల్బీడబ్ల్యూ వికెట్లు సాధించిన బౌలర్లో మొదటి మూడు స్థానాల్లోనూ స్పిన్నర్లే నిలవడం విశేషం.

119 ఎల్బీడబ్ల్యూ వికెట్లు తీసిన పాకిస్థాన్ దిగ్గజ బౌలర్ వసీం అక్రం ఈ జాబితాలో 4వ స్థానంలో నిలిచాడు. టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 117 ఎల్బీడబ్ల్యూ వికెట్లుతో 5వ స్థానంలో ఉన్నాడు. గ్లెన్ మెక్గ్రాత్ (113), కపిల్ దేవ్ (111), వకార్ యూనిస్ (110), రంగన హెరాత్ (108), స్టువర్ట్ బ్రాడ్ (101) టాప్ టెన్లో ఉన్న మిగతా బౌలర్లు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన టాప్ 10 బౌలర్లలో ఐదుగురు స్పిన్నర్లు, ఐదుగురు ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. ఈ 10 మంది బౌలర్లు టెస్ట్ క్రికెట్లో తమదైన ముద్ర వేసి ఔత్సహిక బౌలర్లకు ప్రేరణగా నిలిచిన వారే.

### జొకోవిచ్ సాధించేనా?

# 25వ గ్రాండ్స్లామ్ టైటిల్ వేటలో సెర్బియా దిగ్గజం



**అల్కరాజ్, సినెర్ల నుంచి గట్టిపోటీ నేటి నుంచి వింబుల్డన్ టోర్నీ**

రెండేళ్ల క్రితం యూఎస్ ఓపెన్లో విజేతగా నిలిచి సెర్బియా దిగ్గజం నొవాక్ జొకోవిచ్ తన కెరీర్లో 24వ గ్రాండ్స్లామ్ సింగిల్స్ టైటిల్ సాధించాడు. ఈ క్రమంలో టెన్నిస్ చరిత్రలోఅత్యధిక గ్రాండ్స్లామ్ సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన ప్లేయర్గా మార్గరెట్ కోర్ట్ (ఆస్ట్రేలియా) పేరిట ఉన్న రికార్డును జొకోవిచ్ సమం చేశాడు. మరొక్క గ్రాండ్స్లామ్ టైటిల్ సాధిస్తే జొకోవిచ్ ఎవరికీ సాధ్యం కాని ఘనతను తన పేరిట లిఖించుకుంటాడు. అయితే గత ఆరు గ్రాండ్స్లామ్ టోర్నీలలో ఈ సెర్బియా స్టార్కు నిరాశే ఎదురైంది. గతేడాది యూఎస్ ఓపెన్లో మూడో రౌండ్లో నిష్క్రమించిన జొకోవిచ్ మిగతా ఐదు గ్రాండ్స్లామ్ టోర్నీల్లో కనీసం సెమీఫైనల్ చేరుకున్నాడు. నిరుడు వింబుల్డన్ టోర్నీలో ఫైనల్లోకి ప్రవేశించిన జొకోవిచ్ స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ దూకుడుకు రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకున్నాడు. ఈ సంవత్సరం ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్లలో సెమీఫైనల్ చేరిన జొకోవిచ్ తనకెంతో కలిసొచ్చిన వింబుల్డన్ టోర్నీలో 'రికార్డు' టైటిల్ను అందుకోవాలని మరోసారి ప్రయత్నించనున్నాడు. లండన్: గత ఆరు వింబుల్డన్ గ్రాండ్స్లామ్ టోర్నీలలో సెర్బియా దిగ్గజం నొవాక్ జొకోవిచ్ ఫైనల్ చేరుకున్నాడు. నాలుగుసార్లు గెలిచి, రెండుసార్లు రన్నరప్గా నిలిచాడు. ఏడోసారి కూడా టైటిల్ ఫేవరెట్స్లో ఒకరిగా జొకోవిచ్ బరిలోకి దిగుతున్నాడు. నేటి నుంచి మొదలయ్యే ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో జొకోవిచ్ స్థాయికి తగ్గట్టు ఆడితే సెమీఫైనల్ వరకు చేరుకోవడం ఖాయం. అయితే తన 25వ గ్రాండ్స్లామ్ టైటిల్ కల నిజం కావాలంటే మాత్రం సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్లో జొకోవిచ్ తన అత్యుత్తమ ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. అంతా అనుకున్నట్లు జరిగితే సెమీఫైనల్లో జొకోవిచ్ ప్రత్యర్థి గా ప్రపంచ నంబర్వన్, టాప్ సీడ్ యానిక్ సినెర్ (ఇటలీ), ఫైనల్లో రెండో సీడ్, డిఫెండింగ్ చాంపియన్ కార్లోస్ అల్కరాజ్ (స్పెయిన్) ఎదురవుతారు. గత రెండేళ్లలో జొకోవిచ్ తుది పోరులో అల్కరాజ్ చేతిలోనే ఓడిపోయి రన్నరప్ ట్రోఫీలతో సరిపెట్టుకున్నాడు. ఇప్పటికే ఏడుసార్లు వింబుల్డన్ చాంపియన్గా నిలిచిన 38 ఏళ్ల జొకోవిచ్ వచ్చే ఏడాదికల్లా ఏమేరకు ఫిట్గా ఉంటాడో చెప్పలేం. సినెర్, అల్కరాజ్ రూపంలో ఇద్దరు స్టార్స్ దూసుకురావడంతో జొకోవిచ్ 25వ గ్రాండ్స్లామ్ టైటిల్ నిజం కావాలంటే వింబుల్డన్కు మించిన మరో అవకాశం లేదనే చెప్పాలి. మంగళవారం జరిగే తొలి రౌండ్లో ప్రపంచ 40వ ర్యాంకర్ అలెగ్జాండర్ ముల్లర్ (ఫ్రాన్స్)తో జొకోవిచ్ ఆడనున్నాడు. మరోవైపు కెరీర్లో ఫైనల్ చేరిన ఐదు గ్రాండ్స్లామ్ టోర్నీల్లోనూ విజేతగా నిలిచిన అల్కరాజ్పై మరోసారి అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఈసారి అల్కరాజ్ విజేతగా నిలిస్తే జాన్ బోర్గ్ (స్వీడన్), పీట్ సంప్రాస్ (అమెరికా), రోజర్ ఫెడరర్ (స్విట్జర్లాండ్), జొకోవిచ్ తర్వాత వింబుల్డన్ టోర్నీలో 'హ్యాట్రిక్ టైటిల్స్' నెగ్గిన ఐదో ప్లేయర్గా నిలుస్తాడు. నేడు జరిగే తొలి రౌండ్ మ్యాచ్లో ఫాబియో ఫాగ్నిని (ఇటలీ)తో అల్కరాజ్ పోటీపడతాడు. టాప్ సీడ్ సినెర్ తొలి రౌండ్లో తన దేశానికి చెందిన లుకా నార్డీతో ఆడతాడు. ఈసారీ కొత్త చాంపియన్ వచ్చేనా! మహిళల సింగిల్స్ విభాగంలో కచ్చితమైన ఫేవరెట్స్ ఎవరూ కనిపించడం లేదు. పచ్చిక కోర్టులపై జరిగే వింబుల్డన్ టోర్నీలో 2017 నుంచి ప్రతి ఏడాది మహిళల సింగిల్స్లో కొత్త చాంపియన్ అవతరించారు. ఈ నేపథ్యంలో డిఫెండింగ్ చాంపియన్ బార్బరా క్రెజికోవా (చెక్ రిపబ్లిక్) తన టైటిల్ను నిలబెట్టుకుంటుందా లేదో వేచి చూడాలి. తొలి రౌండ్లో ఫిలిప్పీన్స్ సంచలనం అలెగ్జాండ్రా ఇయాలాతో క్రెజికోవా తలపడుతుంది. ప్రపంచ నంబర్వన్, రిబాకినా (కజకిస్తాన్), జాస్మిన్ పావోలిని (ఇటలీ), మాడిసన్ కీస్ (అమెరికా), స్వియాటెక్ (పోలాండ్) ఈసారి టైటిల్ రేసులో ఉన్నారు.

# సిక్సర్ బాది.. గుండెపోటుతో కుప్పకూలి.. పిచ్పైనే ప్రాణాలొదిలి!




పంజాబ్లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. స్థానిక క్రికెటర్ పిచ్పైనే ప్రాణాలొదిలాడు. ఉత్సాహంగా మ్యాచ్ ఆడుతున్న అతడు.. సిక్సర్ బాదిన వెంటనే గుండెపోటుతో కుప్పకూలాడు. ఆస్పత్రికి తీసుకువెళ్లేలోపే అతడు మరణించినట్లు సమాచారం. మృతుడిని హర్జీత్ సింగ్గా గుర్తించారు. కాగా ఫిరోజ్పూర్లోని డీఏవీ పాఠశాల మైదానంలో రెండు జట్లు క్రికెట్ మ్యాచ్లో తలపడుతున్నాయి. ఈ క్రమంలో బ్యాటింగ్కు దిగిన హర్జీత్.. సిక్సర్తో అలరించాడు. అయితే, ఆ వెంటనే పిచ్ మధ్యలోకి వచ్చిన అతడు ఒక్కసారిగా కుప్పకూలాడు.

ఇంతలో సహచర ఆటగాళ్లు వచ్చి హర్జీత్ను పైకిలేపే ప్రయత్నం చేశారు. పరిస్థితిని గమనించి సీపీఆర్ (కార్డియోపల్మనరీ రిససిటేషన్) చేశారు. కానీ అప్పటికే అతడు స్పృహ కోల్పోయిన అతడిలో ఎలాంటి చలనం కనిపించలేదు. గుండెపోటు కారణంగా హర్జీత్ అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది.

**సిక్సర్బా ది ఆవెంటనే**

కాగా సిక్సర్బాది ఆ వెంటనే అతడు కుప్పకూలిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్గా మారగా.. హర్జీత్ కుటుంబానికి నెటిజన్లు సానుభూతి తెలుపుతున్నారు. కాగా గతేడాది కూడా ఇలాంటి ఘటనే జరిగింది. 35 ఏళ్ల క్రికెటర్ ఒకరు పుణెలోని గర్వారే స్టేడియంలో మ్యాచ్ ఆడుతూనే గుండెపోటుకు గురయ్యాడు.

ఓపెనర్గా బ్యాటింగ్కు వచ్చిన ఇమ్రాన్ పటేల్ అనే వ్యక్తి కాసేపటికే ఛాతీలో నొప్పి వస్తుందని చెప్పి.. ఫీల్డ్ అంపైర్ల అనుమతితో మైదానాన్ని వీడాడు. కానీ పెవిలియన్ చేరేలోపే అతడు కుప్పకూలిపోయాడు. పూర్తి ఫిట్గా, ఆరోగ్యంగా ఉన్నప్పటికీ అతడు గుండెపోటు కారణంగా మృతి చెందడం గమనార్హం. ఆల్రౌండర్ అయిన ఇమ్రాన్ మైదానంలో ఎంతో చురుగ్గా ఉండేవాడని.. దురదృష్టవశాత్తూ అతడిని కోల్పోయామని తోటి ఆటగాళ్లు, స్నేహితులు విచారం వ్యక్తం చేశారు.

# ప్రొ లీగ్ నుంచి భారత జట్టు అవుట్



బెర్లిన్: అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొ లీగ్ నుంచి భారత మహిళల జట్టు నిష్క్రమించింది. ఆదివారం 2024-2025 సీజన్ ముగిసింది. చివరిదైన యూరోపియన్ అంచె పోటీల్లో ఆడిన అన్ని మ్యాచ్లు ఓడిపోయిన భారత్ చివరిదైన తొమ్మిదో స్థానంలో నిలిచి ప్రొ లీగ్ నుంచి అవుటైంది. చైనాతో జరిగిన ఆఖరి మ్యాచ్లో భారత్ 2-3 గోల్స్ తేడాతో ఓడిపోయింది. భారత జట్టుకు సునెలితా టొప్పో (9వ నిమిషంలో), రుతుజా (38వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. చైనా నుంచి జంగ్ ఇంగ్ (19వ, 39 నిమిషాల్లో) రెండు గోల్స్ చేయగా... జు వెన్ యు (53వ నిమిషంలో) ఒక గోల్ సాధించింది.

నిజానికి శనివారం చైనాతో జరిగిన తొలి మ్యాచ్ ఓటమితోనే ప్రొ లీగ్ బెర్త్ గల్లంతయ్యింది. అయితే అసాధ్యమైన భారీ గోల్స్ తేడాతో పేపర్లో ఉన్న అవకాశం తాజా పరాజయంతో దూరమైంది. తొమ్మిది జట్లు పోటీపడిన ఈ లీగ్లో భారత్ 16 మ్యాచ్లాడి 10 పాయింట్లతో అట్టడుగున నిలిచింది. ఇలా ఆఖరి స్థానంలో నిలిచిన జట్టు ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్ నుంచి అనర్హతకు గురవుతుంది. మళ్లీ లీగ్లోకి అర్హత సంపాదించాలంటే వచ్చే ఏడాది ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్లో ఆడిన అందులో మెరుగైన స్థానం సాధిస్తేనే ప్రొ లీగ్ బెర్త్ లభిస్తుంది.

# ఫైనల్లో తన్వి, ఆయూష్






అయోవా (అమెరికా): సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో భారత షట్లర్లు తన్వి శర్మ, ఆయూష్ శెట్టి ఫైనల్లోకి ప్రవేశించారు. ఆదివారం మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో తన్వి 21-14, 21-16తో పొలీనా బరోవా (ఉక్రెయిన్)ను ఓడించింది. కెరీర్లో బరోవాతో రెండు మ్యాచ్లు ఆడిన తన్వి.. రెండింట్లోనూ నెగ్గింది. తుది పోరులో బీవెన్ జాంగ్ (అమెరికా)తో భారత అమ్మాయి తలపడనుంది. పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో ఆయూష్ 21-23, 21-15, 21-14తో చో తియెన్ (చైనీస్ తైపీ)ని ఓడించాడు. టైటిల్ సమరంలో మూడో సీడ్ బ్రయాన్ యంగ్ (కెనడా)ను ఆయూష్ ఢీకొంటాడు. మరో సెమీస్లో యంగ్ 21-10, 21-12తో లివో ఫు (చైనీస్ తైపీ)పై నెగ్గాడు.

### మళ్లీ ఓడిన భారత మహిళలు
### ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్

బెర్లిన్: ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్లో భారత మహిళల జట్టు వరుసగా ఎనిమిదో పరాజయం చవిచూసింది. ఆదివారం జరిగిన మ్యాచ్లో 2-3తో చైనా చేతిలో కంగుతింది. భారత్ తరపున సునేలితా (9వ నిమిషం), రుతుజ (38వ) చెరో గోల్ కొట్టారు. చైనా జట్టులో జాంగ్ యింగ్ రెండు గోల్స్ (19వ, 39వ) గోల్స్ కొట్టగా.. జు వెన్యు (53వ) ఓ గోల్ సాధించింది. 16 మ్యాచ్ల నుంచి 10 పాయింట్లు మాత్రమే సాధించిన భారత్.. 9 జట్ల టోర్నీలో అట్టడుగున నిలిచింది. దీంతో ప్రొ లీగ్ నుంచి ద్వితీయ శ్రేణి టోర్నమెంట్ నేషన్స్ కప్నకు పడిపోయింది. ఈ మ్యాచ్ కన్నా ముందు జరిగిన మ్యాచ్లో జర్మనీ 4-2తో ఇంగ్లాండ్ను ఓడించింది. అప్పుడే భారత్కు పాయింట్ల పట్టికలో చివరి స్థానం ఖరారైంది. నిబంధనల ప్రకారం ఆఖరి స్థానంలో నిలిచిన జట్టు వచ్చే సీజన్లో నేషన్స్ కప్లో ఆడాల్సివుంటుంది. అందులో విజేతగా నిలిచిన జట్టుకు 2026-27 ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్లో స్థానం లభిస్తుంది.

# ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు డిఫరెంట్ లేయర్స్ ఉన్న "తమ్ముడు"



"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. "తమ్ముడు" సినిమా జూలై 4న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను జరిగిన ఇంటర్వ్యూలో తెలిపారు డైరెక్టర్ శ్రీరామ్ వేణు.

"తమ్ముడు" సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు డిఫరెంట్ లేయర్స్ ఉంటాయి. ట్రైలర్‌లో కథ ఎలా ఉండబోతుందో చెప్పాం. సెన్సార్ వాళ్లు కొన్ని కట్స్ చెప్పారు. మేము ఆ కట్స్ వద్దు అనుకున్నాం. ఒప్పుకుంటే యు బై ఎ సర్టిఫికెట్ ఇచ్చేవాళ్లు. సినిమాలోని ఎస్సెన్స్‌ను సరిగ్గా ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలనే కట్స్ లేకుండా ఎ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఇది మా అందరి ఉమ్మడి నిర్ణయం. దిల్‌రాజు ఒక్కరే ఈ డెసిషన్ తీసుకోలేదు. సినిమాలో అంతగా హింస లేదు. కొత్తగా వచ్చిన సెన్సార్ ఆఫీసర్స్ స్ట్రిక్ట్ గా ఉన్నారు. వాళ్లనూ తప్పు పట్టలేం. వారి గైడ్ లైన్స్ ప్రకారం వర్క్ చేస్తుంటారు. ఈ కథలో హీరోతో పాటు ఐదుగురు లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, దిత్య ముఖ్య మైన పాత్రలు చేశారు. హీరో అంటే ఇంత లెంగ్త్ ఉండాలి అనేది "తమ్ముడు"లో ఉండదు. హీరోతో పాటు ఐదుగురు వుమెన్ క్యారెక్టర్స్ బలంగా ఉంటాయి. విక్రమ్ లో కమల్ హాసన్ గారి క్యారెక్టర్ కథలో ఎలా ట్రావెల్ అవుతుందో అలా మా మూవీలోనూ ఉంటుంది. కథ ప్రకారమే తమ్ముడు టైటిల్ పెట్టాం. "తమ్ముడు" కథ విని దిల్ రాజు బడ్జెట్ గురించి ఆలోచించకుండా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. అంతకుముందు మా కాంబోలో ఐకాన్ మూవీ కోసం వర్క్ చేసుకున్నాం. ఆ తర్వాత ఈ మూవీ స్టార్ట్ చేశాం. ఈ కథకు సెట్ అయ్యే హీరో కోసం సెర్చ్ జరిగింది. నితిన్ బాగుంటాడని తీసుకున్నాం. ఓ దినపత్రికలో వచ్చిన ఆర్టికల్ స్ఫూర్తితో "తమ్ముడు" కథను సిద్ధం చేసుకున్నా. లయ పాత్ర కోసం ఒకప్పటి స్టార్ హీరోయిన్ ఒకరికి కథ చెప్పాను. ఆమెకు స్టోరీ, క్యారెక్టర్ నచ్చింది కానీ తన పర్సనల్ రీజన్స్ వల్ల నటించలేదు. అయితే మరోసారి ఇలాంటి క్యారెక్టర్ వస్తే తప్పకుండా నటిస్తానని చెప్పింది. ఆ తర్వాత లయ గారు ప్రాజెక్ట్ లోకి వచ్చారు. ఆమెది ఈ మూవీలో 90 డేస్ క్యారెక్టర్. తను బాగా సపోర్ట్ చేసి మూవీ ఫినిష్ చేసింది.

# 'యానిమల్'ని మించి వీరమల్లు విలన్.. తీర్చిదిద్దిన జ్యోతికృష్ణ?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. 'హరి హర వీరమల్లు' చిత్రానికి సంబంధించి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఇది పవన్ కళ్యాణ్ మొదటి పాన్ ఇండియా సినిమా కావడం విశేషం. అలాగే పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ కనిపించని విధంగా మొదటిసారి చారిత్రక యోధుడి పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇక 'యానిమల్' సినిమాలో తనదైన నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్.. 'హరి హర వీరమల్లు'లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్ర పోషిస్తుం డటం మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు. నిజానికి బాబీ డియోల్ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను ప్రారంభంలోనే చిత్రీకరించారు. కానీ, 'యానిమల్'లో బాబీ నటనను చూసిన తర్వాత దర్శకుడు జ్యోతి కృష్ణ 'హరి హర వీరమల్లు'లో ఆయన పాత్రను పునః రచించాలని నిర్ణయించుకున్నారు. ఆ పాత్రను సరికొత్తగా తీర్చిదిద్ది, మరింత శక్తివంతంగా మలిచారు. "యానిమల్ చిత్రంలో బాబీ డియోల్ నటన అద్భు తం. పాత్రకు సంభాషణలు లేకపోయినా, హావభావాల ద్వారానే భావోద్వేగాలను వ్యక్తపరి చిన ఆయన అసమాన ప్రతిభ ఆశ్చర్యపరిచింది. అందుకే మా సినిమాలో కూడా ఆయన పాత్ర కోణాన్ని మార్చి, పూర్తిగా సరికొత్త రూపం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను" అని జ్యోతి కృష్ణ అన్నారు.

జ్యోతి కృష్ణ దర్శకత్వ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్ని విభాగాల్లో తనదైన ముద్ర వేస్తున్నారు. బాబీ డియోల్ పోషించిన ఔరంగజేబు పాత్ర విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. బాబీ డియోల్ నటనలోని భావోద్వేగ లోతును తీసుకురావడం కోసం.. ఆ పాత్రను ఎంతగానో మెరుగుపరిచారు. జ్యోతి కృష్ణ దిద్దిన మెరుగులతో ఔరంగజేబు పాత్ర మరింత బలంగా, ఆకర్షణీయంగా మారింది.

యానిమల్ తర్వాత బాబీ డియోల్ సరికొత్త స్టార్‌డమ్ చూశారు. ఆ స్టార్‌డమ్ కి న్యాయం చేయడానికి మరియు ఆయనపై ఉన్న అంచనాలను అందుకోవడానికి ఔరంగజేబు పాత్రకు మరింత ఆకర్షణీయమైన ఆర్క్ అవసరమని జ్యోతి కృష్ణ భావించారు. అందుకే ఆ పాత్ర వ్యక్తిత్వం, నేపథ్య కథ, ఆహార్యం వంటి అంశాల్లో కీలక మార్పులు చేశారు.

# 'కన్నప్ప' మైల్ స్టోన్ చిత్రం అవుతుంది -డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



విష్ణు మంచు 'కన్నప్ప' చిత్రానికి అన్ని చోట్లా పాజిటివ్ టాక్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇక మౌత్ టాక్ పాజిటివ్‌గా ఉండటంతో రోజు రోజుకీ కలెక్షన్స్ పెరుగుతున్నాయి. అన్ని చోట్లా హౌస్ ఫుల్ బోర్డులు పడుతున్నాయి. ఈ క్రమంలో కన్నప్ప సినిమాను రాజకీయ ప్రముఖులు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ వంటి వారు ఆదివారం రాత్రి ప్రత్యేకంగా వీక్షించారు. వీరితో పాటుగా మోహన్ బాబు, విష్ణు వంటి వారు కూడా ఈ స్పెషల్ స్క్రీనింగ్‌లో సందడి చేశారు. 'కన్నప్ప' చిత్రాన్ని వీక్షించిన అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ .. "కన్నప్ప' చిత్రం ఊహకు మించి ఉంది. అర్జునుడిగా, తిన్నడిగా, కన్నప్పగా విష్ణు అద్భుతంగా నటించారు. ఇంత గొప్ప చిత్రం నిర్మించిన మోహన్ బాబు గారికి అభినందనలు. కథ, కథనం, విజువల్స్, యాక్టింగ్ అన్ని ఇలా గొప్పగా అనిపించాయి. ఇదొక మైల్ స్టోన్ చిత్రం అవుతుంది' అని అన్నారు.

# అల్లరి నరేష్ 'ఆల్కహాల్'



తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వైవిధ్యభరితమైన చిత్రాలతో సంచలన విజయాలను అందుకుంటోంది. హాస్య చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న అల్లరి నరేష్, వైవిధ్యభరితమైన చిత్రాలతోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అదే కోవలో మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడం కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. 'ఫ్యామిలీ డ్రామా' ఫేమ్ మెహర్ తేజ్ ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాని 'ఆల్కహాల్' అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. పోస్టర్‌లో అల్లరి నరేష్ ఆల్కహాల్‌లో మునిగిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇది భ్రమ, వాస్తవికత మధ్య జరిగే కథలా కనిపిస్తోంది. రుహాని శర్మ కథానాయికగా నటిస్తున్నారు. ప్రముఖ స్వరకర్త గిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. జిజు సన్నీ ఛాయాగ్రాహ కుడిగా వ్యవహరిస్తున్నారు. నిరంజన్ దేవరమానే ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 'ఆల్కహాల్' చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వెంకట్ ఉప్పుటూరి సహ నిర్మాత. నాగవంశీ వైవిధ్యభరితమైన చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ, వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ఇప్పుడు 'ఆల్కహాల్'తో మరో ఘన విజయాన్ని ఖాతాలో వేసుకోబోతున్నారనే నమ్మకాన్ని ఫస్ట్ లుక్ పోస్టర్ కలిగించింది.

# పూరి కనెక్ట్స్- జూలై మొదటి వారం నుంచి రెగ్యులర్ షూటింగ్



డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతితో కలిసి అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా మూవీ చేయబోతున్నారు. ప్రీ-ప్రొడక్షన్ పూర్తయిన ఈ చిత్రం త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది. నిర్మాతలు స్టార్ నటీనటులను ఒక్కొక్కరిగా పరిచయం చేయడం ఈ ప్రాజెక్ట్ చుట్టూ అంచనాలు పెరుగుతున్నాయి. ఈ అత్యంత ప్రతిష్టాత్మకమైన వెంచర్ ని పూరి జగన్నాథ్ పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో చార్మీ కౌర్ ప్రెజెంట్ గా, జె.బి. మోషన్ పిక్చర్స్ జె.బి. నారాయణ్ రావు కొండ్రోల్లా కొలాబరేషన్ తో నిర్మిస్తున్నారు. జె.బి. మోషన్ పిక్చర్స్‌తో కొలాబరేషన్ మూవీ గ్రాండియర్ ని మరింతగా పెంచుతోంది, దర్శకుడు పూరి జగన్నాథ్ సినిమాకి సంబధించిన అన్నీ విషయాల్లో చాలా కేర్ తీసుకుంటున్నారు. దేశవ్యాప్తంగా ప్రేక్షకులని అలరించే స్క్రిప్ట్, నటీనటులని ఎంపిక చేశారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, టబు, విజయ్ కుమార్ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు.

# త్వరలో థియేటర్స్‌లో 'కొత్తపల్లిలో



రానా దగ్గుబాటి కంటెంట్ డ్రివెన్ సినిమాలకు సపోర్ట్ ఇస్తున్నారు. ప్రొడ్యూస్ చేసినా, ప్రెజెంట్ చేసినా అతను యూనిక్ కథలకు మద్దతు ఇస్తూనే ఉన్నారు. తన బ్యానర్, స్పిరిట్ మీడియాలో రానా ఇప్పుడు న్యూ ప్రాజెక్ట్ 'కొత్త పల్లిలో ఒకప్పుడు' కోసం ప్రవీణ పరుచూరితో మరోసారి చేతులు కలిపారు. ఈ చిత్రం ద్వారా ప్రవీణ పరుచూరి దర్శకురాలిగా అరంగేట్రం చేస్తున్నారు. కొత్తపల్లిలో ఒకప్పుడు పల్లెటూరి సున్నితమైన హాస్యంతో కూడిన, లైట్ హార్టెడ్ ఎంటర్‌టైనర్. C/o కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య వంటి కల్ట్ ఫేవరెట్ చిత్రాలను నిర్మించిన ప్రవీణ ఇప్పుడు డైరెక్షన్‌లోకి అడుగుపెడుతున్నారు. ఇది ఒక నాస్టాల్జిక్, హ్యూమరస్, ఆలోచింపజేసే కథ. ఈ చిత్రం ఒక సంఘటన తర్వాత ఊహించని మలుపు తిరిగిన ఒక గ్రామ యువకుడి నేపథ్యంలో సాగుతుంది. లాస్ ఏంజిల్స్‌కు చెందిన అవార్డ్ విన్నింగ్ సినిమాటోగ్రాఫర్ 'కొత్తపల్లిలో ఒకప్పుడు' కు న్యూ విజువల్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తున్నారు. అద్భుతమైన పాటలు, డ్యాన్స్ సీక్వెన్సులు, హాస్యంతో కూడిన ఉపకథల ద్వారా ఈ చిత్రం సరికొత్త అనుభూతిని పంచబోతోంది.

# మాస్, క్లాస్ కలిసిన మేకోవర్ లో "కె-ర్యాంప్"



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " కె-ర్యాంప్". కిరణ్ అబ్బవరం హీరోగా నటి స్తున్న 11వ చిత్రమిది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తు న్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. "కె-ర్యాంప్" సిని మాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. కిరణ్ అబ్బవరం లుంగీ కట్టులో మాస్, క్లాస్ కలిసిన మేకోవర్‌లో ఆకట్టుకుంటున్నారు. బ్యాక్ గ్రౌండ్‌లో మందు బాటిల్స్‌తో డిజైన్ చేసిన లవ్ సింబల్ కనిపి స్తోంది. "K-ర్యాంప్" కిరణ్ అబ్బవరం కెరీర్‌లో మరో ఫ్రెష్ అటెంప్ట్ అవుతుందనే అంచ నాలు ఏర్పడుతు న్నాయి. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ దీపావళికి "K-ర్యాంప్" మూవీ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

# థాంక్యూ డియర్ అంటూ వి.వి.వినాయక్



మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా తోట శ్రీకాంత్ కుమార్ రచన దర్శకత్వంలో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం థాంక్యూ డియర్. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్యపాత్రలో కనిపిస్తూ వీర శంకర్, నాగ మహేష్, రవి ప్రకాష్, ఛత్రపతి శేఖర్, బలగం సుజాత, సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు కీలకపాత్రలు ఈ చిత్రంలో పోషించనున్నారు. సుభాష్ ఆనంద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా పి ఎల్ కే రెడ్డి డిఓపిగా పనిచేశారు. కాగా సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ ఈ చిత్ర టీజర్‌ను లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వివి వినాయక్ మాట్లాడుతూ... "రియల్ స్టార్ శ్రీహరి కుటుంబం నుండి వచ్చిన ధనుష్ రఘుముద్రి హీరోగా, హెబ్బా పటేల్, రేఖా నిరోషా హీరోయిన్లుగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న థాంక్యూ డియర్ చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. బాలాజీ నిర్మాతగా, శ్రీకాంత్ తోట దర్శకత్వంలో ఈ చిత్రం రానుంది. శ్రీహరి ఆశీర్వాదాలతో ధనుష్ భవిష్య త్తులో గొప్ప స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను" అన్నారు. హీరో ధనుష్ రఘుమూర్తి మాట్లాడుతూ... "మా థాంక్యూ డియర్ చిత్ర టీచర్ ను విడుదల చేసిన డైనమిక్ డైరెక్టర్ వివి వినాయక గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఆయన టీజర్ ను లాంచ్ చేయడం నాకు చాలా సంతోషకరంగా ఉంది" అన్నారు.

# 'సయారా' నుంచి 'ధన్' పాటపై మోహిత్ సూరి

'సయారా' నుంచి రానున్న 'ధన్' కోసం అర్జిత్ సింగ్, మిథున్, మోహి త్ సూరి సంగీత త్రయం తిరిగి వచ్చింది. ఈ ముగ్గురూ హిందీ చిత్ర పరిశ్రమలో అతిపెద్ద చారిత్రాత్మక చార్ట్‌బస్టర్‌లను సృష్టించారు. ఆషికి 2 నుంచి 'తుమ్ హి హెూ' వంటి గీతాన్ని ఈ ముగ్గురూ కలిసి సృష్టించిన సంగతి తెలిసిందే. ఆ పాట ఇప్పటికీ ఎప్పటికీ వినిపిస్తూనే ఉం టుంది. 'సమయం కలిసి వచ్చినప్పుడు ఓ మాయాజాలం జరుగుతుందని చెబుతుంటారు. నా జీవితంలో మిథున్, అరిజిత్ సింగ్ వంటి వారు నాకు దొరకడం అదృష్టం. మన దేశంలోని ఈ ఇద్దరు కళాకారులతో నా ఉత్తమ సంగీతాన్ని సృష్టించే అదృష్టం నాకు కలిగింది. మిథున్ మరియు నా సహకారం, నేను కలిసి 2005లో 'జెహెర్', 'కలియుగ్' సినిమా చేశాం. మా ఇద్దరి జర్నీ మొదలై 20 సంవత్సరాలు అయింది. 2005 నుంచి మిథూన్‌తో కలిసి 'మర్డర్ 2', 'ఆషికి 2', 'ఏక్ విలన్', 'హమారి అధూరి కహానీ', 'హాఫ్ గర్ల్‌ఫ్రెండ్', 'మలంగ్' వంటి చిత్రాలు చేశాము. మేం ఎన్నో కల్ట్ క్లాసిక్ రొమాంటిక్ పాటల్ని అందించాం.



"మిథున్, నేను కలిసి పనిచేసినప్పుడల్లా గొప్ప ట్రాక్ అందించాలని ప్రయత్నిస్తుండేవాళ్లం. మా మీద ఎప్పుడూ పెద్ద అంచనాలుంటాయి. ఆ ఒత్తిడిని మేం ఆస్వాధిస్తుంటాం. అర్జిత్ సింగ్ నాకు ఈ జీవితాంతం గుర్తుండిపోయే అద్భుతమైన జ్ఞాపకాలను ఇచ్చిన గాయకుడు. 'ఆషికి 2' నుంచి 'తుమ్ హి హెూ', 'చాహున్ మై యా నా', 'హమ్ మార్ జాయేంగే', 'ఏక్ విలన్'లోని 'హమ్‌దార్ద్', 'హమారీ అధూరి కహానీ' టైటిల్ ట్రాక్ వరకు, 'హాఫ్ గర్ల్‌ఫ్రెండ్'లోని 'ఫిర్ భీ తుమ్కో చాహుంగా', 'మలాంగ్'లోని 'చల్ ఘర్ చలేన్' వంటి పాటలెన్నో క్లాసిక్‌గా నిలిచాయి.

# 'వీడే మన వారసుడు'

నేటి సమాజానికి ఎంతో అవసరమైన మెసేజ్ అందిస్తూ రమేష్ ఉప్పుహీరోగా, లావణ్య రెడ్డి, సర్వాణి మోహన్ హీరోయిన్లుగా నటించిన చిత్రం 'వీడే మన వారసుడు'. రమేష్ ఉప్పు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వం వహిస్తూ నిర్మించిన ఈ సినిమా ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో సినీ రాజకీయ ప్రముఖులు పాల్గొని చిత్ర యూనిట్ కు అభినందనలు, శుభాకాంక్షలు




తెలిపారు. ఈ సందర్భంగా మల్టీటాలెంట్ చూపిస్తున్న రమేష్ ఉప్పును దర్శకరత్న దాసరితో పోల్చారు పాల్గొన్న అతిథులు. సమ్మెట గాంధీ, దేవసేన (వెంకటగిరి), విజయ రంగరాజు, ఆనంద్ భారతి, గూడూరు కిషోర్, శిల్ప (వైజాగ్) కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రం జూలై 18న తెలుగు రాష్ట్రాలలో విడుదల చేయబోతున్నట్టు చిత్ర దర్శకనిర్మాత రమేష్ ఉప్పు తెలిపారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. "అంతా తానే అయి సినిమాను తీసిన ఉప్పు రమేష్ ను అభినందిస్తున్నాను. రమేష్ ఉప్పు 1994లో నాకోసం పాటలు చేసేవారు. ప్రతిభ ఉన్న కళాకారుడు. ఆయన కలలు నెరవేరాలని కోరుకుంటున్నాను. ఒకప్పుడు మెసేజ్ సినిమాలు వచ్చేవి.. ఆ తరహాలో ఈ సినిమాను హిట్ చేయాలని కోరుకుంటున్నాను." అని అన్నారు.

# "ప్రేమిస్తున్నా" ఫస్ట్ లుక్, ఫస్ట్ సాంగ్



వరలక్ష్మీ పప్పుల ప్రజెన్స్ లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమా ప్రేమిస్తున్నా. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లు గా నటించారు. ఈ చిత్ర ఫస్ట్ లుక్, ఫస్ట్ సాంగ్ ను చిత్ర యూనిట్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు భీమ్స్, దర్శకులు అశోక్.జి, అనుదీప్ కె.వి, భాను బోగవరుపు, కాసర్ల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐబి ఎమ్ మెగా మ్యూజిక్ ఆడియో కంపెనీను లాంచ్ చెయ్యడం విశేషం. ఈ సందర్భంగా నిర్మాత కనకదుర్గారావు పప్పుల మాట్లాడుతూ... అన్ని ప్రేమకథల్లోనూ ప్రేమ ఉంటుంది, కానీ ఈ ప్రేమకథలో ఆకాశమంత ప్రేమ అనంతమైన ప్రేమ ఉంటుంది, లవ్ లో ఇదివరకు ఎవ్వరూ టచ్ చెయ్యని ఒక డిఫరెంట్ పాయింట్ తో ప్రేమిస్తున్నా సినిమాను తెరకెక్కించారు దర్శకుడు భాను. యంగ్ జనరేషన్ మళ్ళీ మళ్ళీ చూడాలనుకునే అనేక ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉండబోతున్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.